# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ఏడవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 7

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

**7**

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఏడవ భాగం - వయిదాసమీవు

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

7 7

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ (బుఖారీ)
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు''

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

# ఏడవ భాగం - వయిదాసమీవు

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

ప్రకాశకులు :

ఇ దా ర ఫి క్రె ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

وَإِذَا سَمِعُوا مَا أُنْزِلَ إِلَى الرَّسُولِ تَرَىٰ أَعْيُنَهُمْ
تَفِيضُ مِنَ الدَّمْعِ مِمَّا عَرَفُوا مِنَ الْحَقِّ ۖ يَقُولُونَ
رَبَّنَا آمَنَّا فَاكْتُبْنَا مَعَ الشَّاهِدِينَ ﴿٨٣﴾ وَمَا لَنَا
لَا نُؤْمِنُ بِاللَّهِ وَمَا جَاءَنَا مِنَ الْحَقِّ وَنَطْمَعُ أَنْ
يُدْخِلَنَا رَبُّنَا مَعَ الْقَوْمِ الصَّالِحِينَ ﴿٨٤﴾ فَأَثَابَهُمُ
اللَّهُ بِمَا قَالُوا جَنَّاتٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَارُ
خَالِدِينَ فِيهَا ۚ وَذَٰلِكَ جَزَاءُ الْمُحْسِنِينَ ﴿٨٥﴾ وَالَّذِينَ
كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿٨٦﴾
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تُحَرِّمُوا طَيِّبَاتِ مَا
أَحَلَّ اللَّهُ لَكُمْ وَلَا تَعْتَدُوا ۚ إِنَّ اللَّهَ لَا يُحِبُّ
الْمُعْتَدِينَ ﴿٨٧﴾ وَكُلُوا مِمَّا رَزَقَكُمُ اللَّهُ حَلَالًا طَيِّبًا ۚ
وَاتَّقُوا اللَّهَ الَّذِي أَنْتُمْ بِهِ مُؤْمِنُونَ ﴿٨٨﴾ لَا يُؤَاخِذُكُمُ
اللَّهُ بِاللَّغْوِ فِي أَيْمَانِكُمْ وَلَٰكِنْ يُؤَاخِذُكُمْ بِمَا
عَقَّدْتُمُ الْأَيْمَانَ ۖ فَكَفَّارَتُهُ إِطْعَامُ عَشَرَةِ
مَسَاكِينَ مِنْ أَوْسَطِ مَا تُطْعِمُونَ أَهْلِيكُمْ أَوْ كِسْوَتُهُمْ
أَوْ تَحْرِيرُ رَقَبَةٍ ۖ فَمَنْ لَمْ يَجِدْ فَصِيَامُ ثَلَاثَةِ أَيَّامٍ ۚ
ذَٰلِكَ كَفَّارَةُ أَيْمَانِكُمْ إِذَا حَلَفْتُمْ ۚ وَاحْفَظُوا
أَيْمَانَكُمْ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ آيَاتِهِ لَعَلَّكُمْ
تَشْكُرُونَ ﴿٨٩﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنَّمَا الْخَمْرُ
وَالْمَيْسِرُ وَالْأَنْصَابُ وَالْأَزْلَامُ رِجْسٌ مِنْ عَمَلِ
الشَّيْطَانِ فَاجْتَنِبُوهُ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٩٠﴾ إِنَّمَا يُرِيدُ
الشَّيْطَانُ أَنْ يُوقِعَ بَيْنَكُمُ الْعَدَاوَةَ وَالْبَغْضَاءَ فِي
الْخَمْرِ وَالْمَيْسِرِ وَيَصُدَّكُمْ عَنْ ذِكْرِ اللَّهِ وَعَنِ
الصَّلَاةِ ۖ فَهَلْ أَنْتُمْ مُنْتَهُونَ ﴿٩١﴾ وَأَطِيعُوا اللَّهَ
وَأَطِيعُوا الرَّسُولَ وَاحْذَرُوا ۚ فَإِنْ تَوَلَّيْتُمْ
فَاعْلَمُوا أَنَّمَا عَلَىٰ رَسُولِنَا الْبَلَاغُ الْمُبِينُ ﴿٩٢﴾ لَيْسَ

(83) ప్రవక్త పై అవతరించిన గ్రంథాన్ని వారు విన్నప్పుడు సత్యాన్ని గ్రహించిన కారణంగా వారి కళ్ళు కన్నీళ్ళతో చెమ్మగిల్లటం నీవు చూస్తావు. వారు ఇలా అంటారు.'' ప్రభూ ! మేము విశ్వసించాము మా పేర్లను సాక్ష్యం ఇచ్చే వారిలో వ్రాయి. (84) ఇంకా వారు ''మా ప్రభువు మమ్మల్ని సజ్జనులలో చేర్చాలనే ఆకాంక్ష మాకు ఉన్నప్పుడు మేము అల్లాహ్‌ను ఎందుకు విశ్వసించకూడదు ? మా వద్దకు వచ్చిన సత్యాన్ని ఎందుకు స్వీకరించకూడదు ? '' అని అంటారు. (85) వారు ఇలా పలికిన కారణంగా అల్లాహ్ వారికి క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలను ప్రసాదిస్తాడు. వారు అక్కడ కలకాలం ఉంటారు. మంచి ప్రవర్తన గల వారికి లభించే ప్రతిఫలం ఇది. (86) అయితే మా ఆయతుల ను తిరస్కరించేవారూ, వాటిని అసత్యాలుగా చిత్రించి నిరాకరించేవారూ నరకానికి అర్హులు (87) ఓ విశ్వాసులారా ! అల్లాహ్ మీ కొరకు సమ్మతించిన పరిశుద్ధ వస్తువులను నిషిద్ధం చేసుకోకండి. హద్దులను అతిక్రమించకండి. అతిక్రమించే వారంటే అల్లాహ్‌కు ఎంత మాత్రం ఇష్టం లేదు. (88) అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో ధర్మసమ్మతమూ పరిశుద్ధము అయిన వాటిని తినండి, త్రాగండి. మీరు విశ్వసిస్తున్న అల్లాహ్ పట్ల విధేయులై ఉండండి. (89) మీరు చేసే వ్యర్థ ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని మీరు కోరి చేసే ప్రమాణాలను గురించి ఆయన మిమ్మల్ని తప్పకుండా ప్రశ్నిస్తాడు. ఇటువంటి ప్రమాణ భంగానికి పరిహారం మీరు మీ భార్యాపిల్లలకు తినిపించే భోజనం పది మంది పేదలకు పెట్టడం లేదా వారికి బట్టలు ఇవ్వటం లేదా ఒక బానిసను స్వతంత్రునిగా చెయ్యటం ఇలాంటి స్తోమత లేని వారు మూడు రోజులపాటు ఉపవాసం ఉండాలి. ఇది మీరు ప్రమాణం చేసి భంగపరిచినందుకు. మీరు మీ ప్రమాణాలను కాపాడుకోండి మీరు కృతజ్ఞతలు తెలిపేందుకు

అల్లాహ్ ఈ విధంగా తన ఆజ్ఞలను మీ కొరకు విశదపరుస్తున్నాడు. (90) ఓ విశ్వాసులారా ! సారాయి, జూదం, విగ్రహాలు, పాచికల జోస్యం – ఇలాంటివన్నీ అసహ్యకరమైన షైతాను పనులు, వాటికి దూరంగా ఉండండి. మీకు సాఫల్య భాగ్యం కలిగే అవకాశం ఉంది. (91) షైతాను సారాయి, జూదాల ద్వారా మీ మధ్య విరోధ విద్వేషాలను సృష్టించాలనీ మిమ్మల్ని అల్లాహ్ ధ్యానం నుండి, నమాజు నుండి వారించాలనీ కోరుతున్నాడు. కనుక మీరు వాటిని మానుకుంటారా ? (92) అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులు కండి. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ మీరు విధేయత చూపకపోతే బాగా తెలుసుకోండి. మా ప్రవక్త యొక్క బాధ్యత కేవలం ఆజ్ఞలను స్పష్టంగా బోధించటమే. (93) విశ్వసించి మంచి పనులు చేసే వారిని వారు పూర్వం తిన్న దానిని గురించి, త్రాగిన దానిని గురించి ప్రశ్నించటం జరగదు. ఇక ముందు వారు నిషేధించబడిన వస్తువులకు దూరంగా ఉండాలి. స్థిరమైన విశ్వాసం కలిగి ఉండాలి. సత్కార్యాలు చేయాలి. ఆదేశించబడిన వాటన్నింటి నుండి దూరంగా ఉండాలి. అల్లాహ్ ఆజ్ఞలను అంగీకరిస్తూ, భయభక్తులు కలిగి సద్వర్తనతో మెలగాలి. అల్లాహ్ పుణ్యాత్ములను ప్రేమిస్తాడు. (94) ఓ విశ్వాసులారా ! మీ చేతులకూ, మీ ఈటెల (బల్లెము) దెబ్బకూ గురయ్యే వేట జంతువు ద్వారా అల్లాహ్ మిమ్మల్ని కఠిన పరీక్షకు గురిచేస్తాడు. తనను చూడకుండానే ఎవరు తనకు భయపడతారో చూద్దామని ఈ హెచ్చరిక తర్వాత కూడా అతిక్రమించే వారికి వ్యథాభరితమైన శిక్షపడుతుంది. (95) ఓ విశ్వాసులారా ! ఇహ్రాము స్థితిలో వేటాడకండి. ఒకవేళ మీలో ఎవరైనా బుద్ధిపూర్వకంగా అలాచేస్తే అతడు చంపిన జంతువుతో సరితూగే ఒక పశువును పరిహారంగా సమర్పించుకోవాలి. దానిని మీలో న్యాయవంతులైన ఇద్దరు వ్యక్తులు నిర్ణయించాలి. ఈ పరిహారాన్ని కాబతుల్లాహ్‌కు చేర్చాలి.

عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ جُنَاحٌ فِيْمَا
طَعِمُوْٓا اِذَا مَا اتَّقَوْا وَّاٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
ثُمَّ اتَّقَوْا وَّاٰمَنُوْا ثُمَّ اتَّقَوْا وَّاَحْسَنُوْا ۭ وَاللّٰهُ
يُحِبُّ الْمُحْسِنِيْنَ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَيَبْلُوَنَّكُمُ
اللّٰهُ بِشَيْءٍ مِّنَ الصَّيْدِ تَنَالُهٗٓ اَيْدِيْكُمْ وَرِمَاحُكُمْ
لِيَعْلَمَ اللّٰهُ مَنْ يَّخَافُهٗ بِالْغَيْبِ ۚ فَمَنِ اعْتَدٰى بَعْدَ
ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ۝ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقْتُلُوا
الصَّيْدَ وَاَنْتُمْ حُرُمٌ ۭ وَمَنْ قَتَلَهٗ مِنْكُمْ مُّتَعَمِّدًا
فَجَزَاۗءٌ مِّثْلُ مَا قَتَلَ مِنَ النَّعَمِ يَحْكُمُ بِهٖ ذَوَا عَدْلٍ
مِّنْكُمْ هَدْيًۢا بٰلِغَ الْكَعْبَةِ اَوْ كَفَّارَةٌ طَعَامُ مَسٰكِيْنَ
اَوْ عَدْلُ ذٰلِكَ صِيَامًا لِّيَذُوْقَ وَبَالَ اَمْرِهٖ ۭ عَفَا
اللّٰهُ عَمَّا سَلَفَ ۭ وَمَنْ عَادَ فَيَنْتَقِمُ اللّٰهُ مِنْهُ ۭ وَ
اللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ۝ اُحِلَّ لَكُمْ صَيْدُ الْبَحْرِ
وَطَعَامُهٗ مَتَاعًا لَّكُمْ وَلِلسَّيَّارَةِ ۚ وَحُرِّمَ عَلَيْكُمْ
صَيْدُ الْبَرِّ مَا دُمْتُمْ حُرُمًا ۭ وَاتَّقُوا اللّٰهَ الَّذِيْٓ
اِلَيْهِ تُحْشَرُوْنَ ۝

లేదా పరిహారంగా కొంతమంది పేదలకు భోజనం పెట్టాలి. లేదా దానికి సమానంగా ఉపవాసాలు ఉండాలి. చేసిన దాని యొక్క ఫలితాన్ని అతను చవిచూడాలి. పూర్వం జరిగిన దానిని అల్లాహ్ క్షమించాడు. ఇక ముందు ఎవరైనా మళ్ళీ అలా చేస్తే అల్లాహ్ వారికి ప్రతీకారం చేస్తాడు. అల్లాహ్ అత్యంత శక్తి సంపన్నుడు. ప్రతీకారం తీర్చుకునే శక్తి గలవాడు.

(96) సముద్ర జంతువులను వేటాడటం, వాటిని తినటం మీ కొరకు ధర్మ సమ్మతం చెయ్యబడ్డాయి. మీరు బస చేసే చోట కూడా వాటిని తినవచ్చును. ఇంకా వాటిని ప్రయాణీకుల బృందం కొరకు భోజన సామాగ్రిగా కూడా ఉపయోగించవచ్చును. అయితే మీరు ''ఇహ్రామ్'' స్థితిలో ఉన్నంతవరకు నేలపై వేటాడటం మీకు నిషేధించబడింది. కనుక అల్లాహ్ అవిధేయతకు దూరంగా ఉండండి. ఆయన సమక్షంలో మీరంతా ప్రోగు చెయ్యబడి హాజరు పరచబడతారు.

---

**<u>ఆయతుల సంబంధం :</u>** వెనుకటి ఆయతుల్లో తిరస్కారులు, యూదులు ముస్లిముల బద్ధ శత్రువులని అయితే ఇద్దరిలో యూదులు అధికం అని వివరించబడింది. ఈ వాక్యాల్లో ప్రమాణ భంగం పరిహారం, జూదం మధ్యపానం యొక్క నిషేధం గురించి ప్రస్తావించబడింది.

**వివరణ :** ముస్లింలు మక్కా కాలంలో రెండు సార్లు వలసపోయిన హబ్‌షాలో నజ్జాషీ పరిపాలన ఉండేది. ఇది క్రైస్తవుల దేశంగా పరిగణించబడేది.

ఈ వాక్యాలు హబ్‌షాలో ఉండే క్రైస్తవుల గురించే అవతరించబడ్డాయి. హదీసుల ఆధారంగా ఇలా ఉంది. ప్రవక్త (స) అమ్‌ర్ బిన్ ఉమయ్యహ్‌జమ్‌రాని ఒక ఉత్తరం ఇచ్చి నజ్జాషీ వద్దకు పంపించారు. అతను వెళ్ళి దాన్ని అతనికి వినిపించారు. నజ్జాషీ ఆ ఉత్తరాన్ని విని హబ్‌షాలో ఉన్న ముహాజిర్లను జాఫర్ బిన్ అబీ తాలిబ్‌ని, పండితులను, సన్యాసులను అందరినీ ఒక చోట చేర్చి జాఫర్ బిన్ అబీతాలిబ్‌ని ఖుర్‌ఆన్ పఠించమని ఆదేశించాడు. జాఫర్ బిన్ అబీతాలిబ్ సూరే మర్యమ్‌ని పఠించారు. ఇందులో ఈసా (అ) జననం గురించి, అతను దేవుని దాసులని, ప్రవక్త అని మొదలైన విషయాలు ఉన్నాయి. అందరూ వాటిని విని చాలా ప్రభావితులయ్యారు. అందరి కళ్ళనుండి కన్నీళ్ళు కారసాగాయి. ఆ వెంటనే ఇస్లాం స్వీకరించారు. మరి కొందరు ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''నజ్జాషీ తమ పండితులను ప్రవక్త (స) వద్ద కు పంపించారు. ప్రవక్త (స) వారికి ఖుర్‌ఆన్ పఠించి వినిపించారు. వారి కళ్ళంట నీళ్ళు కారసాగాయి ఇంకా వారు ఇస్లాం స్వీకరించారు. (ఫత్‌హుల్ ఖదీర్) దీని వల్ల తెలిసిందేమిటంటే అప్పుడు వారికి తమ వర్గం యొక్క ప్రాముఖ్యత ఏ మాత్రం తెలియదు. తమను తాము. ''మసీహీ '' వర్గంగా భావించసాగారు. దాని పై వారు గర్వపడేవారు. ఈ వర్గంలో ఖుర్‌ఆన్ ప్రకారం పండితులు సన్యాసులు ఉండేవారు. 82 వ ఆయత్‌లో రెండు పదాలు ఉపయోగించబడ్డాయి. ''ఖీస్'' అంటే రాత్రి పూట ఏ వస్తువునైనా కోరుట '' ఖిస్సీన్'' అంటే క్రైస్తవ పండితులు అని అర్థం. వీరు రాత్రి సమయంలో ప్రార్థన చేస్తారు. రాహిబ్ అంటే భయం అని అర్థం. దానికి తోడు జాగ్రత్త, ఆందోళన ఉంటుంది. రాహిబ్ అంటే సంసార జీవితాన్ని పూర్తిగా వదలి, ప్రార్థనలో మునిగిపోయే వారు. అయితే ఇలాంటి వారు క్రైస్తవుల్లో చాలా మంది ఉండేవారు. వీరు అమితానందంతో ఇస్లాం స్వీకరించారు. దీన్ని గురించి ఎప్పటి నుండో వేచి ఉన్నట్లుగా అమిత శ్రద్ధాభక్తులతో ప్రవర్తించారు. ఎందుకంటే బైబిల్‌లో ప్రవక్త (స) గురించి ఎన్నో శుభవార్తలు ఉన్నాయి.

సూచనలు కూడా ఉన్నాయి. అతని రాక గురించి ఎన్నో శుభవార్తలు ఉన్నాయి. అతని రాకతో పూర్వపు ప్రవక్తల గ్రంథాల ధృవీకరణలు రుజువయ్యాయి. అందువల్ల ఖుర్ఆన్ విన్న వెంటనే సంతోషంతో వారి కళ్ళుంట నీళ్ళు రాసాగాయి.

---

97-108

(97) పవిత్ర గృహమైన కాబాను అల్లాహ్ మానవ జాతి సాముహిక సాధనంగా చేసాడు. మరియు పవిత్ర నెలను, ఖుర్బానీ మరియు మెడ పట్టాలు గల పశువులను కూడా ఆకాశాలలో భూమిలో ఉన్న పరిస్థితులన్నీ అల్లాహ్‌కు తెలియుననీ, ఆయున సర్వజ్ఞాని అని మీకు తెలియటానికి. (98) అయితే తెలుసుకోండి ! అల్లాహ్ శిక్షించటంలో కూడా కఠినుడు. దానితో పాటు ఆయున అధికంగా మన్నించేవాడు, కరుణించేవాడూను. (99) ప్రవక్త బాధ్యత కేవలం సందేశాన్ని అందజేయటం మాత్రమే. ఆ పై మీ భాహ్యాంతర పరిస్థితులన్నీ అల్లాహ్‌కు బాగా తెలుసు. (100) ఓ ప్రవక్తా ! వారితో ఇలా పలుకు పరిశుభ్రమయూ, అపరిశుభ్రమయూ ఎలాంటి పరిస్థితుల్లోనూ సమానం కావు. అపరిశుభ్రం యొక్క అధిక్యత నిన్ను ఎంతగా ప్రభావితం చేసినప్పటికీ ఓ వివేకవంతులారా ! అల్లాహ్ పట్ల విధేయత చూపండి. మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది. (101) ఓ విశ్వాసులారా ! వివరిస్తే మీకే బాధ కలిగించే విషయాలను గురించి ప్రశ్నించకండి. ఒక వేళ మీరు వాటిని ఖుర్ఆన్ అవతరి[illegible] సమయంలో ప్రశ్నిస్తే, అవి మీకు విశదపర్చబడతాయి ఇప్పటివరకు మీరు చేసిన దానిని అల్లాహ్ క్షమించాడు. అల్లాహ్ క్షమించేవాడు, సహనం వహించేవాడును. (102) మీ[illegible] పూర్వం ఒక వర్గం వారు ఇలాంటి ప్రశ్నలనే అడిగా[illegible]. వారు ఆ ప్రశ్నల వల్లే తిరస్కారానికి గురయ్యారు. (103) అల్లాహ్ బహీరాను గాని సాయిబాను గాని, వసీలాను గాని, హామ్‌ను గాని ఎంత మాత్రం నిర్ణయించలేదు. కాని ఈ అవిశ్వాసులు

جَعَلَ اللّٰهُ الْكَعْبَةَ الْبَيْتَ
الْحَرَامَ قِيٰمًا لِّلنَّاسِ وَالشَّهْرَ الْحَرَامَ وَالْهَدْيَ
وَالْقَلَآئِدَ ؕ ذٰلِكَ لِتَعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِي
السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ وَاَنَّ اللّٰهَ بِكُلِّ شَيْءٍ
عَلِيْمٌ ۝ اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ وَاَنَّ
اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۝ مَا عَلَى الرَّسُوْلِ اِلَّا الْبَلٰغُ ؕ وَ
اللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ وَمَا تَكْتُمُوْنَ ۝ قُلْ لَّا يَسْتَوِي
الْخَبِيْثُ وَالطَّيِّبُ وَلَوْ اَعْجَبَكَ كَثْرَةُ الْخَبِيْثِ ۚ فَاتَّقُوا
اللّٰهَ يٰٓاُولِي الْاَلْبَابِ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝ يٰٓاَيُّهَا
الَّذِيْنَ اٰمَنُوْا لَا تَسْـَٔلُوْا عَنْ اَشْيَآءَ اِنْ تُبْدَ لَكُمْ
تَسُؤْكُمْ ۚ وَاِنْ تَسْـَٔلُوْا عَنْهَا حِيْنَ يُنَزَّلُ الْقُرْاٰنُ
تُبْدَ لَكُمْ ؕ عَفَا اللّٰهُ عَنْهَا ؕ وَاللّٰهُ غَفُوْرٌ حَلِيْمٌ ۝
قَدْ سَاَلَهَا قَوْمٌ مِّنْ قَبْلِكُمْ ثُمَّ اَصْبَحُوْا بِهَا
كٰفِرِيْنَ ۝ مَا جَعَلَ اللّٰهُ مِنْ بَحِيْرَةٍ وَّلَا سَآئِبَةٍ
وَّلَا وَصِيْلَةٍ وَّلَا حَامٍ ۙ وَّلٰكِنَّ الَّذِيْنَ كَفَرُوْا
يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ ؕ وَاَكْثَرُهُمْ لَا يَعْقِلُوْنَ ۝
وَاِذَا قِيْلَ لَهُمْ تَعَالَوْا اِلٰى مَآ اَنْزَلَ اللّٰهُ وَاِلَى
الرَّسُوْلِ قَالُوْا حَسْبُنَا مَا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا ؕ
اَوَلَوْ كَانَ اٰبَآؤُهُمْ لَا يَعْلَمُوْنَ شَيْـًٔا وَّلَا يَهْتَدُوْنَ ۝
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا عَلَيْكُمْ اَنْفُسَكُمْ ۚ لَا يَضُرُّكُمْ
مَّنْ ضَلَّ اِذَا اهْتَدَيْتُمْ ؕ اِلَى اللّٰهِ مَرْجِعُكُمْ جَمِيْعًا
فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا
شَهَادَةُ بَيْنِكُمْ اِذَا حَضَرَ اَحَدَكُمُ الْمَوْتُ حِيْنَ
الْوَصِيَّةِ اثْنٰنِ ذَوَا عَدْلٍ مِّنْكُمْ اَوْ اٰخَرٰنِ مِنْ غَيْرِكُمْ
اِنْ اَنْتُمْ ضَرَبْتُمْ فِي الْاَرْضِ فَاَصَابَتْكُمْ مُّصِيْبَةُ
الْمَوْتِ تَحْبِسُوْنَهُمَا مِنْ بَعْدِ الصَّلٰوةِ فَيُقْسِمٰنِ بِاللّٰهِ
اِنِ ارْتَبْتُمْ لَا نَشْتَرِيْ بِهٖ ثَمَنًا وَّلَوْ كَانَ ذَا قُرْبٰى ۙ وَلَا
نَكْتُمُ شَهَادَةَ اللّٰهِ اِنَّآ اِذًا لَّمِنَ الْاٰثِمِيْنَ ﴿١٠٦﴾ فَاِنْ عُثِرَ
عَلٰٓى اَنَّهُمَا اسْتَحَقَّآ اِثْمًا فَاٰخَرٰنِ يَقُوْمٰنِ مَقَامَهُمَا
مِنَ الَّذِيْنَ اسْتَحَقَّ عَلَيْهِمُ الْاَوْلَيٰنِ فَيُقْسِمٰنِ بِاللّٰهِ
لَشَهَادَتُنَآ اَحَقُّ مِنْ شَهَادَتِهِمَا وَمَا اعْتَدَيْنَآ ۖ اِنَّآ
اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿١٠٧﴾ ذٰلِكَ اَدْنٰٓى اَنْ يَّاْتُوْا بِالشَّهَادَةِ
عَلٰى وَجْهِهَآ اَوْ يَخَافُوْٓا اَنْ تُرَدَّ اَيْمَانٌۢ بَعْدَ اَيْمَانِهِمْ ۗ
وَاتَّقُوا اللّٰهَ وَاسْمَعُوْا ۗ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ
الْفٰسِقِيْنَ ﴿١٠٨﴾

అల్లాహ్ పై అపనిందను మోపుతున్నారు. వారిలో చాలా మంది బుద్ధిహీనులే. (104) వారితో ''అల్లాహ్ అవతరింపచేసిన శాసనం వైపునకు రండి, ప్రవక్త వైపునకు రండి అని అన్నప్పుడు వారు '' మా కొరకు మా తాతముత్తాలు అవలంభిస్తూ ఉండగా మేము చూసిన విధానమే చాలు '' అని సమాధానం ఇచ్చేవారు. అంటే వారి తాత ముత్తాతలకు ఏమీ తెలియనప్పటికీ, రుజు మార్గ జ్ఞానమే వారికి లేకపోయినప్పటికీ, వారు వారినే అనుసరిస్తారా ? (105) ఓ విశ్వాసులారా ! మిమ్మల్ని గురించి మీరు ఆలోచించుకోండి. మీరు సన్మార్గంలో ఉంటే, మార్గభ్రష్టులు మీకు ఎంత మాత్రం హాని కలిగించలేరు. మీరందరూ అల్లాహ్ వైపుకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీరు ఏమి చేస్తూ ఉండేవారో మీకు తెలియజేస్తాడు. (106) ఓ విశ్వాసులారా ! మీలో ఎవరికైనా మరణసమయం ఆసన్నమై అతడు వీలునామా వ్రాయిస్తున్నప్పుడు దాని సాక్ష్యానికి అనుసరించవలసిన పద్ధతి ఏమిటంటే, మీలో న్యాయపరులైన ఇద్దరు వ్యక్తులు సాక్షులుగా చేయబడాలి. లేదా ఒక వేళ మీరు ప్రయాణ స్తితిలో ఉండి అక్కడ మీకు మృత్యువు సంభవిస్తే ముస్లిమేతరుల నుండే ఇద్దరు సాక్షులను తీసుకోవాలి, తరువాత ఏదైనా అనుమానం కలిగితే, నమాజు చేసిన పిదప ఆ ఇద్దరు సాక్షులనూ ఆపాలి, వారిద్దరూ అల్లాహ్ పై ప్రమాణం చేసి ఇలా చెప్పాలి. ''మేము స్వార్థం కొరకు సాక్ష్యాన్ని అమ్మేవాళ్ళం కాదు. అతడు మాకు దగ్గరి బంధువైనా సరే మేము అల్లాహ్ సాక్ష్యాన్ని దాచేవారం కాము. అలా చేస్తే పాపాత్ములలో లెక్కింపబడతాము. (107) కాని ఆ ఉభయులు తమను తాము పాపానికి గురి చేసుకున్నట్లు తెలిస్తే అప్పుడు వారి స్థానంలో సాక్షమివ్వటానికి ఇద్దరు వ్యక్తులు హక్కు విషయంలో అన్యాయం జరిగిన వారి నుండి ముందుకు రావాలి. వారు అల్లాహ్ పై ప్రమాణం చేసి ఇలా చెప్పాలి. ''మా సాక్ష్యం వారి సాక్ష్యం కన్నా సత్యమైనది. మేము మా సాక్ష్యం లో ఏ విధమైన అక్రమానికీ పాల్పడలేదు. అలా చేస్తే అన్యాయపరుల్లో చేరిపోతాము. (108) ఈ పద్ధతి వల్ల ప్రజలు సత్యమైన సాక్ష్యం ఇస్తారనీ, లేదా వారి ప్రమాణాలను, తరువాత తీసుకోబడే ఇతరుల ప్రమాణాలు ఖండిస్తాయనే భీతి అయినా వారికి కలుగుతుందనీ ఎక్కువగా ఆశించవచ్చు. అల్లాహ్‌కు భయపడండి, ఆలకించండి, విధేయతకు దూరంగా ఉండే వారికి అల్లాహ్ తన మార్గ దర్శకత్వానికి దూరం చేస్తాడు.

---

:- వెనుకటి ఆయతుల్లో హాజీ జంతువులను గాని, పక్షులను గాని వేటాడకూడదని ఆదేశించబడింది. ఎందుకంటే కాబతుల్లా ప్రపంచానికి రక్షణ కేంద్రంలాంటిది. ఇక్కడ మొక్కలకు చెట్లకు కూడా రక్షణ ఉంది. ఇక్కడ ఎవరూ ఏ చెట్టూ నరకరాదు. ఇక్కడ మానవులకూ రక్షణ ఉంది. ఎవరూ ఎవరినీ హాని కలిగించరాదు. ఈ వాక్యాల్లో

కాబతుల్లాహ్ మంచికి, రక్షణకు కరుణకు, ప్రార్థనకు కేంద్రమని అందువల్ల దాన్ని గౌరవించాలని వినయవిధేయతలతో మెలగాలని ఆదేశించబడింది.

**వ్యాఖ్యానం :**- వెనుకటి రుకూ ల్లో క్రైస్తవులు ఇస్లాంకు దగ్గర కావడం గురించి ప్రస్తావిస్తూ వారి సన్యాసులను పొగడటం జరిగింది. అయితే ఇస్లామ్ ఎంత మాత్రం సన్యాసత్వాన్ని అనుమతించదు అందువల్ల ముస్లిములకు సన్యాసత్వానికి దూరంగా ఉండాలని ఇతర జాతుల తప్పులకు, పొరపాట్లకు ముస్లిములు పాల్పడకూడదని ఆదేశించబడింది. ఎందుకంటే వారు దైవం ప్రసాదించిన వాటిని విడువనంత వరకు దైవ ప్రసన్నత లభించదని భావించేవారు అందువల్లనే అల్లాహ్ ప్రసాదించిన పరిశుభ్రమైన వాటిని నిషిద్ధం చేసుకోకూడదని ఆదేశించబడింది. ఉదా : - భార్యా పిల్లలతో సంబంధం, అన్న పానీయాలు ఇంకా ఆరాధనలోకూడా హద్దు మీరి ప్రవర్తించటం కూడా జరుగుతుంది. అయితే ఇస్లాం అతిగా ప్రవర్తించటాన్ని అనుమతించదు. అందువల్లే ప్రవక్త (స) '' స్త్రీలను, ఆహారాన్ని సువాసనను, నిద్రను నిషేధించుకున్నవారి గతి ఏమవుతుందో'' అని అంటూ నా జాతి సన్యాసత్వం జిహాద్ అని ప్రవచించారు.

87-88 ఆయత్‌లలో రెండు విషయాలు పేర్కొనబడ్డాయి. మీ ఇష్టంవచ్చిన దాన్ని హరామ్ అనీ హలాల్ అనీ అనకండి. దేన్నయితే అల్లాహ్ హలాల్ లేదా హరామ్ చేసాడో అదే హలాల్ లేదా హరామ్ అవుతుంది. మీ ఇష్టం వచ్చిన దాన్ని హలాల్ లేదా హరామ్ అనుకుంటే దైవాజ్ఞాపాలనకు బదులు దైవాజ్ఞ ఉల్లంఘనకు పాల్పడతారు. రెండవ విషయం ఏమిటంటే క్రైస్తవ సన్యాసుల్లా, హిందూ జోగిల్లా, భౌద్ధ మత భిక్షువుల్లా మరియు సూఫీల సన్యాసత్వంలా అన్న పానీయాల్ని సుఖాలను త్యజించకండి. ధార్మిక ఆలోచనలు గల ప్రజలు ఎప్పుడు ఇటువైపు మొగ్గు చూపేవారు. ఎందుకంటే వారు మనస్సు, శరీరాల హక్కుల నిర్వర్తనను దైవ ప్రీతి పొందడంలో అడ్డంకిగా భావిస్తారు. ఇంకా వారు తమ్ము తాము కష్టాల పాలు చేయటం తన్ను తాను ప్రాపంచిక సుఖాల నుండి దూరంగా ఉంచడం మరియు సమాజం నుండి సంబంధాలు తెంపుకోవటాన్ని సత్కార్యంగా భావిస్తారు. ఇవి తప్ప దైవ ప్రీతి లభించదు. అని భావిస్తారు. సహాబాల్లో కూడా ఇలాంటి ఆలోచనలు గల వారుండేవారు.

అయితే ఒకసారి ప్రవక్త (స) కి సహాబాల్లో కొందరు పగలు ప్రతిరోజూ ఉపవాసం ఉంటామని రాత్రి విశ్రాంతితీసుకోకుండా నిద్రపోకుండా ప్రార్థన చేస్తామని, మాంసాహారం తీసుకోమని స్త్రీలతో ఎటువంటి సంబంధాలు ఉంచమని శపథం చేసారని తెలిసింది. ఈ విషయం పై ప్రవక్త (స) ప్రసంగించారు. ఇంకా ఇలా అన్నారు. నాకు ఇలాంటి వాటిని గురించి ఆదేశించబడలేదు. మీ పై హక్కులు కూడా ఉన్నాయి. ఉపవాసం కూడా ఉంచండి. ఆహారం భుజించండి. రాత్రి పూట ప్రార్థన కూడ చేయండి, విశ్రాంతి కూడా తీసుకోండి. నన్ను చూడండి నేను నిద్రపోతాను కూడా, ప్రార్థన కూడా చేస్తాను ఉపవాసాలు ఉంటాను కూడా, ఉండను కూడా, మాంసం కూడా తింటాను. ఎవరు నా పద్ధతిని ఇష్టపడరో వారు ముస్లింకారు. ఇంకా ఇలా అన్నారు. వీరికి అసలు ఏమయింది ? వీరు స్త్రీలను ఆహారాన్ని సువాసనను నిద్రను ప్రాపంచిక సుఖాలను తమ పై నిషిద్ధం చేసుకున్నారు ? నేను మీకు సన్యాసులవ్వండని, పాదరీలు అవ్వండని ఎప్పుడూ బోధించలేదు. మా మతంలో స్త్రీలకు మాంసానికి దూరంగా ఉండటం అనేది లేదు. ఇంకా ఒంటరిగా ఉండటం కూడా లేదు.

మనస్సును అదుపులో ఉంచటానికి మా వద్ద ఉపవాసం ఉంది. సన్యాసత్వం యొక్క లాభాలన్నీ జిహాద్‌లో ఉన్నాయి. అల్లాహ్ దాస్యం చేయండి. అతనికి ఎవరినీ సాటి కల్పించకండి, హజ్, ఉమ్రహ్ చేయండి. జకాత్ ఇవ్వండి, రమజాన్ ఉపవాసాలు ఉండండి మీకంటే ముందు వచ్చిన జాతులు దీని వల్లే నాశనం అయ్యారు. వారు తమ్ము తాము. కష్టాలపాలు చేసుకున్నారు. అల్లాహ్ కూడా వారిని కష్టాల పాలు చేసాడు. ఇలాంటి వారు మీకు కుటీరాలు, సమాధుల వద్ద కనబడతారు. ఒక సారి ఒక సహాబీ చాలా రోజుల నుండి తన భార్య వద్దకు వెళ్ళలేదని రాత్రి పగలు ప్రార్థనలో నిమగ్నమయి ఉన్నారని ప్రవక్త (స) కు తెలిసింది. అతన్ని వెంటనే పిలిపించి వెంటనే తన భార్య వద్దకు వెళ్ళమని ఆదేశించారు. అతను నేను ఉపవాసం ఉన్నానని అన్నారు. ప్రవక్త (స) ఉపవాసం విరమించి వెళ్ళమని అన్నారు. ఉమర్ (ర) కాలంలో ఒక స్త్రీ వచ్చి తన భర్త పగలంతా రోజా ఉంటారని రాత్రి ప్రార్థనలో ఉంటారని నాతో ఎటువంటి సంబంధం ఉంచరని ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత అతనికి మందలించి మూడు రాత్రులు ప్రార్థన చేయమని నాలుగోరాత్రి ఎలాగైనా భార్య హక్కు చెల్లించమని ఆదేశించారు. ఇప్పుడు అల్లాహ్ ప్రమాణం గురించి ఆదేశిస్తున్నాడు. (98) లో ప్రమాణం చేయటంలో కొన్ని పద్ధతులు ఉన్నాయి. (1) లగూ (2) గమూస్ (3) మాఖదహ్ (1) లగూ అంటే ఏ ఉద్దేశం లేకుండానోటితో పలకడం ప్రమాణం చేయటం దీనిపై ఎలాంటి కట్టుబాటు (పరిహారం) లేదు. (2) గమూస్ అంటే ఇతరులను మోసగించటానికి అబద్ధపు ప్రమాణం చేయటం ఇది మహా పెద్ద పాపం. దీనికి ఎలాంటి పరిహారం లేదు. దైవ సాన్నిధ్యంలో క్షమాపణ కోరటం తప్పనిసరి. (3) మాఖదహ్ అంటే వ్యక్తి తాను చెప్పే విషయం లో ధృఢత్వాన్ని పెంచేందుకు ఉద్దేశించి ప్రమాణం చేస్తాడు. ఇలాంటి ప్రమాణం ఎవరైనా భంగం చేస్తే దానికి పరిహారం ఉంది. అనేక రకాలున్నాయి. (1) పది మంది నిరుపేదలకు అన్నం పెట్టాలి. (2) లేదా వారికి బట్టలివ్వాలి. (3) లేదా ఒక బానిస (స్త్రీ / పు) ను విడిపించాలి. ఈ మూడింటిలో దేనికీ శక్తి లేక పోతే మూడు రోజులు ఉపవాసం ఉండాలి. (అహ్సనుల్ బయాన్) 90 వ ఆయత్‌లో పేర్కొన్న నాలుగు విషయాలు కఠినంగా నిషేధించబడ్డాయి. (1) మధ్యపానం (2) జూదం (3) మందిరాలు (4) అమ్ముల ద్వారా అదృష్టాన్ని చూడటం, ఇవన్నీ పాపకార్యాలు, ఈ ఆయత్ లో మధ్యపానం మరియు జూదాన్ని కఠినంగా నిషేధిస్తూ అల్లాహ్ తఆలా అనేక విధాలుగా బోధించాడు.

''ఇన్నమా'' పదం వాక్యం ప్రారంభంలో వాడబడింది. విగ్రహారాధనతో పాటుగా ఈ రెంటినీ పేర్కొన్నారు. రెంటినీ ''రిజ్స్'' అంటే మలినంగా నిర్ధారించడం జరిగింది. రెండు విషయాలనూ పాపకార్యాలుగా పేర్కొనడం జరిగింది. వాటి నుండి దూరంగా ఉండమని ఆదేశించబడింది. చివరగా వాటికి పాల్పడిన తరువాత వచ్చే గంభీర ఫలితాలను కూడా పేర్కొనడం జరిగింది.

సూరే బఖరా (219) వాక్యం యొక్క వ్యాఖ్యానంలో మధ్యపానం క్రమక్రమంగా నిషేధించబడింది. సూరే మాయిదా యొక్క ఈ ఆయత్ అవతరించిన తరువాత పూర్తిగా నిషేధించబడింది. సూరే బఖరాలో మధ్యపానం, జూదాల నష్టాల గురించి వివరించబడింది. మరి ఈ ఆయత్‌లో మధ్యపానం, జూదాలతో పాటు విగ్రహారాధన అమ్ముల ద్వారా అదృష్టం చూడటాన్ని కూడా నిషేధించడం జరిగింది. ఈ ఆయత్‌లో మధ్యపానం మరియు జూదం యొక్క ధార్మిక, ప్రాపంచిక నష్టాలను కూడా వివరించడం జరిగింది. ఈ రెండూ ముస్లిముల మధ్య శతృత్వాన్ని కలహాల్ని

జనింపచేస్తాయని మరియు సమాజాల నుండి దైవస్మరణ నుండి దూరం చేస్తాయి. చివరగా అల్లాహ్ ఇలా ఆదేశించాడు. ===========================అరబిక్ ======================
అంటే ఇప్పటికైనా మానుకుంటారా లేక ఇంకేదైనా ఆజ్ఞ కోసం ఎదురుచూస్తారా ? ఇలా కఠినంగా వారించాడు. ఈ ఆయత్‌ని విని ఉమర్ మరియు ఇతర సహాబాలు ఇలా అన్నారు. '' ఓ అల్లాహ్ మేము మానుకున్నాం.'' (ముస్నద్ అహ్మద్) అంటే మేము మధ్యపానం , జూదాల దరిదాపులకు కూడా వెళ్ళం. ఇమామ్ రాజి ఇలా అంటున్నారు.'' ఈ ఆయత్ ద్వారా మత్తు ఉన్న ప్రతి వస్తువు నిషిద్ధం అని తెలుస్తుంది. ఎందువల్లనంటే అల్లాహ్ వివరించిన ఈ రెంటి నిషిద్ధానికి ముఖ్య కారణం ధార్మిక, ప్రాపంచిక నష్టాలు ఈ రెంటిలో ఉన్నాయి. ఈ నష్టాలు మత్తు వల్ల కలుగుతాయి. దీని వల్ల తేలిన విషయం ఏమిటంటే ప్రతి మత్తు పదార్థం నిషేధించబడింది. ఇదే విధంగా ఇబ్నె ఉమర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' ప్రతి మత్తు పదార్థం మద్యంతో సమానము మరియు ప్రతి మత్తు పదార్థం నిషేధించబడింది. (ముస్లిమ్) (తైసీరుర్రహ్మాన్) మధ్యపానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవక్త (స) పది మందిని శపించారు. (1) త్రాగేవారిని (2) త్రాగించేవారిని (3) అమ్మేవారిని (4) కొనేవారిని , (5) తయారు చేసేవారిని, (6) తయారు చేయించేవారిని (7) దాన్ని ఎత్తేవారిని (8) ఎత్తించేవారిని, దాని సొమ్మును తినేవారిని, ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. '' అల్లాహ్ తీర్పు దినం నాడు ముగ్గురి వైపు చూడడు (1) తల్లిదండ్రుల పట్ల అవిధేయత గల సంతానం, ఎల్లప్పుడు మధ్యం సేవించేవాడు, ఏదైనా ఇచ్చి చెప్పుకొనేవారు. వీరు స్వర్గంలో ప్రవేశించరు. (ఫజ్‌లుల్ కబీర్) . మధ్యం సేవించేవారికి నలభై కొరడా దెబ్బలు కొట్టాలని ఆదేశించబడింది. అబూబకర్ (ర) కాలంలో దీని పై అమలు జరిగేది. ఉమర్ (ర) కాలంలో మొదట ఇదే ఉండేది. కాని ప్రజలు దీన్నుండి దూర్షం కాలేదు. అందువల్ల ఉమర్ (ర) సహాబాలతో సంప్రదించి 80 కొరడాలకు పెంచారు. షరీఅత్ ఆధారంగా ఇస్లామీ ప్రభుత్వానికి ఈ హక్కు ఉంది. ప్రభుత్యంతన శక్తి ద్వారా దీన్ని నిర్మూలించాలి. ఒకసారి ఉమర్ (ర) మద్యం తయారు చేసే దుకాణాన్ని కాల్చివేయమని ఆదేశించారు.

(100) వ ఆయత్‌లో రెండు పదాలు వచ్చాయి. ఖబీస్, తయ్యిబ్, మంచి వస్తువును తయ్యిబ్ అంటారు. చెడ్డ వస్తువును ఖబీస్ అంటారు. కొందరు వ్యాఖ్యానకర్తలు అపరిశుభ్రమైన నిషేధించబడిన దానిని ఖబీస్ గా భావిస్తారు. తయ్యిబ్ అంటే ధర్మసమ్మతమైనది పరిశుభ్రమైనది. అందరూ వీటిని గురించి ఒకే విధంగా భావించరు. తయ్యిబ్, ఖబీస్ లను పదార్థాలపై, వ్యక్తులపై కూడా ప్రయోగిస్తారు. ఈ ఆయత్‌లో రెండు విధాలుగా వ్యాఖ్యానించారు.

అంటే అల్లాహ్ తఆలా వద్ద మంచి, చెడు, సత్కార్యం, పాపకార్యం రెండూ సమానం కావు. అల్లాహ్ పరిశుద్ధుడు అతను మంచినే ప్రేమిస్తాడు. చెడును ఎంత మాత్రం ప్రేమించడు మరియు పరిశుభ్రతనే అల్లాహ్ స్వీకరిస్తాడు. అపరిశుభ్రం నరకం పాలవుతుంది. సాఫల్యం కేవలం దైవభీతి గలవారికే లభిస్తుంది. దైవాజ్ఞాపాలన చేస్తూ తమ్ము తాము పరిశుభ్రంగా ఉంచుతారు. కొందరు చెడు యొక్క ఆధిక్యతను మంచిగా భావించి దాన్ని అనుసరిస్తారు. చెడును నివారించలేక దాన్ని నివారించలేమని తమ్ముతాము బలహీనులుగా భావిస్తారు. దీని వల్ల సమాజమంతా నష్టానికి గురవుతుంది. సమాజం పాపకార్యాల నిలయంగా మారిపోతుంది. దీని వల్ల మంచి చెడుల అర్థాలే మారిపోతాయి. ఈ ఆయత్ వల్ల తెలిసేదేమిటంటే చెడు యొక్క ఆధిక్యతకు లోనయ్యేవారు చాలా చెడ్డవారని అవివేకులని తెలిపోయింది. కాని దీని ఆధిక్యతకు లోనవకుండా తమ్ముతాము రక్షించుకొని రుజామార్గం పై

నడిచేవారే వివేకవంతులు. అందువల్ల విశ్వాసులు ఇలాంటి విషయాలకు దూరంగా ఉండాలి. మంచిని అనుసరించాలి. అది అల్పంగా ఉన్నాసరే, చెడును త్యజించాలి అది అధికంగా ఉన్నా సరే. సురేమాయిదాలో షరీఅత్ గురించి ప్రాధాన్యత ఇవ్వబడింది. దాన్ని గురించి వివరించబడింది. (101) వ ఆయత్‌లో అల్లాహ్ తన దాసులను అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల ధార్మిక వినయ విధేయతలను గూర్చి ఆదేశించాడు. ఇంకా వ్యర్థ ప్రశ్నల నుండి వారించాడు. అనవసరమైన విషయాల వెంట పడటాన్ని గురించి నివారించాడు. ఎందుకంటే వ్యర్థమైన ప్రశ్నలు వేస్తే ఒక్కోసారి బాధ కలిగించే మాటలు వినవలసి వస్తుంది. ఈ ఆయత్ ఇలాంటి ప్రశ్నల నుండి నివారిస్తుంది.

అనస్‌బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ఒకసారి ప్రవక్త (స) ప్రసంగించారు. అలాంటి ప్రసంగం నేనెప్పుడూ వినలేదు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.'' నాకు తెలిసిన విషయాలు మీకు తెలిస్తే నవ్వటం తగ్గుతుంది. ఏడ్వటం పెరుగుతుంది.'' ఇది విని సహాబా ముఖం చాటేసుకొని ఏడ్వసాగారు. ఒక వ్యక్తి నా తండ్రి ఎవరని ప్రశ్నించాడు. ఫలానా వ్యక్తని సమాధానమిచ్చారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (ఖత్తాన్), అనస్‌బిన్ మాలిక్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రజలు ప్రవక్త (స) తో అధికంగా ప్రశ్నించేవారు. ఒకసారి ప్రవక్త (స) విచ్చేసారు. మెంబర్ పై ఎక్కి ఇలా ఉపదేశించారు.'' ఈనాడు ఏ ప్రశ్న వేసినా దానికి తప్పకుండా సమాధానం ఇస్తాను.'' ఇది విని సహాబా దీని వల్ల అల్లాహ్ శిక్ష ఎక్కడ అవతరిస్తుందో అని భయపడ్డారు. నేను ఎటుచూసినా ప్రజలు గుడ్డ అడ్డం పెట్టుకొని ఏడుస్తూ కనపడ్డారు. ఒక వ్యక్తి నిలబడి నా తండ్రి ఎవరని ప్రశ్నించాడు. హుజాఫా అని సమాధానం ఇచ్చారు:'' తరువాత ఉమర్ (ర) నిలబడి మేము అల్లాహ్‌ను ప్రభువుగా ముహమ్మద్ (స) ను ప్రవక్తగా స్వీకరిస్తున్నాము. పరీక్షల నుండి అల్లాహ్ శరణు వేడుకుంటున్నాము. మరల ప్రవక్త (స) ఇలా అన్నారు. '' ఈనాటి మంచి మరియు చెడు నేనెప్పుడూ చూడలేదు. నా ముందు స్వర్గం నరకం తేబడ్డాయి. నేను ఆ రెంటినీ ఆ గోడకన్నా దగ్గరగా చూసాను.'' ఈ ఆయత్ అవతరించింది. (ఇబ్నెజరీర్) ఇబ్నె అబ్బాస్ ఇలా ఉల్లేఖిస్తున్నారు.'' కొందరు ఎగతాళిగా ప్రవక్త (స) తో ప్రశ్నించేవారు. ఒకరు నా తప్పిపోయిన ఒంటె ఎక్కడుంది. అని ప్రశ్నించారు, అల్లాహ్ తఆలా వీరి గురించే ఈ ఆయత్ అవతరింపజేసాడు.

రెండవ కారణం ఏమిటంటే - అల్లాహ్ ఇలా ఆదేశించాడు. '' మీ కన్నా ముందు ప్రజలు హరామ్ వస్తువుల గురించి ప్రశ్నించే వారు వారికి సమాధానం లభించిన తరువాత కొందరు విశ్వసించేవారు. మరికొందరు తిరస్కరించేవారు. అంటే వారి ముందు వివరణ వచ్చిన తరువాత కూడ వారు దాన్నుండి లాభం పొందలేదు. ఎందుకంటే వారు అనవసరమైన వ్యర్థ ప్రశ్నలు వేసేవారు. ముస్లిములను ఇలాంటి ప్రశ్నల నుండి వారించబడింది. క్రైస్తవులు ఆహారం గురించి ప్రశ్నించారు. మరల దాన్ని తిరస్కరించారు. అల్లాహ్ గుచ్చి గుచ్చి ప్రశ్నించవద్దని వారించాడు. గుచ్చి గుచ్చి ప్రశ్నించిన తరువాత ఖుర్‌ఆన్‌లో ఏదైనా కఠినమైన సమాధానం అవతరిస్తే మీకు చాలా కష్టంకలుగుతుంది. వహీ ( దైవవాణి) వచ్చే వరకు వేచి ఉండండి మీ మనస్సుల్లో ఉన్న ప్రశ్నలకు సరియైన సమాధానం అవతరిస్తుంది. (తఫ్‌సీర్ ఇబ్నె కసీర్)

ఆయత్ (103) లో అరబ్ ప్రజలు తమ విగ్రహాలను బలి ఇచ్చే జంతువుల రకాలు ఇవి వీటిని గురించి వివిధ రకాలుగా వ్యాఖ్యానించడం జరిగింది. సయీద్ బిన్ మాసయ్యిబ్ సహీబుఖారీలో దీని వ్యాఖ్యానం పేర్కొన్నారు. ''బుహైరహ్'' అంటే దాని పాలు ఉపయోగించడం మానివేసారు. వీటిని విగ్రహాల కొరకు

ప్రత్యేకించారు. ఎవరు కూడా దాని శిరాలను చేయి తగిలించేవారు కారు. ''సాయిబహ్'' అంటే దాన్ని విగ్రహాల కొరకు విడిచి పెట్టేవారు దాన్ని స్వారీ కొరకు లేదా సామాన్లు మోయడానికి ఉపయోగించేవారు కారు. ''వసీలహ్'' అంటే మొదటి సారి మరియు రెండవ సారి కూడా ఆడ ఒంటెలనే ఈనిన ఒంటె దీన్ని కూడా విగ్రహాల కొరకు విడిచిపెట్టేవారు. ''హామ్'' అంటే అధిక సంతానం గల మగ ఒంటే, దీన్ని కూడా ఎలాంటి సేవలకూ ఉపయోగించకుండా దాన్ని కూడా విగ్రహాలకు ప్రత్యేకించేవారు. హదీసులో అందరికంటే ముందు విగ్రహాల కొరకు జంతువులను ప్రత్యేకించిన వ్యక్తి అమ్ర్ బిన్ ఖజాయీ అని ఉల్లేఖించబడింది. ప్రవక్త (స) తాను అతన్ని నరకంలో కాళ్ళు ఈడుస్తూ చూసానని ఉపదేశించారు. (సహీబుఖారీ సూరేమాయిదహ్) ఈ ఆయత్‌లో అల్లాహ్ తఆలా ఈ విధంగా ధర్మసమ్మతం చేయలేదని తెలుపబడింది. ఎందుకంటే బలి ఇవ్వటం మొదలైనవన్నీ కేవలం తన కోసం ప్రత్యేకించాడు. కాని విగ్రహాలకు బలి ఇవ్వటం అనేది ముష్రికులు ప్రారంభించారు. ఇంకా విగ్రహాల మరియు ఇతరుల పేరిట జంతువులను విడిచిపెట్టుట, బలి ఇచ్చుట, సమర్పించుట మొదలయిన ఈ పరంపర ఈనాడు కూడా విగ్రహారాధకుల్లో, ముస్లిముల్లో ఉన్నాయి. అల్లాహ్ తఆలా మనందరికీ వీటి నుండి కాపాడు గాక. (అహ్సనుల్ బయాన్).

ఆయత్ (104) లో ముష్రికులనుద్దేశించబడింది. ముష్రికులు వివిధ రకాలకు చెందిన సాటి కల్పించే కార్యాలలో నిమగ్నులై ఉండేవారు. వారితో ''మీరు అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించిన మీ తాత ముత్తాతల పరంపరను విడిచిపెట్టండి. మరియు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలపై అమలు చేయండి.'' అని అన్నప్పుడు వారు వెంటనే మేము మా తాత ముత్తాతల పద్ధతినే అనుసరిస్తాం అని అంటారు. సమాధానంగా అల్లాహ్ '' వారు వారి తాత ముత్తాతలనే అనుసరిస్తారా వారి తాత ముత్తాతలు సత్యం తెలియని వారైనప్పటికీ'' అని ఆదేశించాడు. అంధానుసరణ మరియు భయంకరమైన కల్పనల తరువాత విశ్వాసులకు ఖుర్ఆన్‌ని అనుసరించి తమ్ము తాము సరిదిద్దుకోమని బోధించబడింది.

ఒక వ్యక్తి రుజు మార్గం పై ఉండి తన శక్తి కొలది మంచిని బోధిస్తూ చెడును నిర్మూలిస్తూ ఉంటే తీర్పు దినం నాడు ఇతరుల భారం అతనిపై పడదు. ప్రతి వ్యక్తికి అతను చేసిన దానికి ఫలితం దక్కుతుంది. ఈ ఆయత్‌లో ఈ విషయాన్నే తెలుపబడింది.

ఆయత్ (10..) లో మంచిని బోధించటం చెడును. నివారించటం అనేది ముస్లింలందరి బాధ్యత. ఒక ఉల్లేఖనలో అబూబకర్ (ర) దేవుని గొప్పతనాన్ని పొగిడిన తరువాత ఇలా అన్నారు.'' ప్రజలారా మీరు ఈ ఆయత్‌ని పఠిస్తారు. దాని తప్పుడు భావం గ్రహిస్తారు. నేను ప్రవక్త (స) ని ఇలా అంటుండగా విన్నాను. ''ఎప్పుడైతే ప్రజలు చెడును చూచి వారించరో వారందరినీ అల్లాహ్ శిక్ష ఆవరిస్తుందనే అనాలి. తిర్మిజిలోని అబూసా, ..బా ఇలా ఉల్లేఖించారు. అంటే చివరి కాలంలో వచ్చే ముస్లింలు. అప్పుడు ప్రతి వ్యక్తి మనోవాంఛలకు దాసుడైపోతాడు. ప్రపంచజీవితాన్ని ధర్మం పై ఆధిక్యతనిస్తాడు. ఇంకా ప్రతి వ్యక్తి తన నిర్ణయం పై సంతోషంగా ఉంటాడు. ప్రవక్త (స) ఈ కాలం ముస్లిములకు ఇలా బోధించారు. ఆ కాలంరాగానే ప్రజల్ని విడిచి పెట్టి తన గురించి ఆలోచించుకోవడం మంచిది. (తైసీరుర్రహ్మాన్)

**ఏడవ భాగం 109 నుం 120**

(109) అల్లాహ్ ప్రవక్తలందరినీ సమావేశ పరిచి ''మీకు ఏమని సమాధానం ఇవ్వబడింది. '' అని ప్రశ్నించే రోజున ''మాకు ఏమీ తెలియదు. రహస్యంగా ఉన్న యదార్థాలన్నీ మీకే తెలుసు'' అని వారు సమాధానం ఇస్తారు. ( 110) ఇంకా ఆ సమయాన్ని గురించి ఊహించుకోండి''మర్యమ్ కుమారుడైన ఈసా ! జ్ఞాపకం తెచ్చుకో నేను నీకూ, నీ తల్లికి అనుగ్రహించిన ప్రసాదాన్ని, నేను పరిశుద్ధాత్మ ద్వారా నీకు సహాయం చేసాను. నువ్వు ఊయలలో సైతం ప్రజలతో మాట్లాడేవాడివి. ఎదిగిన తరువాత కూడా. నేను నీకు గ్రంథాన్నీ, వివేకాన్నీ, తౌరాతునూ, ఇంజీలునూ నేర్పాను. నీవు నా ఆదేశంతో పక్షి ఆకారం గల మట్టి బొమ్మను తయారు చేసి, దానిలో ఊదే వాడివి. అది నా ఆజ్ఞతో పక్షి అయ్యేది. నీవు పుట్టు గ్రుడ్డినీ, కుష్టురోగినీ నా ఆజ్ఞతో బాగు చేసేవాడివి. నీవు మృతులను నా ఆజ్ఞతో వెలికి తీసేవాడివి. నీవు స్పష్టమైన సూచనలతో ఇస్రాయీలు సంతతి వారి వద్దకు వచ్చినపుడు, వారిలోని సత్య తిరస్కారులు ''ఈ సూచనలు మాయ తప్ప మరేమీ కాదు.'' అని అన్నారు. (111) అప్పుడు నేనే హవారీలకు ''నన్నూ నా ప్రవక్తనూ విశ్వసించండి''. అని సూచించినప్పుడు వారు. ''మేము విశ్వసించాము, మేము ముస్లిములయ్యామన్న దానికి నీవే సాక్షి'' అని అన్నారు. (112) మరొక సంఘటనను కూడా జ్ఞాపకం తెచ్చుకో. వారు ''మర్యమ్ కుమారుడైన ఈసా ! నీ ప్రభువు మా కొరకు ఆహార పదార్థాలతో నిండిన ఒక పళ్ళాన్ని ఆకాశం నుండి దించగలడా ? '' అని సవాలు చేసినప్పుడు, ఈసా'' మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌కు భయపడండి.'' అని అన్నారు. (113) వారు ఇలా అన్నారు. ''ఆ పళ్ళెంలో ఉన్న ఆహారాన్ని తినాలనీ, మా హృదయాలకు తృప్తి కలగాలనీ, నీవు మాకు బోధించినదంతా సత్యమని మాకు తెలియాలనీ, ఇంకా మేము దానికి సాక్షులుగా

يَوْمَ يَجْمَعُ اللّٰهُ الرُّسُلَ فَيَقُوْلُ مَاذَآ
اُجِبْتُمْ ۭ قَالُوْا لَا عِلْمَ لَنَا ۭ اِنَّكَ اَنْتَ عَلَّامُ الْغُيُوْبِ ﴿١٠٩﴾
اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسَى ابْنَ مَرْيَمَ اذْكُرْ نِعْمَتِيْ
عَلَيْكَ وَعَلٰي وَالِدَتِكَ ۘ اِذْ اَيَّدْتُّكَ بِرُوْحِ
الْقُدُسِ ۣ تُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَكَهْلًا ۚ وَاِذْ
عَلَّمْتُكَ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَالتَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ۚ وَاِذْ
تَخْلُقُ مِنَ الطِّيْنِ كَهَيْـَٔةِ الطَّيْرِ بِاِذْنِيْ فَتَنْفُخُ فِيْهَا
فَتَكُوْنُ طَيْرًۢا بِاِذْنِيْ وَتُبْرِئُ الْاَكْمَهَ وَالْاَبْرَصَ
بِاِذْنِيْ ۚ وَاِذْ تُخْرِجُ الْمَوْتٰى بِاِذْنِيْ ۚ وَاِذْ كَفَفْتُ بَنِيْٓ
اِسْرَاۗءِيْلَ عَنْكَ اِذْ جِئْتَهُمْ بِالْبَيِّنٰتِ فَقَالَ الَّذِيْنَ
كَفَرُوْا مِنْهُمْ اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ﴿١١٠﴾ وَاِذْ
اَوْحَيْتُ اِلَى الْحَوَارِيّٖنَ اَنْ اٰمِنُوْا بِيْ وَبِرَسُوْلِيْ ۚ قَالُوْٓا
اٰمَنَّا وَاشْهَدْ بِاَنَّنَا مُسْلِمُوْنَ ﴿١١١﴾ اِذْ قَالَ الْحَوَارِيُّوْنَ
يٰعِيْسَى ابْنَ مَرْيَمَ هَلْ يَسْتَطِيْعُ رَبُّكَ اَنْ يُّنَزِّلَ
عَلَيْنَا مَاۗىِٕدَةً مِّنَ السَّمَاۗءِ ۭ قَالَ اتَّقُوا اللّٰهَ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿١١٢﴾ قَالُوْا نُرِيْدُ اَنْ نَّاْكُلَ مِنْهَا وَتَطْمَىِٕنَّ
قُلُوْبُنَا وَنَعْلَمَ اَنْ قَدْ صَدَقْتَنَا وَنَكُوْنَ عَلَيْهَا
مِنَ الشّٰهِدِيْنَ ﴿١١٣﴾ قَالَ عِيْسَى ابْنُ مَرْيَمَ اللّٰهُمَّ
رَبَّنَآ اَنْزِلْ عَلَيْنَا مَاۗىِٕدَةً مِّنَ السَّمَاۗءِ تَكُوْنُ لَنَا
عِيْدًا لِّاَوَّلِنَا وَاٰخِرِنَا وَاٰيَةً مِّنْكَ ۚ وَارْزُقْنَا وَاَنْتَ
خَيْرُ الرّٰزِقِيْنَ ﴿١١٤﴾ قَالَ اللّٰهُ اِنِّىْ مُنَزِّلُهَا عَلَيْكُمْ ۚ
فَمَنْ يَّكْفُرْ بَعْدُ مِنْكُمْ فَاِنِّىْٓ اُعَذِّبُهٗ عَذَابًا لَّآ
اُعَذِّبُهٗٓ اَحَدًا مِّنَ الْعٰلَمِيْنَ ﴿١١٥﴾ وَاِذْ قَالَ اللّٰهُ
يٰعِيْسَى ابْنَ مَرْيَمَ ءَاَنْتَ قُلْتَ لِلنَّاسِ اتَّخِذُوْنِيْ

وَ اُمِّیَ اِلٰهَیۡنِ مِنۡ دُوۡنِ اللّٰهِ ؕ قَالَ سُبۡحٰنَكَ مَا یَكُوۡنُ
لِیۡۤ اَنۡ اَقُوۡلَ مَا لَیۡسَ لِیۡ ٭ بِحَقٍّ ؕ اِنۡ كُنۡتُ قُلۡتُهٗ فَقَدۡ
عَلِمۡتَهٗ ؕ تَعۡلَمُ مَا فِیۡ نَفۡسِیۡ وَ لَاۤ اَعۡلَمُ مَا فِیۡ نَفۡسِكَ ؕ
اِنَّكَ اَنۡتَ عَلَّامُ الۡغُیُوۡبِ ﴿۱۱۶﴾ مَا قُلۡتُ لَهُمۡ اِلَّا مَاۤ
اَمَرۡتَنِیۡ بِهٖۤ اَنِ اعۡبُدُوا اللّٰهَ رَبِّیۡ وَ رَبَّكُمۡ ۚ وَ كُنۡتُ
عَلَیۡهِمۡ شَهِیۡدًا مَّا دُمۡتُ فِیۡهِمۡ ۚ فَلَمَّا تَوَفَّیۡتَنِیۡ كُنۡتَ
اَنۡتَ الرَّقِیۡبَ عَلَیۡهِمۡ ؕ وَ اَنۡتَ عَلٰی كُلِّ شَیۡءٍ شَهِیۡدٌ ﴿۱۱۷﴾
اِنۡ تُعَذِّبۡهُمۡ فَاِنَّهُمۡ عِبَادُكَ ۚ وَ اِنۡ تَغۡفِرۡ لَهُمۡ فَاِنَّكَ
اَنۡتَ الۡعَزِیۡزُ الۡحَكِیۡمُ ﴿۱۱۸﴾ قَالَ اللّٰهُ هٰذَا یَوۡمُ یَنۡفَعُ
الصّٰدِقِیۡنَ صِدۡقُهُمۡ ؕ لَهُمۡ جَنّٰتٌ تَجۡرِیۡ مِنۡ تَحۡتِهَا
الۡاَنۡهٰرُ خٰلِدِیۡنَ فِیۡهَاۤ اَبَدًا ؕ رَضِیَ اللّٰهُ عَنۡهُمۡ وَ رَضُوۡا
عَنۡهُ ؕ ذٰلِكَ الۡفَوۡزُ الۡعَظِیۡمُ ﴿۱۱۹﴾ لِلّٰهِ مُلۡكُ السَّمٰوٰتِ وَ
الۡاَرۡضِ وَ مَا فِیۡهِنَّ ؕ وَ هُوَ عَلٰی كُلِّ شَیۡءٍ قَدِیۡرٌ ﴿۱۲۰﴾

ఉండాలనీ మాత్రమే మేము కోరుకుంటున్నాము. (114) అప్పుడు మర్యమ్ కుమారుడైన ఈసా ఇలా ప్రార్థించాడు. '' ఓ అల్లాహ్ ! మా ప్రభూ ! ఆకాశం నుండి మా పై ఆహారంతో నిండిన పళ్ళాన్ని ఒక దానిని అవతరింపజెయ్యి. అది మాకూ, మా పూర్వీకులకూ, మా తరువాతి వారికీ ఒక పండుగ సమయంగా నిర్ణయించబడాలి. నీ వద్ద నుండి ఒక సూచన కావాలి. మాకు ఆహారం ప్రసాదించు. నీవు ఉత్తమ ఆహారం ప్రసాదించేవాడవు. (115) అల్లాహ్ ఇలా జవాబు పలికాడు, ''నేను దానిని మీ పై అవతరింపజేస్తాను. కాని దాని తరువాత కూడా మీలో ఎవరైనా అవిశ్వాసానికి గురయితే, వారికి నేను ఇంత వరకూ ఎవరికీ విధించని శిక్ష విధిస్తాను. (116) అల్లాహ్, ''మర్యమ్ కుమారుడైన ఈసా ! నీవు మానవజాతితో, అల్లాహ్‌ను కాదని నన్నూ, నా తల్లిని దేవుళ్ళుగా భావించండి. అని అన్నావా ? అని అడిగినప్పుడు అతడు ఇలా విన్నవించుకుంటాడు. ''నీవు పరమ పవిత్రుడవు ! ఏ మాటను అనే హక్కు నాకు లేదో ఆ మాటను అనటం నాకు తగినపని కాదు. ఒక వేళ నేను అలా అని ఉంటే అది నీకు తప్పకుండా తెలిసి ఉండేది. నా మనస్సులో ఏముందో నీకు తెలుసు. నీ మనస్సులో ఏముందో నాకు తెలియదు. నీవు రహస్యంగా ఉన్న విషయాలన్నీ తెలిసిన మహాజ్ఞానివి. (117) నీవు ఆదేశించిన దాన్ని తప్ప మరిదేన్నీ నేను వారికి చెప్పలేదు. అది ''అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. నేను వారి మధ్య ఉన్నంత కాలం నేను వారిని కనిపెట్టుకొని ఉన్నాను. నీవు నన్ను పిలుచుకున్న తరువాత నీవే వారిని కనిపెట్టుకొని ఉంటున్నావు. నీవు సమస్త విషయాలను కనిపెట్టుకొని ఉండేవాడవు. (118) ఒక వేళ నీవు వారిని శిక్షించదలచుకుంటే వారు నీ దాసులు. ఒక వేళ క్షమించదలచుకుంటే నీవు శక్తివంతుడవు, వివేక వంతుడవు.'' (119) అప్పుడు అల్లాహ్ ఇలా సెలవిస్తాడు. ''ఈ రోజు సత్యవంతులకు వారి సత్యం లాభాన్ని చేకూరుస్తుంది. వారికి క్రింద కాలువలు ప్రవహించే ఉద్యానవనాలు లభిస్తాయి. అక్కడ వారు ఎల్లప్పుడూ ఉంటారు. వారు అల్లాహ్ అంటే ఇష్టపడతారు. అల్లాహ్ వారంటే ఇష్టపడతాడు. ఇదే గొప్ప విజయం. (120) భూమి, ఆకాశాలు వాటిలో ఉన్న సమస్త సామ్రాజ్యం అల్లాహ్‌కు చెందుతుంది. ఆయనకు వస్తువులన్నిటిపైనా అధికారం ఉంది.

---

వెనుకటి ఆయతుల్లో ప్రజలు పరస్పరం న్యాయంగా ధర్మంగా వ్యవహరించాలి. ప్రతీ విషయంలో దైవ భీతి కలిగి ఉండాలి. మరణ సమయంలో కూడా వీలునామా వ్రాయించేటప్పుడు న్యాయంగా ధర్మంగా వ్యవహరించాలి. అని ఆదేశించబడింది. ఇప్పుడు ఈ ఆయతుల్లో అల్లాహ్ తఆలా తీర్పుదినం నాడు అందరినీ ఒక చోట చేర్చునని అందరి లెక్కలు తీసుకుంటాడని చివరికి ఈసా (అ) లాంటి గొప్ప ప్రవక్తలను కూడా నీవు క్రైస్తవులను నాకూ నా తల్లిని ఆరాధించండని, అల్లాహ్‌ను త్యజించండని అన్నావా ? అప్పుడు ఈసా (అ) భయపడుతూ అతి

అణుకువతో ఓ అల్లాహ్ నేను ఇలా ఎన్నటికీ అనలేదు. వీళ్ళు తమ తాత ముత్తాల అనుసరణలో నా తల్లిని పూజించారు. నేనెప్పుడూ దాన్ని గురించి ఆదేశించలేదు. నేను కేవలం అల్లాహ్‌నే ఆరాధించమని ఆదేశించాను. ఎందుకంటే అతనే మన ప్రభువు. సర్వం అతనిదే ఇతరుల వద్ద ఏమీ లేదు.

**వ్యాఖ్యానం** :- 109 వ ఆయత్‌లో అల్లాహ్ హషర్ మైదానంలో మానవులందరినీ వారి ప్రవక్తలతో ఎలా వ్యవహరించారని ప్రశ్నిస్తాడు. దాన్ని గురించి వారికి బాగా తెలుసు కాని వారు తీర్పు దినం యొక్క బాధల వల్ల తిరస్కరిస్తారు. అగోచరాల జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది. అందువల్లే వారు ''నీవే అగోచర జ్ఞానం గలవాడివి అని అంటారు. దీని వల్ల తెలిసిందేమిటంటే ప్రవక్తలు సందేశహరులు అగోచరజ్ఞానం కలిగి ఉండరు. ఏదైనా అగోచరజ్ఞానం ఉంటే అది దైవదౌత్యానికి, విధులకు సంబంధించిన విషయం అయి ఉంటుంది. వీటిని కూడా వారికి వహీ ద్వారా తెలియజేయబడుతుంది. ఎందుకంటే సమస్త విషయాలు తెలిసిన వాడే అగోచర జ్ఞానం ఇతరులు చెబితే తెలుసుకున్నవాడు అగోచర జ్ఞానం కలవాడు కాదు, అజ్ఞానం అగోచర జ్ఞానం అనబడదు. (అహ్‌సనుల్ బయాన్)

110 వ ఆయత్‌లో అల్లాహ్ తఆలా తన ప్రవక్త మరియు దాసుడైన ఈసా (అ) కి ప్రసాదించిన గొప్ప గొప్ప మహిమల గురించి చర్చించబడింది. నేను నిన్ను తండ్రి లేకుండా కేవలం తల్లి ద్వారా సృష్టించాను. నీ తల్లిని నా నోటి ద్వారానే ఇతరుల ఆరోపణల నుండి విముక్తి కలిగించాను. నిన్ను ఒక దివ్య సూచనగా చేసాము. ఈ విధంగా నిన్ను జిబ్రయీల్ ద్వారా శక్తి ని ప్రసాదించాము. నిన్ను బాల్యంలో యవ్వనంలో కూడా సందేశ ప్రచారకునిగా చేసాము. పాలు తాగే వయస్సులో మాట్లాడే శక్తిని ప్రసాదించాము. నువ్వు నీ తల్లి శీలం గురించి సాక్ష్యం ఇచ్చి ఆరోపణల నుండి రక్షించావు. ఇంకా నువ్వు నన్ను ఆరాధ్యునిగా స్వీకరించావు. నేను దైవ ప్రవక్తనని ఇతరులకు తెలియజేసావు. తరువాత అల్లాహ్ మేము నిన్ను వ్రాయడం బుద్ధి వివేకాన్ని మరియు మూసా (అ) పై అవతరించిన తౌరాతు గ్రంథాన్ని నేర్పాను. నా అనుమతితో నీవు మట్టితో పక్షులుగా చేసి అందులో ఊదితే అది పక్షి అయిపోయేది. ఇంకానీవు గ్రుడ్డివారిని, కుష్టు రోగుల్ని నయం చేసేవాడవు. సూరే ఆలే ఇమ్రాన్‌లో దీన్ని గురించి ప్రస్తావించటం జరిగింది. మరల అల్లాహ్ ఇలా ఉపదేశించాడు.'' నా అనుమతితో నీవు శవాలను బ్రతికించే వాడివి. నీవు పిలిచిన వెంటనే నా అనుమతి, శక్తితో సమాధుల నుండి లేచి వచ్చేవారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్).

112 వ ఆయత్‌లో మాయిదహ్ గురిచి ప్రస్తావించబడింది. మాయిదహ్ అంటే ఒక పెద్ద పళ్ళెం లేదా చాప. దీన్నే సూరాపేరుగా ఉపయోగించడం జరిగింది. ఇబ్రాహీమ్ (అ) అల్లాహ్‌ని శవాలను ఎలా బ్రతికింపజేస్తావు. అని ప్రశ్నించినట్లు వహారియ్యూలు మాయిదహ్ కొరకు ప్రశ్నించారు. అప్పుడు ఈసా (అ) మా పై మాయిదహ్ అవతరింపజేయమని అల్లాహ్‌ని ప్రార్థించారు. అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు. ''నేను మీ పై ఆహారంతో నిండిన పళ్ళున్ని లేదా విందు చాపను అవతరింపజేస్తాను. కాని ఆ తరువాత కూడా తిరస్కరిస్తే ఇతరులెవ్వరికీ శిక్షించని విధంగా శిక్షిస్తాను. అల్లాహ్ యొక్క ఈ వాక్యం వల్ల హవారియ్యూలు ఆగిపోయారు. ఆ తరువాత మాయిదహ్. ఆకాశం నుండి దిగిందా ? దిగలేదా ? కొందరు దిగిందని అంటున్నారు. మరికొందరు దిగలేదని అంటున్నారు. దీన్ని గురించి ఎటువంటి సహీ హదీసూ లేదు. ఇమామ్‌షౌకానీ, ఇబ్నె జరీర్ తబ్‌రీ దిగిందని అంటున్నారు. వీరు ఈ పదం --- అరబిక్-------- ద్వారా తమ వాదాన్ని సమర్థిస్తున్నారు. ఇది అల్లాహ్ సత్యమైన వాగ్దాన

అని కాని ఇది అల్లాహ్ వాగ్దానం అయినా అది షరతులతో కూడుకొని ఉంది. అందువల్ల వ్యాఖ్యానకర్తల అభిప్రాయం ఏమిటంటే అల్లాహ్ తరపున ఈ షరతు విని మరయితే వద్దు అని అన్నారు. మాయిదహ్ అవతరించబడలేదు. ఇమామ్ ఇబ్నె కసీర్ ముజాహిద్ మరియు హసన్ బస్రీలు మాయిదహ్ అవతరించబడలేదు. అనే అభిప్రాయాన్ని సమర్థించారు. మాయిదహ్ అవతరించబడినట్లు ప్రపంచ చరిత్రలో ఎక్కడా వినలేదు. ఇంకా క్రైస్తవుల గ్రంథాలలో కూడా లేదు. ఒక వేళ అవతరించబడి ఉంటే ఈ విషయం ప్రజల్లో ఖ్యాతిగాంచి ఉండేది. గ్రంథాల్లో కూడా ప్రస్తావించబడి ఉండేది.

116 వ ఆయత్‌లో తీర్పు దినం ప్రశ్నించబడుతుందని ఉంది. అంటే అల్లాహ్ ను వదలి ఇతరులను పూజించే వారికి ఇదొక హెచ్చరిక ఎవర్ని మీరు దేవుళ్ళుగా భావించారో వారే ఈనాడు దైవ సమక్షంలో ప్రశ్నించబడుతున్నారు. ఇంకో విషయం ఏమిటంటే క్రైస్తవులు ఈసా (అ) తో పాటు అతని తల్లి మర్యమ్ ను కూడా ఆరాధ్యులుగా కల్పించుకున్నారు. ఇంకో విషయం ఏమిటంటే అల్లాహ్ తప్ప అంటే ఎవరైనా కావచ్చు విగ్రహాలు, సమాధులు, పుణ్య పురుషులు, చెక్కబొమ్మలు మొదలైనవి. అల్లాహ్ ను వదలి ఇతరుల్ని ఎవరిని ఆరాధించినా వారు ముష్రికులే (సాటి కల్పించేవారే) అల్లాహ్ ఈసా (అ) తో నువ్వు వారితో నిన్ను ఆరాధ్యునిగా పూజించమని ఆదేశించావా ? అప్పుడు ఈసా (అ) భయంతో ఓ అల్లాహ్ నీవు అంతా తెలిసిన వాడవు. దేని గురించి నువ్వు ఆజ్ఞాపించావో దాన్ని గురించే ఆదేశించాను. వారు నన్ను ఆరాధ్య దైవంగా చేసుకున్నారు. నేను నిరపరాధిని నాకేం తెలియదు. నేను కేవలం నిన్నే ఆరాధించమని ఆదేశించాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత వారు చేసిన వాటికి నేను బాధ్యున్ని కాను. ప్రవక్త (స) ఇలా అన్నారు. ''తీర్పు దినం నాడు నా ఉమ్మత్‌కి చెందిన కొందరిని దైవ దూతలు నరకం లోనికి తీసుకొని పోతారు. అప్పుడు నేను ఓ అల్లాహ్ వీరు నా అనుచరులు అని అంటాను. సమాధానం గా ఇలా ఆదేశించబడుతుంది. '' మీ తర్వాత ఇస్లాంలో తమ ఇష్టం వచ్చినట్లుగా కల్పనలు చేసారు. అప్పుడు నేను ఈసా (అ) అన్నట్లు గానే అంటాను. '' వారిలో ఉన్నంత కాలం నేను ధర్మాన్ని కాపాడాను. నీవు నన్ను ఎత్తుకున్న తరువాత వారి సంగతి నీకే తెలుసు. సమాధానంగా నువ్వు వారి నుండి వేరైనప్పటి నుండి వీరు ఇస్లాం నుండి వెనక్కి తగ్గుతూ ఉన్నారు.

## సూరతుల్ అన్ ఆమ్ పరిచయం :

సురే అన్‌ఆమ్‌లో ఖురైషులనుద్దేశించి వారి ముందు ఏకత్వం, తీర్పుదినం, దైవదౌత్యంకి సంబంధించిన సాక్ష్యాధారాలను విశదపరుస్తూ విశ్వసించటానికి వారికి ఆహ్వానించబడింది. దానితోపాటు ఒక వేళ విశ్వసించకపోతే దాని పర్యవసనానికి సిద్ధంగా ఉండమని హెచ్చరించబడింది. ఎందుకంటే పూర్వకాలానికి చెందిన జాతులు ప్రవక్తలను తిరస్కరించి దైవశిక్షకు గురయ్యారు.

అరబ్బులు మేము ఇబ్రాహీమ్ జాతి వారమని, ఈ విగ్రహారాధన మొదలైనవన్నీ ఇబ్రాహీమ్ నుండి పొందామని అనేవారు. అందువల్లే సూరేఅన్‌ఆమ్‌లో ఇబ్రాహీమ్ పద్ధతిని అంటే అతడు ఏకత్వం పాటించేవాడనీ, ఒక్క దైవాన్నే ప్రార్థించేవారని, అతడు విగ్రహాలను పగలగొట్టేవాడని, విగ్రహాలను పూజించేవాడు కాదని, ప్రవక్త ముహమ్మద్ (స) సందేశం కూడా అటువంటిదేనని, ప్రవక్త (స) కూడా దేవుడు ఒక్కడే అని, అతన్ని ఆరాధించటం సత్యమని, అల్లాహ్‌ను వదలి విగ్రహాలను పూజించటం తప్పని విగ్రహాలు దైవాలు కారని, విగ్రహాలు నిర్జీవులని, మానవుని కన్నా బలహీనమైనవని మాత్రమే బోధించారని విశదపర్చడం జరిగింది.

అందువల్లే ఎవరు అల్లాహ్‌ను పూజిస్తున్నారో వారే ఇబ్రాహీమ్ సంఘానికి చెందిన వారు, మరెవరు విగ్రహాలను పూజిస్తున్నారో వాళ్ళు ఇబ్రాహీమ్ సంఘానికి చెందని వారు.

**1 నుండి 18 ఏడవ భాగం – సూరే అన్ఆమ్**

(1) స్తోత్రం కేవలం అల్లాహ్ కొరకే. ఆయన ఆకాశాలనూ, భూమినీ సృష్టించాడు. చీకట్లనూ, వెలుగునూ, ఏర్పాటు చేసాడు. ఇంత జరిగినా తిరస్కారులు ఇతరులను తమ ప్రభువుకు సమానంగా పరిగణిస్తున్నారు. (2) ఆయనే మిమ్మల్ని మట్టితో సృష్టించాడు. ఆ పై మీ కోసం ఒక వ్యవధి నిర్ణయించాడు. ఆయన వద్ద మరొక వ్యవధి కూడా ఉంది. మీరు ఇంకా అనుమానంలోనే పడి ఉన్నారు. (3) ఆ ఒక్క దైవమే ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్నాడు. మీ రహస్య విషయాలూ, మీ బహిరంగ విషయాలూ అన్నీ ఆయనకు తెలుసు . మీరు సంపాదించేదాన్ని కూడా ఆయన బాగా ఎరుగును. (4) ప్రజలు తమ ప్రభువు తరపు నుండి వచ్చిన సూచనలను తిరస్కరిస్తూ వచ్చారు. (5) అయితే వారి వద్దకు వచ్చిన సత్యాన్ని తిరస్కరించారు. సరే. వారు ఎగతాళి చేస్తూ వచ్చిన వాటిలో కొన్ని వార్తలు త్వరలోనే వారికి అందుతాయి. (6) తమ కాలంలో ఎంతో శక్తి గల ఎన్ని జాతులను మేము వారికి పూర్వం నాశనం చేసామో వారు చూడలేదా ? మేము మీకు ప్రసాదించని అధికారాన్ని భూమి పై వారికి ప్రసాదించాము. మేము వారి పై ఆకాశం నుండి వర్షాలను కురిపించాము. వారి క్రింద నదులను ప్రవహింపజేసాము. చివరికి మేము వారు చేసిన దుష్కార్యాల ఫలితంగా వారిని నాశనం చేసాము. వారి తరువాత మరొకతరం జాతులను లేపాము. (7) ఓ ప్రవక్తా! ఒక వేళ మేము కాగితంపై వ్రాయబడిన ఒక గ్రంథాన్ని నీపై అవతరింపజేసినా, తమ చేతులతో తాకి చూచినా సత్య తిరస్కారులు'' ఇది పచ్చికనికట్టు తప్ప మరేమి కాదు'' అని అంటారు. (8) ''ఈ ప్రవక్త పై దైవ దూత ఎందుకు అవతరింపబడలేదు ? అని వారు అడుగుతారు. మేము ఒకవేళ దైవ దూతనే పంపి ఉంటే ఇప్పటికే తీర్పు జరిగి ఉండేది. వారికి వ్యవధి కూడా ఇవ్వబడేది కాదు. (9) ఒక వేళ మేము దైవదూతను అవతరింపజేసినా అతనిని మానవ రూపంలోనే అవతరింపజేసి

آياتها ١٦٥ — سُورَةُ الْأَنْعَامِ مَكِّيَّةٌ (٦) (٥٥) — رُكُوعَاتُهَا ٢٠

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝

اَلْحَمْدُ لِلّٰهِ الَّذِىْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ وَجَعَلَ
الظُّلُمٰتِ وَالنُّوْرَ ۬ ثُمَّ الَّذِيْنَ كَفَرُوْا بِرَبِّهِمْ يَعْدِلُوْنَ ۝
هُوَ الَّذِىْ خَلَقَكُمْ مِّنْ طِيْنٍ ثُمَّ قَضٰۤى اَجَلًا ؕ وَ
اَجَلٌ مُّسَمًّى عِنْدَهٗ ثُمَّ اَنْتُمْ تَمْتَرُوْنَ ۝ وَهُوَ اللّٰهُ
فِى السَّمٰوٰتِ وَفِى الْاَرْضِ ؕ يَعْلَمُ سِرَّكُمْ وَجَهْرَكُمْ
وَيَعْلَمُ مَا تَكْسِبُوْنَ ۝ وَمَا تَاْتِيْهِمْ مِّنْ اٰيَةٍ مِّنْ
اٰيٰتِ رَبِّهِمْ اِلَّا كَانُوْا عَنْهَا مُعْرِضِيْنَ ۝ فَقَدْ
كَذَّبُوْا بِالْحَقِّ لَمَّا جَآءَهُمْ ؕ فَسَوْفَ يَاْتِيْهِمْ
اَنْۢبٰٓؤُا مَا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝ اَلَمْ يَرَوْا كَمْ
اَهْلَكْنَا مِنْ قَبْلِهِمْ مِّنْ قَرْنٍ مَّكَّنّٰهُمْ فِى الْاَرْضِ
مَا لَمْ نُمَكِّنْ لَّكُمْ وَاَرْسَلْنَا السَّمَآءَ عَلَيْهِمْ مِّدْرَارًا
وَّجَعَلْنَا الْاَنْهٰرَ تَجْرِىْ مِنْ تَحْتِهِمْ فَاَهْلَكْنٰهُمْ
بِذُنُوْبِهِمْ وَاَنْشَاْنَا مِنْۢ بَعْدِهِمْ قَرْنًا اٰخَرِيْنَ ۝
وَلَوْ نَزَّلْنَا عَلَيْكَ كِتٰبًا فِىْ قِرْطَاسٍ فَلَمَسُوْهُ
بِاَيْدِيْهِمْ لَقَالَ الَّذِيْنَ كَفَرُوْۤا اِنْ هٰذَاۤ اِلَّا سِحْرٌ
مُّبِيْنٌ ۝ وَقَالُوْا لَوْلَاۤ اُنْزِلَ عَلَيْهِ مَلَكٌ ؕ وَلَوْ
اَنْزَلْنَا مَلَكًا لَّقُضِىَ الْاَمْرُ ثُمَّ لَا يُنْظَرُوْنَ ۝ وَلَوْ جَعَلْنٰهُ
مَلَكًا لَّجَعَلْنٰهُ رَجُلًا وَّلَلَبَسْنَا عَلَيْهِمْ مَّا يَلْبِسُوْنَ ۝
وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ قَبْلِكَ فَحَاقَ بِالَّذِيْنَ
سَخِرُوْا مِنْهُمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝ ۧ قُلْ
سِيْرُوْا فِى الْاَرْضِ ثُمَّ انْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الْمُكَذِّبِيْنَ ۝ قُلْ لِّمَنْ مَّا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ
قُلْ لِّلّٰهِ ؕ كَتَبَ عَلٰى نَفْسِهِ الرَّحْمَةَ ؕ لَيَجْمَعَنَّكُمْ اِلٰى

يَوْمِ الْقِيٰمَةِ لَا رَيْبَ فِيْهِ ۚ اَلَّذِيْنَ خَسِرُوْٓا اَنْفُسَهُمْ
فَهُمْ لَا يُؤْمِنُوْنَ ۝ وَلَهٗ مَا سَكَنَ فِي الَّيْلِ وَ النَّهَارِ ۚ
وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝ قُلْ اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا
فَاطِرِ السَّمٰوٰتِ وَ الْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ ۚ
قُلْ اِنِّيْٓ اُمِرْتُ اَنْ اَكُوْنَ اَوَّلَ مَنْ اَسْلَمَ وَلَا
تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ۝ قُلْ اِنِّيْٓ اَخَافُ اِنْ
عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝ مَنْ يُّصْرَفْ
عَنْهُ يَوْمَئِذٍ فَقَدْ رَحِمَهٗ ۚ وَذٰلِكَ الْفَوْزُ الْمُبِيْنُ ۝
وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ ۚ
وَاِنْ يَّمْسَسْكَ بِخَيْرٍ فَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝
وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهٖ ۚ وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ۝

ఉండేవాళ్ళము. ఇంకా ప్రస్తుతం వారు ఏ సంశయంలో పడి ఉన్నారో వారిని ఆ సంశయానికే గురి చేసి ఉండేవాళ్ళము. (10) ఓ ప్రవక్తా ! నీకు పూర్వం కూడా ప్రవక్తలను ఎగతాళి చేయటం జరిగింది. కాని చివరకు ఏ యదార్థాన్ని వారు ఎగతాళి చేస్తూ ఉండేవారో, ఆ యదార్థమే వారిని ఆవరించింది. (11) వారితో ఇలా అను'' కొంచెం భూమి పై సంచరించి చూడండి. సత్య ధిక్కారుల ముగింపు ఎలా జరిగిందో తెలుస్తుంది. (12) ''ఆకాశాలలో, భూమిలో ఉన్నదంతా ఎవరిదని '' వారిని అడుగు. సమస్తమూ అల్లాహ్‌దే అని పలుకు దయాగుణాన్ని ఆయన తన మీద విధించుకున్నాడు. ప్రళయం నాడు ఆయన మీ అందరినీ తప్పకుండా సమావేశపరుస్తాడు, ఇందులో ఎంత మాత్రం అనుమానం లేదు. కాని తమ్ము తాము ప్రమాదానికి గురి చేసుకున్న వారు మాత్రం దీనిని విశ్వసించరు. (13) రాత్రిలో, పగటిలో ఉండేది. అంతా అల్లాహ్‌దే, ఆయన అన్నీ వినేవాడూ, అన్నీ తెలిసినవాడూ. (14) ఇలా అను ''భూమ్యాకాశాల సృష్టికర్త అయిన, ఆహారం ప్రసాదించే, ఆహారం అడగని అల్లాహ్‌ను కాదని నేను ఇంకొకరిని నా సంరక్షకుడుగా చేసుకోవాలా ?'' ఇలా అను ''అందరికంటే ముందు నేను ఆయనకు విధేయున్ని కావాలని, ముష్రికులలో మాత్రం కలసిపోవద్దని ఆదేశించబడింది. (15) ఇలా పలుకు'' ఒక వేళ నేను నా ప్రభువు ఆజ్ఞలను ఉల్లంఘిస్తే ఒక గొప్ప రోజున శిక్ష గురించి నేను భయపడుతున్నాను. (16) ఎవరు శిక్ష నుండి తప్పించబడునో వారిని అల్లాహ్ కరుణించినట్లే, అదే గొప్ప సాఫల్యం (17) ఒక వేళ అల్లాహ్ మీకు ఏదైనా నష్టం కలిగిస్తే, ఆయన తప్ప దాన్నుండి మిమ్మల్ని రక్షించే వారెవరూ లేరు. ఆయన మీకు ఏదైనా మేలు చేస్తే, ఆయనకు అన్నీ విషయాలపైనా అధికారం ఉంది. (18) ఆయన తన దాసులపై సంపూర్ణ అధికారాలు గలవాడు. ఇంకా అతను మహా వివేకవంతుడు, సర్వమూ తెలిసినవాడు.

---

వెనుకటి ఆయతుల్లో ఏకత్వాన్ని ఆధారాల ద్వారా నిరూపించబడింది. ఇప్పుడు ఈ ఆయతుల్లో అల్లాహ్ ప్రవక్తను విశ్వసించాలని ఆదేశించబడుతుంది. అయితే ఎవరు ముహమ్మద్ (స ) ను అల్లాహ్ ప్రవక్తగా విశ్వసించరో, ఇంకా ఖుర్‌ఆన్‌ని దైవ గ్రంథంగా విశ్వసించరో తీర్పు దినంనాడు వారికి వ్యథాభరితమైన శిక్ష పడుతుంది. ప్రాపంచిక మరియు పరలోక శిక్షల నుండి తప్పించుకోవాలనుకుంటే ముహమ్మద్ (స) మరియు, ఖుర్‌ఆన్ ని విశ్వసించండి.

వ్యాఖ్యానం : ఖుర్‌ఆన్‌లోని మొదటి నాలుగు సూరాలు అంటే బఖరా, ఆలెఇమ్రాన్, నిసా, మాయిదహ్ సూరాలు మదీనాలో అవతరించబడ్డాయి. అయితే ఇవి సూరే అన్‌ఆమ్ తరువాత అవతరించబడ్డాయి. సూరే ఆమ్ మక్కాలో మక్కా చివరి కాలంలో ముష్రికుల్లో సందేశ ప్రచారం చివరి దశలో ఉన్న సమయం లో అవతరించబడింది. ''అన్‌ఆమ్'' అంటే జంతువు అని అర్థం.

ఈ సూరాలో జంతువుల హరామ్, హలాల్‌కు సంబంధించిన ఆదేశాలు వివరించబడ్డాయి. అవిశ్వాసుల అజ్ఞానం గురించి దైవ ప్రసన్నత పొందేందుకు జంతువులను విగ్రహాల పేరున విడిచిపెట్టడం గురించి ఇంకా ఇతర మూఢ విశ్వాసాల గురించి పేర్కోనడం జరిగింది. అందువల్లే ఈ సూరా పేరు ''అల్అన్ఆమ్'' అని ఉంచడం జరిగింది. దీని ప్రత్యేకత గురించి ఇబ్నె అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖించారు. సూరే అన్ఆమ్ మక్కాలో రాత్రిపూట ఒకేసారి అవతరించబడింది. అంటే హిజ్రత్‌కి ముందు దాని చుట్టూ డబ్బైవేల దైవ దూతలు స్మరించేవారు. అస్మాబిన్ తెయజీద్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) పై సూరే అన్ఆమ్ అంతా ఒకేసారి అవతరించబడింది. ఆ సమయంలో నేను ఒంటె కళ్ళెం పట్టుకొని ఉన్నాను. దైవవాణి యొక్క ప్రభావం వల్ల ఒంటె ఎముకలు విరిగిపోతాయా అనిపించేది. ఆ సమయంలో ప్రవక్త (స) ప్రయాణంలో ఉన్నారు. సూరే అన్ఆమ్ దైవదూతల స్మరణల మధ్య అవతరించింది. ఆ సమయంలో భూమ్యాకాశాలు దైవ దూతలతో నిండి ఉన్నాయి. అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. సూరేఅన్ఆమ్‌ను అవతరింపజేయటానికి 70 వేల మంది దైవదూతలు వచ్చారు. జాబిర్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. సూరేఅన్ఆమ్ అవతరించినపుడు ప్రవక్త (స) సుబ్‌హానల్లాహ్ అని పఠించి ఇలా ఉపదేశించారు. ఈ సూరాను తీసుకొని వచ్చిన దైవదూతలతో ఆకాశం మూలలన్నీ నిండి ఉండేవి. ఆ సమయంలో ప్రవక్త (స) కూడా ''సుబ్‌హానల్లాహిల్ అజీమ్'' అని స్మరిస్తున్నారు. సహాబాలు మొత్తం సూరే అన్ ఆమ్ ని రాత్రికి రాత్రే వ్రాసుకున్నారు. ఈ సూరాకి రెండు ప్రత్యేకతలున్నాయి. (1) ఒకే సారి సంపూర్ణంగా అవతరించబడింది. (2) దీన్ని 70 వేల దైవదూతలు తీసుకొని వచ్చారు. ఎందుకంటే ఇందులో ఏకత్వం, దైవదౌత్యం దైవన్యాయం మరియు తీర్పుదినం గురించి ఉంది. మరియు తిరస్కారుల మరియు నాస్తికుల మూఢనమ్మకాలను ఖండించడం కూడా జరిగింది. ఈ విధంగా ఇస్లాం ప్రధాన నమ్మకాల యొక్క ప్రాముఖ్యత కూడా విదితమవుతుంది. అవతరణా కాలం తెలుసుకున్న తరువాత చాలా సులువుగా దాని వెనుక ఉన్న పరమార్థాన్ని గ్రహించవచ్చును. ఈ ప్రసంగం చేసినప్పటికి ప్రవక్త (స) ఇస్లాం వైపు సందేశ ప్రచారం చేస్తూ 12 సం. లు గడిచిపోయాయి, ఖురైష్ అత్యాచారాలు భరించలేక దేశం వదలి వెళ్ళి హబష్ దేశంలో నివసిస్తున్నారు. ప్రవక్త (స) సహాయం కొరకు అబూతాలిబ్ లేరు అతని భార్య ఖదీజా కూడా బ్రతికిలేరు. ప్రవక్త (స) ఇంత విచారంలో కూడా సందేశ ప్రచార విధిని నిర్వర్తిస్తూ ఉండేవారు. అతని (స) సందేశ ప్రచారం ప్రభావం వల్ల ప్రజలు ఇస్లాం స్వీకరిస్తుండేవారు. కాని అతని వంశానికి చెందినవాళ్ళు ఎంతమాత్రం వినేవారు కాదు. ఇస్లాం స్వీకరించినవారికి తిడుతుండేవారు. దానికి తోడు శారీరకంగా హింసించేవారు ఈ అంధకారమైన వాతావరణంలో ఒక చిన్న వెలుగు ''యస్‌రిబ్'' వైపు కనబడింది. అక్కడి ఔస్, ఖజ్‌రజ్ తెగలకు చెందిన పెద్దలు వచ్చి ప్రవక్త (స) చేతిపై ఇస్లాం స్వీకరించి ఉన్నారు. ఇంకా అక్కడ ఎలాంటి ఆటంకం లేకుండా ఇస్లాం వ్యాప్తి చెందడం మొదలైంది. కాని ఆ చిన్న ప్రారంభంలో దాగి ఉన్న భవిష్యత్తును ఎవరూ చూడలేకపోయారు. ప్రజల కళ్ళకు ఇస్లాం ఏ దిక్కు లేని ఒక చిన్న సంఘంలా కనబడేది.

దాని వ్యవస్థాపకునికి అతని కొంత మంది కుటుంబ సభ్యుల అండ తప్ప మరేమీ లేదు. దాన్ని స్వీకరించేవారు కొంతమందే, నిస్సహాయులైన వీరు తమ జాతి విశ్వాసాల నమ్మకాలను త్యజించి సమాజం నుండి వేరు చేయబడ్డారు. చెట్టు నుండి ఆకులు రాలినట్లు అల్లాహ్ ఈ సూరాని అల్‌హమ్‌ద్ తో ప్రారంభించాడు. ఎందుకంటే కాఫిరైనా, ముస్లిమైనా వినేవారు స్తోత్రాలన్నీ అల్లాహ్ కొరకే అని తెలుసుకోవాలి. అల్లాహ్‌కు సాటి కల్పించేవారు. ఈ విషయం తెలుసుకోవాలని, అల్లాహ్ తన గురించి వివరిస్తూ అతనే భూమ్యాకాశాలను సృష్టించాడని తెలియపరిచాడు. అందువల్ల అతడే సమస్త స్తోత్రాలకు అర్హుడు.

(1) వ ఆయత్‌లో విగ్రహారాధకులనుద్దేశించబడింది. ఎందుకంటే భూమ్యాకాశాలను సృష్టించినవాడు అల్లాహ్‌యే అని, రాత్రి, పగలు తెస్తాడని మరియు అతనే సూర్యునికి ఉనికి ప్రసాదిస్తాడని వారు నమ్మేవారు. వారిలో ఎవరు కూడా ఇవన్నీ లాత్, హుబుల్, లేదా ఉజ్జా లేదా ఇంకే దేవీ దేవతలు. చేస్తాయని నమ్మేవారు కాదు. అందువల్లే వారినుద్దేశించి ''బుద్ధిహీనులారా మీ అంతట మీరు భూమ్యాకాశాల, రాత్రి పగల సృష్టికర్త అల్లాహ్ అని నమ్ముతున్నప్పుడు ఇతరుల ముందు సాష్టాంగ పడటం, సమర్పించటం, బలి ఇవ్వటం ప్రార్థించటం తమ కష్టాలను విన్నవించుకోవటం దేనికి ? అని వారిని బోధించడం జరిగింది.

ఆయత్ (6) లో దుష్కార్యాల ఫలితంగా మీకు పూర్వం బలవంతులైన జాతులను నాశనం చేసిన మాకు మిమ్మల్ని నాశనం చేయడం కష్టమేమి కాదు. దీని వల్ల తెలిసిందేమిటంటే ఒక జాతి యొక్క ప్రాపంచిక అభివృద్ధిని చూచి అది సాఫల్యం పొందుతుందని భ్రమపడరాదు. ఈ అభివృద్ధిని ఒక పరీక్షగా అల్లాహ్ తన దాసులకు ప్రసాదిస్తాడు. కాని ఆ గడువు పూర్తవగానే ఈ అభివృద్ధి, వనరులు, ధనం, సుఖాలు వారిని అల్లాహ్ శిక్ష నుండి రక్షించలేవు.

---

19-35

(19) వారిని అడుగు ! ఎవరి సాక్ష్యం అందరి సాక్ష్యం కంటే గొప్పది ? ఇలా అను ! నాకూ మీకూ మధ్య అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు. ఈ ఖుర్‌ఆన్ నా వద్దకు వహీ ద్వారా పంపించడం జరిగింది. మిమ్మల్నీ మరియు ఇది చేరిన వారందరినీ నేను హెచ్చరించాలని, అల్లాహ్‌తో పాటు ఇతర ఆరాధ్యులు కూడా ఉన్నారని మీరు సాక్ష్యం ఇస్తారా ? ఇలా అను నేను అలాంటి సాక్ష్యం ఎంత మాత్రం ఇవ్వలేను. ఇంకా ఇలా అను ఆరాధ్యుడు ఆయన ఒక్కడే మీరు చేసే షిర్కు నుండి నేను విసిగి పోయాను. (20) ఎవరికైతే మేము గ్రంథాన్ని ప్రసాదించామో, వారు తమ కుమారులను గుర్తించే విధంగా ఈ విషయాన్ని కూడా గుర్తిస్తారు. కాని తమ్ము తాము నష్టానికి గురిచేసుకున్న వారే దీన్ని విశ్వసించరు. (21) అల్లాహ్‌పై అసత్యాలు పలికేవాడి కంటే లేదా అతని సూచనలను తిరస్కరించేవాడి కంటే పరమ దుర్మార్గుడెవడుంటాడు ? ఇలాంటి దుర్మార్గులు ఎప్పటికీ సాఫల్యం పొందలేరు. (22) మేము వారినందరినీ సమావేశ పరిచే దినమున విగ్రహారాధకులను ఇలా ప్రశ్నిస్తాము. ''మీరు మీ దేవుళ్ళుగా భావించి నిలబెట్టుకున్న ఆ భాగస్వాములందరూ ఎక్కడున్నారు ?

قُلْ اَیُّ شَیْءٍ اَكْبَرُ شَهَادَةً ؕ قُلِ اللّٰهُ ۟ شَهِیْدٌۢ
بَیْنِیْ وَبَیْنَكُمْ ۟ وَاُوْحِیَ اِلَیَّ هٰذَا الْقُرْاٰنُ لِاُنْذِرَكُمْ
بِهٖ وَمَنْۢ بَلَغَ ؕ اَىِٕنَّكُمْ لَتَشْهَدُوْنَ اَنَّ مَعَ اللّٰهِ
اٰلِهَةً اُخْرٰی ؕ قُلْ لَّاۤ اَشْهَدُ ۚ قُلْ اِنَّمَا هُوَ اِلٰهٌ
وَّاحِدٌ وَّاِنَّنِیْ بَرِیْٓءٌ مِّمَّا تُشْرِكُوْنَ ﴿19﴾ اَلَّذِیْنَ اٰتَیْنٰهُمُ
الْكِتٰبَ یَعْرِفُوْنَهٗ كَمَا یَعْرِفُوْنَ اَبْنَآءَهُمْ ۘ اَلَّذِیْنَ
خَسِرُوْۤا اَنْفُسَهُمْ فَهُمْ لَا یُؤْمِنُوْنَ ﴿20﴾ وَمَنْ اَظْلَمُ
مِمَّنِ افْتَرٰی عَلَی اللّٰهِ كَذِبًا اَوْ كَذَّبَ بِاٰیٰتِهٖ ؕ اِنَّهٗ
لَا یُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿21﴾ وَیَوْمَ نَحْشُرُهُمْ جَمِیْعًا ثُمَّ نَقُوْلُ
لِلَّذِیْنَ اَشْرَكُوْۤا اَیْنَ شُرَكَآؤُكُمُ الَّذِیْنَ كُنْتُمْ
تَزْعُمُوْنَ ﴿22﴾ ثُمَّ لَمْ تَكُنْ فِتْنَتُهُمْ اِلَّاۤ اَنْ قَالُوْا وَاللّٰهِ
رَبِّنَا مَا كُنَّا مُشْرِكِیْنَ ﴿23﴾ اُنْظُرْ كَیْفَ كَذَبُوْا عَلٰۤی
اَنْفُسِهِمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا یَفْتَرُوْنَ ﴿24﴾ وَمِنْهُمْ
مَّنْ یَّسْتَمِعُ اِلَیْكَ ۚ وَجَعَلْنَا عَلٰی قُلُوْبِهِمْ اَكِنَّةً اَنْ
یَّفْقَهُوْهُ وَفِیْۤ اٰذَانِهِمْ وَقْرًا ؕ وَاِنْ یَّرَوْا كُلَّ اٰیَةٍ لَّا
یُؤْمِنُوْا بِهَا ؕ حَتّٰۤی اِذَا جَآءُوْكَ یُجَادِلُوْنَكَ یَقُوْلُ

(23) అప్పుడు వారు ''ఓ మా ప్రభూ ! నీ సాక్షి ! మేము విగ్రహారాధకులము కానేకాము అని పలకటం తప్పవారికి మరే దారీ దొరకదు. (24) చూడండి ! వారు తమకు తామే ఏ విధంగా అసత్యాలు కల్పించారో ! వారి భూటకపు దేవుళ్లందరూ మాయమైపోతారు. (25) నీ మాటను ఆసక్తిగా వినేవారు వారిలో కొందరున్నారు. అయితే మేము వారి హృదయాలపై తెరలు వేసి ఉంచాము. అందువల్ల వారు ఏ మాత్రం అర్థం చేసుకోలేరు. మరియు వారి చెవులను మొద్దుబారినట్లు చేసాము. వారు మా సూచనలన్నింటినీ చూసుకున్నా వాటిని విశ్వసించటం అనేది జరుగదు. చివరికి వారు నీ వద్దకు వచ్చినీతో వాదిస్తున్నప్పుడు, వారిలో తిరస్కారులు'' ఇదంతా పూర్వకాలపు గాథలే తప్ప మరేమీ కావు'' అని అంటారు. (26) వారు ప్రజలను ఈ విషయాన్ని విశ్వసించకుండా ఆపుతారు. స్వయంగా వారు కూడా దానికి దూరంగా ఉంటారు. వాస్తవానికి వారు తమ్ము తాము నాశనం చేసుకుంటున్నారు కాని దాన్ని వారు గ్రహించటం లేదు. (27) వారిని నరకం గట్టుపై నిలబెట్టే దృశ్యాన్ని గనుక నీవు చూడగలిగితే ఎంతో బాగుంటుంది. అప్పుడు వారు ఇలా అంటారు. అయ్యో ! మళ్ళీ మేము భూలోకానికి పంపబడి, మా ప్రభువు సూచనలను తిరస్కరించకుండా ఉండి, విశ్వాసులు గా ఉంటే ఎంత బాగుండేది ? (28) వాస్తవానికి వారు అలా అనటానికి కారణం, కేవలం వారు దాచిన సత్యం వారి ముందు బహిర్గతం కావటమే ! ఒక వేళ వారిని తిరిగి పంపినా నిషేధించిన దాన్నంతా మళ్ళీ చేస్తారు. వారసలు అబద్ధం పలికేవారే, (29) వారు ఇలా అంటున్నారు, '' జీవితం అంటే కేవలం ప్రపంచ జీవితమే మరణించిన తరువాత మనం మళ్ళీ లేపబడుట జరుగదు. (30) వారు తమ ప్రభువు ముందు నిలబెట్టబడినప్పుడు నీవు చూస్తే ఎంత బాగుంటుంది ! అప్పుడు వారి ప్రభువు వారిని '' ఇదంతా యదార్థం కాదా ? అని అడుగుతాడు. వారు అవును మా ప్రభూ ! అని అంటారు, అప్పుడు ఆయన

الَّذِينَ كَفَرُوا إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ۝ وَهُمْ
يَنْهَوْنَ عَنْهُ وَيَنْأَوْنَ عَنْهُ ۖ وَإِنْ يُهْلِكُونَ إِلَّا
أَنْفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ۝ وَلَوْ تَرَىٰ إِذْ وُقِفُوا عَلَى
النَّارِ فَقَالُوا يَا لَيْتَنَا نُرَدُّ وَلَا نُكَذِّبَ بِآيَاتِ رَبِّنَا
وَنَكُونَ مِنَ الْمُؤْمِنِينَ ۝ بَلْ بَدَا لَهُمْ مَا كَانُوا
يُخْفُونَ مِنْ قَبْلُ ۖ وَلَوْ رُدُّوا لَعَادُوا لِمَا نُهُوا عَنْهُ وَ
إِنَّهُمْ لَكَاذِبُونَ ۝ وَقَالُوا إِنْ هِيَ إِلَّا حَيَاتُنَا الدُّنْيَا وَمَا
نَحْنُ بِمَبْعُوثِينَ ۝ وَلَوْ تَرَىٰ إِذْ وُقِفُوا عَلَىٰ رَبِّهِمْ ۚ
قَالَ أَلَيْسَ هَٰذَا بِالْحَقِّ ۚ قَالُوا بَلَىٰ وَرَبِّنَا ۚ قَالَ فَذُوقُوا
الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُونَ ۝ قَدْ خَسِرَ الَّذِينَ كَذَّبُوا
بِلِقَاءِ اللَّهِ ۖ حَتَّىٰ إِذَا جَاءَتْهُمُ السَّاعَةُ بَغْتَةً قَالُوا
يَا حَسْرَتَنَا عَلَىٰ مَا فَرَّطْنَا فِيهَا وَهُمْ يَحْمِلُونَ أَوْزَارَهُمْ
عَلَىٰ ظُهُورِهِمْ ۚ أَلَا سَاءَ مَا يَزِرُونَ ۝ وَمَا الْحَيَاةُ
الدُّنْيَا إِلَّا لَعِبٌ وَلَهْوٌ ۖ وَلَلدَّارُ الْآخِرَةُ خَيْرٌ
لِلَّذِينَ يَتَّقُونَ ۗ أَفَلَا تَعْقِلُونَ ۝ قَدْ نَعْلَمُ إِنَّهُ
لَيَحْزُنُكَ الَّذِي يَقُولُونَ ۖ فَإِنَّهُمْ لَا يُكَذِّبُونَكَ وَلَٰكِنَّ
الظَّالِمِينَ بِآيَاتِ اللَّهِ يَجْحَدُونَ ۝ وَلَقَدْ كُذِّبَتْ رُسُلٌ
مِنْ قَبْلِكَ فَصَبَرُوا عَلَىٰ مَا كُذِّبُوا وَأُوذُوا حَتَّىٰ
أَتَاهُمْ نَصْرُنَا ۚ وَلَا مُبَدِّلَ لِكَلِمَاتِ اللَّهِ ۚ وَلَقَدْ جَاءَكَ
مِنْ نَبَإِ الْمُرْسَلِينَ ۝ وَإِنْ كَانَ كَبُرَ عَلَيْكَ
إِعْرَاضُهُمْ فَإِنِ اسْتَطَعْتَ أَنْ تَبْتَغِيَ نَفَقًا فِي الْأَرْضِ
أَوْ سُلَّمًا فِي السَّمَاءِ فَتَأْتِيَهُمْ بِآيَةٍ ۚ وَلَوْ شَاءَ اللَّهُ
لَجَمَعَهُمْ عَلَى الْهُدَىٰ ۚ فَلَا تَكُونَنَّ مِنَ الْجَاهِلِينَ ۝

''సరే మీరు తిరస్కరించిన దానికి ఫలితంగా శిక్షను అనుభవించండి'' అని అంటాడు. (31) అల్లాహ్ తో తమ సమావేశాన్ని అబద్ధంగా పరిగణించే వారు నష్టానికి గురయ్యారు. అకస్మాత్తుగా ఆ సమయం వచ్చినప్పుడు వారే వాపోతారు.'' అయ్యో ! ఈ విషయంలో మేము ఎంత పొరపాటు పడ్డాము ! '' అని వారు తమ పాపాల బరువును తమ వీపుల పై మోస్తూ ఉంటారు. చూడండి ! వారు మోస్తున్న బరువు ఎంత చెడ్డదో ! (32) ప్రాపంచిక జీవితం కేవలం ఒక ఆట, ఒక తమాషా మాత్రమే.దైవభీతిపరులకు పరలోక జీవితమే శ్రేష్టమైనది. మరి మీరు సరిగ్గా ఆలోచించారా ? (33) ఓ ప్రవక్తా ! ప్రజల మాటల వల్ల నీకు బాధ కలుగుతుందని మాకు బాగా తెలుసు, కాని వారు నిన్ను తిరస్కరించటం లేదు. ఈ దుర్మార్గులు తిరస్కరిస్తున్నది. కేవలం అల్లాహ్ ఆయతులనే. (34) నీకు పూర్వం కూడా చాలా మంది ప్రవక్తలు తిరస్కరించబడ్డారు. కాని వారు తిరస్కారానికి, వారు పెట్టే బాధలకు సహనం వహించారు. చివరకు మా సహాయం వారికి రానే వచ్చింది. అల్లాహ్ వాక్యాలను మార్చేశక్తి ఎవరికీ లేదు. పూర్వపు ప్రవక్తలకు సంబంధించిన వార్తలు నీకు అంది ఉన్నాయి. (35) అయినా ఒక వేళ నీకు వారి అయిష్టం భరించటం కష్టంగా ఉంటే నీకు శక్తి ఉంటే భూమిలో ఒక సొరంగాన్ని వెదికి లేదా ఆకాశానికి నిచ్చెన వేసి, వారి వద్దకు ఏదైనా మహిమను తీసుకు వచ్చే ప్రయత్నం చెయ్యి. ఒక వేళ అల్లాహ్ తలచుకుంటే, వారందరినీ సన్మార్గం పై నడిపించే వాడే, కనుక నీవు అవివేకంగా ప్రవర్తించవద్దు.

---

తిరస్కారులు, విగ్రహారాధకులు ముహమ్మద్ (స) ని ఖుర్‌ఆన్‌ని తిరస్కరించారని వెనుకటి ఆయతుల్లో పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ ఒక వెలుగు అని, వెలుతురని, విశ్వాసులు దాన్నుండి లాభం పొందుతున్నారని, ఆ వెలుగులో సత్యం, అసత్యం, ఏకత్వం, సాటి కల్పించటం, మంచి, చెడు స్పష్టంగా కనబడుతున్నాయని, విశ్వాసులు తౌహీద్‌ని అనుసరించారని షిర్క్‌కి దూరంగా ఉన్నారని పేర్కొనడం జరిగింది. ఇంకా అవిశ్వాసులు శవం లాంటి వారని ఎలాగైతే శవం వెలుగులో కూడా చూడలేదో, సత్యా సత్యాలను గ్రహించలేదో అదే విధంగా అవిశ్వాసులు మరియు తిరస్కారులు కళ్ళు ఉండి కూడా సత్యాన్ని చూడలేరని, చెవులు ఉండి కూడా సత్యాన్ని వినలేరని పేర్కొనడం జరిగింది.

**వ్యాఖ్యానం :**– 20 వ ఆయత్‌లో యూదులు ప్రవక్తను తమ కుమారులను గుర్తుపట్టే విధంగా గుర్తుపట్టేవారని, అతని గుణాలు వారి గ్రంథాల్లో పేర్కొనబడిన ఉన్నాయని, మరియు వారు ఆ గుణాలు గల ప్రవక్త కోసం ఎదురు చూసేవారని, అందువల్ల వారిలో ఎవరు విశ్వసించకపోయినా వారే నష్టపోయేవారని ఎందుకంటే వారు తెలుసుకున్న తర్వాత కూడా తిరస్కరిస్తున్నారని పేర్కొనబడింది.

21వ ఆయత్‌లో ఏ విధంగా అల్లాహ్ పై అసత్యాలు పలికేవాడు పరమ దుర్మార్గుడో అదే విధంగా అల్లాహ్ సూచనలను, ఆయన ప్రవక్తను తిరస్కరించినవాడు కూడా పరమ దుర్మార్గుడు తన్ను తాను దైవ ప్రవక్తగా ప్రచారం చేయటానికి ఇంత పెద్ద శిక్ష విధించి నా ప్రతి శతాబ్దంలో చాలా మంది మేము దైవ ప్రవక్తలమని అబద్ధాలు పలికారు. దీని ద్వారా ప్రవక్త (స) పలికిన భవిష్యవాణి పూర్తయ్యింది. అంటే 30 మంది మేము దైవ ప్రవక్తలమని వాదిస్తారు'' వెనుకటి శతాబ్దంలో కూడా ఖాదియాన్‌కి చెందిన ఒక వ్యక్తి నేను దైవ ప్రవక్తనని దావా చేసాడు. కొందరు అతన్ని ప్రవక్తగా, మరికొందరు మసీహ్ గా అంటే కొంత మంది మాత్రమే అతన్ని ప్రవక్తగా విశ్వసిస్తున్నారు. ఏదో కొంత మంది ఒక అసత్యవాదిని నమ్మినంత మాత్రాన అది సత్యంగా పరిగణించదు ధృవీకరణ

కు ఖుర్ఆన్ మరియు హదీసుల యొక్క స్పష్టమైన ఆధారాలు తప్పనిసరి ఈ విషయం లో వాదించిన వారందరూ అసఫలతనే చవి చూచారు. చివరికి పాకిస్తాన్ అసెంబ్లీలో మిర్జానాసిర్ అహ్మద్ ఖాదియానీ తన దైవ దౌత్యాన్ని బలపరచడానికి ఆధారాలు సమర్పించలేకపోయారు. ఈ విధంగా ఖాదీయానీలను ముస్లిమేతరులుగా పరిగణించడం జరిగింది. అంటే అల్లాహ్‌పై అబద్ధాన్ని ఆపాదించేవాడు, సత్యాన్ని తిరస్కరించేవాడు ఇద్దరూ పరమ దుర్మార్గులే. వీరు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు. (అహసనుల్ బయాన్)

28,29 ఆయతులలో అల్లాహ్ తఆలా పరలోకాన్ని చూచిన తరువాత మళ్ళీ ఇహలోకంలో రావాలని కోరే అవిశ్వాసుల గురించి పేర్కొనడం జరిగింది. ఈ కోరిక విశ్వసించడానికి ఉండదు. కేవలం దైవ శిక్ష నుండి తప్పించుకోవటానికే ఉంటుంది. తీర్పు దినం నాడు దైవ శిక్ష వాళ్ళ ముందుంటుంది. వాళ్ళు తమ కళ్ళతో దాన్ని చూసుకుంటారు. ఒకవేళ వారి కోరిక ప్రకారం వారిని ఇహలోకంలోకి పంపించినా మొదట చేసిన వాటినే మళ్ళీ చేస్తారు. ప్రాపంచిక జీవితంలో పరలోకాన్ని తిరస్కరించేవాడే దైవ తిరస్కారానికి గురవుతాడు. మానవుని మనసులో పరలోక విశ్వాసం నమ్మకం నాటుకుంటే వెంటనే తిరస్కారం, సాటి కల్పించటం నుండి దూరంగా ఉంటాడు. అంటే పరలోక జీవితం చూచిన తరువాత పరలోక జీవితం సత్యమని నమ్ముతారు కాని అక్కడ విశ్వసించడం వల్ల ఎటువంటి లాభమూ చేకూరదు తిరస్కారానికి బదులు శిక్షను అనుభవించవలసిందే.

**33-35 ఆయతుల వ్యాఖ్యానం**

ప్రవక్త (స) ని సత్య తిరస్కారులు ధిక్కరించడం వల్ల అతనికి చాలా బాధ కలిగింది. ఆ బాధను దూరం చేయటానికి ప్రవక్త (స) ని అల్లాహ్ ఇలా ఓదార్చుతున్నాడు. '' ఓ ప్రవక్తా వారు నిన్ను తిరస్కరించుటలేదు అసలు వారు దైవా దేశాలను తిరస్కరిస్తున్నారు. ఇది కూడా ఒక దుర్మార్గమే. తిర్మిజిలో ఇలా ఒక ఉల్లేఖన ఉంది. '' అబూజహల్ ఒకసారి ప్రవక్త (స) తో ''ఓ ముహమ్మద్ (స) మేము మిమ్మల్ని కాదు. మీరు తెచ్చిన ఈ వాక్యాలను తిరస్కరిస్తున్నాము. దానిపై ఈ ఆయత్ అవతరించింది. ఈ ఉల్లేఖన బలహీనమైనది. కాని ఇంకో రివాయత్ దీన్ని ధృవీకరిస్తుంది. మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స) ని ''అమీన్'' అని పిలిచేవారు. కాని విశ్వసించేవారు కారు.

ఈనాడు కూడా చాలా మంది ప్రవక్త (స) గురించి గొప్పగా చెప్పుకుంటారు. కాని విధేయత సమయం వస్తే ఇమామ్ యొక్క విధానాన్ని ప్రాధాన్యతనిస్తారు. ఇలాంటివారు మేము ఏ విధానాన్ని అనుసరిస్తున్నాం అని ఆలోచించుకోవాలి. అల్లాహ్ ప్రవక్త (స) ని ఓదార్చుతూ మీ కంటే ముందు ప్రవక్తలను కూడా అవిశ్వాసులు తిరస్కరించారు. మీరు కూడా వారి వలే సహనం వహించండి. తప్పకుండా అల్లాహ్ వద్ద నుండి సహాయం వస్తుంది. ఇంకా అల్లాహ్ వాగ్దాన భంగం చేయడు. అతని వాగ్దానం '' మీరు అవిశ్వాసులపై ఆధిక్యం పొందుతారు'' అనేది తప్పకుండా పూర్తవుతుంది. అయితే అలాగే జరిగింది. దీని వల్ల తెలిసిందేమిటంటే ప్రారంభంలో ప్రవక్తలను వారి జాతులు తిరస్కరించాయి. కాని చివరికి అల్లాహ్ సహాయం రానే వచ్చింది. వారికి విజయం ప్రాప్తించింది. అవిశ్వాసుల తిరస్కారం వల్ల కలుగుతున్న విచారాన్ని గురించి అల్లాహ్ ఇది దైవ సంకల్పం అని, జాతకంలో ఇది ఉందని, అల్లాహ్ ఆజ్ఞ లేకుండా ఎవరూ ఇస్లాం స్వీకరించలేరని, చివరికి మీరు సొరంగంలోనికి వెళ్ళి లేదా ఆకాశం పైకి ఎక్కి ఎలాంటి మహిమ తెచ్చినా కూడా వారు ఇస్లాం స్వీకరించరని అల్లాహ్ ఓదార్చుతున్నాడు.

36-58

(36) శ్రద్ధగా వినేవారు మాత్రమే స్వీకరిస్తారు. ఇక మృతుల విషయం అల్లాహ్‌వారిని సజీవంగా లేపుతాడు. తరువాత తిరిగి తీసుకునిరాబడతారు. (37) ఈ ప్రవక్తపై అతని ప్రభువు తరపు నుండి ఏదైనా సూచన ఎందుకు అవతరింపబడలేదు '' ? అని వారంటారు. ఇలా అను '' అల్లాహ్ సూచనను అవతరింపజేసే సంపూర్ణ శక్తి గలవాడు. '' కాని వారిలో చాలా మంది అజ్ఞానంలో పడి ఉన్నారు. (38) భూమి పై సంచరించే ఏ జంతువునైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి, ఇవన్నీ మీ వంటి జీవులే. వాటి విధి వ్రాసి ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా ఉంచలేదు. ఇవన్నీ వారి ప్రభువు వద్ద సమావేశపర్చబడేవే. (39) మా సూచనలను తిరస్కరించినవారు చెవిటివారు, మూగవారు, అంధకారంలో పడి ఉన్నారు. అల్లాహ్ తాను కోరిన వారిని మార్గభ్రష్టులుగా చేస్తాడు. తాను కోరిన వారిని రుజుమార్గగాములుగా చేస్తాడు. (40) వారితో ఇలా అను '' ఆలోచించి మరీ చెప్పండి ఒక వేళ అల్లాహ్ తరపు నుండి మీపై ఏదైనా ఆపద / లేదా ప్రళయం సంభవిస్తే మీరు అల్లాహ్‌ను తప్ప ఎవర్నయినా పిలుస్తారా ? మీరు సత్యవంతులే అయితే చెప్పండి. (41) అప్పుడు మీరు అల్లాహ్‌నే పిలుస్తారు. ఆయన గనుక తలచుకుంటే ఆ ఆపదను మీ పై నుండి తొలగిస్తాడు. అలాంటి సమయంలో మీరు నిలబెట్టిన దైవానికి భాగస్వాములను మీరు మరచిపోతారు. (42) మీకు పూర్వంఅనేక జాతుల వద్దకు మేము ప్రవక్తలను పంపాము. ఆ జాతులను మేము కష్టనష్టాలకు గురి చేసాము. వారు మాకు వినయం గా ప్రార్థించాలని. (43) మా వద్ద నుండి వారి పైకి ఆపద వచ్చినపుడు వారు వినమ్రులు ఎందుకు కాలేదు. అయితే వారి హృదయాలు చాలా కఠినంగా తయారయ్యాయి. షైతాను వారి దుష్కార్యాలను అలంకరించి వారికి చూపాడు.

إِنَّمَا يَسْتَجِيبُ الَّذِينَ يَسْمَعُونَ ۘ وَالْمَوْتَىٰ يَبْعَثُهُمُ
اللَّهُ ثُمَّ إِلَيْهِ يُرْجَعُونَ ﴿٣٦﴾ وَقَالُوا لَوْلَا نُزِّلَ عَلَيْهِ آيَةٌ
مِّن رَّبِّهِ ۚ قُلْ إِنَّ اللَّهَ قَادِرٌ عَلَىٰ أَن يُنَزِّلَ آيَةً
وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٣٧﴾ وَمَا مِن دَابَّةٍ فِي الْأَرْضِ
وَلَا طَائِرٍ يَطِيرُ بِجَنَاحَيْهِ إِلَّا أُمَمٌ أَمْثَالُكُم ۚ مَّا فَرَّطْنَا
فِي الْكِتَابِ مِن شَيْءٍ ۚ ثُمَّ إِلَىٰ رَبِّهِمْ يُحْشَرُونَ ﴿٣٨﴾ وَالَّذِينَ
كَذَّبُوا بِآيَاتِنَا صُمٌّ وَبُكْمٌ فِي الظُّلُمَاتِ ۗ مَن يَشَإِ اللَّهُ
يُضْلِلْهُ وَمَن يَشَأْ يَجْعَلْهُ عَلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿٣٩﴾
قُلْ أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللَّهِ أَوْ أَتَتْكُمُ السَّاعَةُ
أَغَيْرَ اللَّهِ تَدْعُونَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٤٠﴾ بَلْ إِيَّاهُ
تَدْعُونَ فَيَكْشِفُ مَا تَدْعُونَ إِلَيْهِ إِن شَاءَ وَ
تَنسَوْنَ مَا تُشْرِكُونَ ﴿٤١﴾ وَلَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ
مِّن قَبْلِكَ فَأَخَذْنَاهُم بِالْبَأْسَاءِ وَالضَّرَّاءِ لَعَلَّهُمْ
يَتَضَرَّعُونَ ﴿٤٢﴾ فَلَوْلَا إِذْ جَاءَهُم بَأْسُنَا تَضَرَّعُوا
وَلَٰكِن قَسَتْ قُلُوبُهُمْ وَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ مَا كَانُوا
يَعْمَلُونَ ﴿٤٣﴾ فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ فَتَحْنَا عَلَيْهِمْ
أَبْوَابَ كُلِّ شَيْءٍ حَتَّىٰ إِذَا فَرِحُوا بِمَا أُوتُوا أَخَذْنَاهُم
بَغْتَةً فَإِذَا هُم مُّبْلِسُونَ ﴿٤٤﴾ فَقُطِعَ دَابِرُ الْقَوْمِ
الَّذِينَ ظَلَمُوا ۚ وَالْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٤٥﴾ قُلْ
أَرَأَيْتُمْ إِنْ أَخَذَ اللَّهُ سَمْعَكُمْ وَأَبْصَارَكُمْ وَخَتَمَ
عَلَىٰ قُلُوبِكُم مَّنْ إِلَٰهٌ غَيْرُ اللَّهِ يَأْتِيكُم بِهِ ۗ انظُرْ

(44) వారు తమకు వినిపించబడిన బోధనల్ని విస్మరించినపుడు, మేము వారి కొరకు సకల భోగభాగ్యాల ద్వారాలను తెరిచాము. చివరకు వారు తమకు ప్రసాదించబడిన దానిలో నిమగ్నులై ఉండగా అకస్మాత్తుగా మేము వారిని పట్టుకున్నాము. అప్పుడు వారు ప్రతి విషయం నుండి నిరాశ చెందారు. (45) ఈ విధంగా దుర్మార్గులను సమూలంగా నిర్మూలించటం జరిగింది. స్తోత్రం కేవలం సకల లోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే. (46) ఓ ప్రవక్తా ! ఇలా అను ''ఆలోచించారా, అల్లాహ్ మిమ్మల్ని అంధులుగా చేసివేస్తే మిమ్మల్ని చెవిటి వారుగా చేసివేస్తే, మీ హృదయాలను మూసివేస్తే మళ్ళీ మీకు వాటిని ఇవ్వగల మరొక దేవుడెవరైనా ఉన్నారా ? చూడు ! ఎలా మేము మాటి మాటికి మా సూచనలను తెలుపుతున్నామో కాని వారు మొహం తిప్పుకుంటున్నారు. (47) ఇలా అను ''ఆలోచించండి ! అల్లాహ్ తరపు నుండ అకస్మాత్తుగా లేదా బహిరంగంగా మీ పై శిక్ష అవతరిస్తే, అప్పుడు దుర్మార్గులు తప్ప వేరెవరైనా నాశనమవుతారా ? (48) మేము ప్రవక్తలను శుభవార్తలు ఇచ్చేవారుగా, భయపెట్టేవారుగా పంపాము. అయితే ఎవరు వారి మాట విని తమ్ముతాము సంస్కరించుకునే వారికి భయం కాని విచారం కానీ కలుగదు. (49) కాని మావాక్యాలను తిరస్కరించేవారికి వారి దుష్కార్యాల ఫలితంగా తప్పకుండా శిక్ష విధించబడుతుంది. (50) ఓ ప్రవక్తా ! వారితో ఇలా అను. ''నా వద్ద అల్లాహ్ నిధులు ఉన్నాయని గానీ, నాకు అగోచర జ్ఞానం ఉందని గానీ, నేను మీతో చెప్పటం లేదు. ఇంకా నేను దైవ దూతనని కూడా మీతో అనడం లేదు. కేవలం నేను నాపై అవతరించబడే ''వహీ'' ని మాత్రమే అనుసరిస్తున్నాను'' వారిని అడుగు. ''గ్రుడ్డివాడు కళ్ళుగలవాడు ఇద్దరూ సమానులా ? మరి మీరెందుకు ఆలోచించరు ? (51) ఓ ప్రవక్తా ! ఆయన తప్ప తమకు సహాయం చేసేవాడు గానీ, తమ కొరకు సిఫారసు చేసేవాడుగానీ లేనటువంటి తమ ప్రభువు

كَيْفَ نُصَرِّفُ الْآيَاتِ ثُمَّ هُمْ يَصْدِفُونَ ۝ قُلْ
أَرَأَيْتَكُمْ إِنْ أَتَاكُمْ عَذَابُ اللَّهِ بَغْتَةً أَوْ جَهْرَةً
هَلْ يُهْلَكُ إِلَّا الْقَوْمُ الظَّالِمُونَ ۝ وَمَا نُرْسِلُ
الْمُرْسَلِينَ إِلَّا مُبَشِّرِينَ وَمُنْذِرِينَ ۚ فَمَنْ آمَنَ
وَأَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ۝
وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا يَمَسُّهُمُ الْعَذَابُ بِمَا كَانُوا
يَفْسُقُونَ ۝ قُلْ لَا أَقُولُ لَكُمْ عِنْدِي خَزَائِنُ اللَّهِ
وَلَا أَعْلَمُ الْغَيْبَ وَلَا أَقُولُ لَكُمْ إِنِّي مَلَكٌ ۖ إِنْ
أَتَّبِعُ إِلَّا مَا يُوحَىٰ إِلَيَّ ۚ قُلْ هَلْ يَسْتَوِي الْأَعْمَىٰ
وَالْبَصِيرُ ۚ أَفَلَا تَتَفَكَّرُونَ ۝ وَأَنْذِرْ بِهِ الَّذِينَ
يَخَافُونَ أَنْ يُحْشَرُوا إِلَىٰ رَبِّهِمْ لَيْسَ لَهُمْ مِنْ
دُونِهِ وَلِيٌّ وَلَا شَفِيعٌ لَعَلَّهُمْ يَتَّقُونَ ۝ وَلَا
تَطْرُدِ الَّذِينَ يَدْعُونَ رَبَّهُمْ بِالْغَدَاةِ وَالْعَشِيِّ
يُرِيدُونَ وَجْهَهُ ۖ مَا عَلَيْكَ مِنْ حِسَابِهِمْ مِنْ
شَيْءٍ وَمَا مِنْ حِسَابِكَ عَلَيْهِمْ مِنْ شَيْءٍ فَتَطْرُدَهُمْ
فَتَكُونَ مِنَ الظَّالِمِينَ ۝ وَكَذَٰلِكَ فَتَنَّا بَعْضَهُمْ
بِبَعْضٍ لِيَقُولُوا أَهَٰؤُلَاءِ مَنَّ اللَّهُ عَلَيْهِمْ مِنْ
بَيْنِنَا ۗ أَلَيْسَ اللَّهُ بِأَعْلَمَ بِالشَّاكِرِينَ ۝ وَإِذَا جَاءَكَ
الَّذِينَ يُؤْمِنُونَ بِآيَاتِنَا فَقُلْ سَلَامٌ عَلَيْكُمْ ۖ كَتَبَ
رَبُّكُمْ عَلَىٰ نَفْسِهِ الرَّحْمَةَ ۖ أَنَّهُ مَنْ عَمِلَ مِنْكُمْ

سُوْٓءًۢا بِجَهَالَةٍ ثُمَّ تَابَ مِنۢ بَعْدِهٖ وَاَصْلَحَ فَاَنَّهٗ
غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۵۴﴾ وَكَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ وَلِتَسْتَبِيْنَ
سَبِيْلُ الْمُجْرِمِيْنَ ﴿۵۵﴾ قُلْ اِنِّيْ نُهِيْتُ اَنْ اَعْبُدَ الَّذِيْنَ
تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ؕ قُلْ لَّاۤ اَتَّبِعُ اَهْوَآءَكُمْ ۙ
قَدْ ضَلَلْتُ اِذًا وَّمَاۤ اَنَا مِنَ الْمُهْتَدِيْنَ ﴿۵۶﴾ قُلْ
اِنِّيْ عَلٰى بَيِّنَةٍ مِّنْ رَّبِّيْ وَكَذَّبْتُمْ بِهٖ ؕ مَا عِنْدِيْ
مَا تَسْتَعْجِلُوْنَ بِهٖ ؕ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ يَقُصُّ الْحَقَّ
وَهُوَ خَيْرُ الْفٰصِلِيْنَ ﴿۵۷﴾ قُلْ لَّوْ اَنَّ عِنْدِيْ مَا
تَسْتَعْجِلُوْنَ بِهٖ لَقُضِيَ الْاَمْرُ بَيْنِيْ وَبَيْنَكُمْ ؕ
وَاللّٰهُ اَعْلَمُ بِالظّٰلِمِيْنَ ﴿۵۸﴾

ముందు సమావేశపర్చబడుదురని భయపడేవారికి, వారు దైవభీతి గలవారుగా మారేందుకు నీవుదీని ద్వారా బోధించు. (52) రాత్రింబవళ్ళు తమ ప్రభువును ఆయన ప్రసన్నతను పొందే ప్రయత్నంలో వేడుకునే వారిని నీవు దూరంగా తొలగిపొమ్మనకు. వారికి సంబంధించిన ఏ విషయాన్ని గురించి నీ పై భారం లేదు. నీకు సంబంధించిన ఏ విషయాన్ని గురించీ వారి పై భారం లేదు. దీని తరువాత కూడా నీవు వారిని దూరంగా గెంటివేస్తే దుర్మార్గులలో చేరిపోతావు. (53) మేము ఈ విధంగా వారిలోని కొందరిని కొందరి ద్వారా పరీక్షకు గురి చేసాము. వారు వీరిని చూసి'' మాలో అల్లాహ్ దయను పొందిన వారు వీరేనా ? అని అనేందుకు అవును ! అల్లాహ్, కృతజ్ఞతలు చూపే వారిని చాలా బాగా ఎరుగును. (54) మా వాక్యాలను విశ్వసించేవారు నీ వద్దకు వచ్చినపుడు వారితో ఇలా పలుకు !'' మీ పై శాంతి కురియు గాక ! మీ ప్రభువు తనపై దయను విధించుకున్నాడు. ఒక వేళ మీలో ఎవరైనా అజ్ఞానం వల్ల ఏదైనా తప్పు చేసి, తరువాత పశ్చాత్తాపపడి సరిదిద్దుకుంటే ఆయన అతన్ని క్షమిస్తాడు, ఉదారంగా వ్యవహరిస్తాడు. (55) ఈ విధంగా మేము మా సూచనలను స్పష్టంగా వివరిస్తాము. పాపాత్ముల మార్గం పూర్తిగా విపులం కావాలని. (56) ఓ ప్రవక్తా ! ఇలా అను అల్లాహ్‌ను తప్ప మీరు వేడుకునే ఇతరులకు దాస్యం చేయటం నా పై నిషేధించబడింది. ఇలా అను నేను మీ కోరికలను అనుసరించను. అలా చేస్తే నేను మార్గభ్రష్టుడనయిపోతాను. సన్మార్గం నుండి తప్పిపోతాను. (57)ఇలా అను నా ప్రభువు వద్ద నుండి వచ్చిన స్పష్టమైన ప్రమాణం పై నేను స్థిరంగా ఉన్నాను. మీరు దాన్ని తిరస్కరించారు. మీరు తొందరపెడుతున్న విషయం మాత్రం నా అధీనంలో లేదు. సంపూర్ణ అధికారం కేవలం అల్లాహ్‌కే ఉంది. ఆయనే సత్యాన్ని ప్రకటిస్తాడు. ఆయనే ఉత్తమ తీర్పు ఇచ్చేవాడు. (58) ఇలా అను మీరు తొందర పెట్టే విషయం నా ఆధీనంలోనే గనుక ఉన్నట్లయితే, నాకూ మీకూ మధ్య ఎప్పుడో తీర్పు జరిగి ఉండేది. అయితే దుర్మార్గుల గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.

---

వెనుకటి ఆయతుల్లో విగ్రహారాధకులు, తిరస్కారులు ప్రవక్త (స) ని, ఖుర్ఆన్‌ని తిరస్కరించారని పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో దానికి కారణం కూడా తెలుపబడింది. ఎందుకంటే తిరస్కారులు, విగ్రహారాధకులు శవాల్లాంటివారని ఎలాగైతే ఒక శవం ఎలాంటి వెలుగులో కూడా చూడలేదో అదే విధంగా వీరు కూడా చూడలేరు.

ఖుర్ఆన్ రుజుమార్గ దీపం మరియు కాంతిలాంటిది. కాని వీరు ఖుర్ఆన్ వెలుగు నుండి లాభం పొందడం లేదు. ఇదే విధంగా ప్రవక్త (స) జీవితం కూడా ఒక ఆదర్శమైన జీవితం ప్రవక్త (స) జీవితమంతా వారి ముందే గడిచింది. ఏనాడూ మోసం, అబద్ధం, లాంటి ఏ విషయమూ అతని జీవితంలో లేదు. అతన్ని అందరూ ''సత్యవంతుడు'' సత్యసంధుడు అని పిలిచేవారు. ఇంత జరిగినా వీళ్ళు ప్రవక్త (స) ని తిరస్కరించారు. ఖుర్ఆన్ మరియు ప్రవక్త (స) రుజు మార్గదీపంగా మరియు మానవ జీవితానికి వెలుగు దీపంగా ఉండేవి. వీరు శవాల్లా

ఉన్నారు. అందువల్లే వీటి నుండి లాభం పొందలేకపోయారు. విశ్వాసులు మరియు ముస్లిములు ప్రాణంతో ఉన్నారు. అందువల్లే వారు ఖుర్ఆన్ మరియు ప్రవక్త (స) బోధనల వెలుగులో సత్యాసత్యాల తేడా గ్రహించారు. వెంటనే ఖుర్ఆన్ని ప్రవక్త (స) ని విశ్వసించారు.

<u>వ్యాఖ్యానం :</u> 24 నుండి 54 వరకు అల్లాహ్ తఆలా తన శిక్ష గురించి వివరణ ఇచ్చాడు. ఏ జాతి దైవ తిరస్కారానికి గురవుతుందో దాని పై ముందు చిన్న చిన్న శిక్షలు అంటే కరువు, ఆకలి లేదా రోగానికి గురి చేయడం జరుగుతుంది. ఇవి కేవలం హెచ్చరికలుగా వస్తాయి. వారు దాన్ని గ్రహించి అల్లాహ్ మార్గం వైపు వస్తే శిక్షను వారి నుండి ఎత్తివేసి వారిపై కరుణా కటాక్షాలు కురిపిస్తాడు. లేదా ఇంకో రకం శిక్షను పంపిస్తాడు. అంటే ధన సంపదలు భోగవిలాసాలు అందులో వాళ్ళు మునిగి ఉంటారు. అల్లాహ్ను మరచిపోతారు. ఇంకా సమాజం అభివృద్ధి చెందుతుందని భావిస్తారు. వారి పాపాలు, ధిక్కారణ హద్దు మీరి పోతాయి. అప్పుడు అకస్మాత్తుగా అల్లాహ్ కఠినమైన శిక్ష వారిని ఆవరిస్తుంది. వారిని సర్వ నాశనం చేసి వేస్తుంది.

<u>50వ ఆయత్</u>

కొందరు అమాయకులు దైవ భక్తులు సామాన్య మానవుల నుండి వేరుగా ఉండాలని, వారు సైగ చేస్తే కొండ బంగారం అయిపోవాలని, వారు ఆజ్ఞాపిస్తే భూమిలో నిధి నిక్షేపాలు రావాలని, వారు ప్రజల పరిస్థితులు తెలిసి ఉండాలనీ, పోయిన వస్తువుల గురించి తెలిసి ఉండాలని, రోగి గురించి గర్భంలో ఉన్న బిడ్డ గురించి అంటే సామాన్య మానవ లోపాలు అతనిలో ఉండకూడదని భావిస్తారు. అమాయకులు ఆకలిదప్పికలు ఉన్నవారిని నిద్రపోయేవారిని, భార్యాబిడ్డలు ఉన్నవారిని, వ్యాపారం చేసే వారిని దైవభక్తులుగా భావించరు.
ప్రవక్త (స) పట్ల కూడా ఇలాంటి భావాలే ఉండేవి. దైవదౌత్యం గురించి విన్నప్పటి నుంచి దాని ధృవీకరణకు అగోచర విషయాల గురించి ప్రశ్నించేవారు. అసాధ్యమైన విషయాల గురించి ప్రశ్నించేవారు. ఈ ప్రవక్త వింతగా ఉన్నాడు తింటాడు. త్రాగుతాడు, ఇతనికి భార్యాబిడ్డలున్నారు. బజారులో నడుస్తాడు. అని ఆశ్చర్యపోయేవారు. వీటి గురించి ఈ ఆయతుల్లో సమాధానం ఇవ్వబడింది.

<u>52 వ వాక్యం వ్యాఖ్యానం : -</u>

అంటే నిరాధారులైన పేద ముస్లిములు భక్తి శ్రద్ధలతో తమ ప్రభువును వేడుకుంటూ ఉంటారు. ఆయన్ని ఆరాధిస్తారు. తమరు ముష్రికుల యొక్క ఈ కోరిక ''ఓ ముహమ్మద్ మీ వద్ద పేదల, బిచ్చగాళ్ళ సమూహమే ఉంటుంది. కొంచెం వారిని దూరంగా ఉంచండి. మేము కూడా మీతో కలిసి కూర్చుంటాము. అని అన్నప్పుడు అల్లాహ్ ప్రవక్తను ఇలా ఆజ్ఞాపించాడు.'' ఆ పేద వారిని దూరం చేయకండి. ఎందుకంటే వారి విషయంతో మీకు సంబంధం లేదు. మీ విషయంతో వారికి సంబంధం లేదు. ఒక వేళ మీరు అలా చేస్తే అత్యాచారం చేసినట్లే. అది మీకు తగని పని మీ ఉద్దేశం జాతిని వివరించడం, బోధించటం, పేదలను, బలహీనులను చిన్నచూపు చూడటం లేదా వారి సహవాసాన్ని ఇష్టపడకపోవటం లేదా వారికి దూరంగా ఉండటం ఇవన్నీ బుద్ధిహీనుల పనులు. విశ్వాసులు ఇలా చెయ్యరు. విశ్వాసులు విశ్వాసులను ప్రేమిస్తారు. వారు బీదవారైనా, బలహీనమైనవారైనా సరే.

**53-54 ల యొక్క వ్యాఖ్యానం :**

ఇస్లాం ప్రారంభ సమయంలో పేదవారు, బానిసల వంటి వారే ఇస్లాం స్వీకరించారు. అందువల్లే ఈ విషయం ధనవంతులకు, నాయకులకు, తిరస్కారులకు వింతగా అనిపించింది. ఇంకా వారు పేదల పట్ల ఎగతాళి చేసేవారు. వారిలో నుండి తమ ఇష్టం వచ్చిన వారిని కఠిన బాధలకు గురి చేసేవారు. ఇంకా ''అల్లాహ్ కరుణ చూపినది వీరినేనా'' అని అపహాస్యం చేసేవారు. అసలు వీరి ఆలోచన ఏమిటంటే ఇస్లామ్ మరియు ఈమాన్ ఒక వేళ అల్లాహ్ కరుణే అయితే అందరికన్నా ముందు మమ్మల్ని కరుణించేవాడు. ఇంకోచోట ఇలా ఉపదేశించాడు.

---------------- لو كان خيرا ماسبقونا اليه ، احقاف آيت ١١ ----------------

ఒక వేళ ఇది మంచి విషయమే అయితే మా కన్నా ముందు ఇంకొకరు స్వీకరించేవారు కారు. అంటే పేదవాళ్ళ కన్నా, బలహీనుల కన్నా ముందు మేము విశ్వసిస్తాము. అంటే అల్లాహ్ బాహ్యరూపాన్ని చూడడు. మనసులో ఉన్న సంకల్పాన్ని చూస్తాడు. దాని ఆధారంగా అతను అతని కృతజ్ఞతలు తెలిపే దాసులెవరో గుర్తిస్తాడు. అల్లాహ్ ఎవరిలో కృతజ్ఞతా భావం చూసాడో వారికి విశ్వాస భాగ్యం ప్రసాదించాడు. హదీసులో ఈ విధంగా ఉంది.'' అల్లాహ్ తఆలా మీ ముఖాల వైపు మీ రూపురేఖల వైపు చూడడు. అతను మీ మనసులు మరియు మీరు చేసే కార్యాల వైపు చూస్తాడు. (ముస్లిమ్ కితాబుల్‌బిర్)

**57-వ ఆయత్**

అల్లాహ్ తన ప్రవక్తను ఇలా ఆదేశించాడు. ''ఓ ప్రవక్తా ! ఇలా పలకండి. అల్లాహ్‌ను వదలి మీరు ఎవరిని ప్రార్థిస్తున్నారో నేను వారిని ప్రార్థించను. ఈ విషయంలో వారి ఆశ నిరాశగా మార్చేందుకు ఆదేశమివ్వబడింది. ఇలా అను'' నేను మీ మనో కాంక్షలననుసరించి విగ్రహారాధన చేయలేను. ఇంకా పేద, బలహీనమైన ముస్లిములను తరిమి వేయలేను. ఈ వాక్యంలో ముష్రికుల మార్గభ్రష్టత్వానికి అసలు కారణం మనోకాంక్షలను అనుసరించటమే అని వాళ్ళు అనుసరిస్తున్న మార్గం రుజు మార్గం కాదని, మనోకాంక్షల దాస్యం అని పేర్కొన్నారు. సత్యాన్ని కోరేవారు. తాత ముత్తాల మార్గాన్ని వదలి సత్యమైన ఆధారంగా తెలిసిన దాని పై అమలు చేయాలి. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

---

**59-73**

وَعِنْدَهٗ مَفَاتِحُ الْغَيْبِ لَا
يَعْلَمُهَآ اِلَّا هُوَ ؕ وَيَعْلَمُ مَا فِى الْبَرِّ وَالْبَحْرِ ؕ
وَمَا تَسْقُطُ مِنْ وَّرَقَةٍ اِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِىْ
ظُلُمٰتِ الْاَرْضِ وَلَا رَطْبٍ وَّلَا يَابِسٍ اِلَّا فِىْ
كِتٰبٍ مُّبِيْنٍ ۝ وَهُوَ الَّذِىْ يَتَوَفّٰىكُمْ بِالَّيْلِ وَ
يَعْلَمُ مَا جَرَحْتُمْ بِالنَّهَارِ ثُمَّ يَبْعَثُكُمْ فِيْهِ
لِيُقْضٰٓى اَجَلٌ مُّسَمًّى ۚ ثُمَّ اِلَيْهِ مَرْجِعُكُمْ ثُمَّ
يُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝

(59) అగోచరాల తాళం చెవులు ఆయన వద్దనే ఉన్నాయి. వాటిని ఆయన తప్ప ఎవరూ ఎరుగరు. భూమిలోనూ, సముద్రంలోనూ, ఉన్నదంతా ఆయనకు తెలుసు. చెట్టు నుండి ఏ ఆకు కూడా ఆయనకు తెలియకుండారాలదు. భూమిలో చీకటి పొరలలో ఉన్న ఏ గింజైనా, తడిగా లేదా పొడిగా ఉన్నదైనా ఆయనకు తెలియకుండా ఉండదు. ఇదంతా ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది. (60) ఆయనే రాత్రి వేళ మీ ఆత్మలను వశపరచుకుంటాడు. పగటివేళ మీరు చేసేదంతా ఆయనకు తెలుసు. మళ్ళీ ఆయన మిమ్మల్ని ఈ వ్యవహార ప్రపంచంలోకి తిరిగి

పంపుతాడు. మీ నిర్ణీత కాలం పూర్తవటానికి, మరల మీరు ఆయన వైపునకే మరలిపోవలసి ఉంది. అప్పుడు ఆయన మీకు మీరు చేస్తూ ఉన్నదంతా చూపుతాడు. (61) తన దాసులపై ఆయనకు పూర్తి అధికారం ఉంది. మీ రక్షకుల్ని నియమించి పంపుతాడు. చివరకు మీలో ఎవరికైనా మరణం సంభవించినపుడు ఆయన పంపిన దూతలు అతని ప్రాణం తీసుకుంటారు. తమ కర్తవ్యంలో వారు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉండరు. (62) మళ్ళీవారంతా తమ వాస్తవ దైవం అల్లాహ్ సన్నిధికి మరలింపబడతారు. గుర్తుంచుకోండి. తీర్పు చేసే సర్వాధికారాలూ అతనికే ఉన్నాయి. ఆయన లెక్క తీసుకోవటంలో వడి గలవాడు. (63) ఓ ప్రవక్తా ! ఇలా అడుగు భూ సముద్రాల అంధకారం నుండి మిమ్మల్ని రక్షించేది ఎవరు ? మీరు దీనంగా, అతి గోప్యంగా ఈ కష్టాల నుండి ఆయన మమ్మల్ని రక్షిస్తే, మేము తప్పకుండా కృతజ్ఞులం అవుతాము.'' అని ప్రార్థించేది ఎవరిని ? (64) ఇలా అను అల్లాహ్ మీకు దాని నుండి ఇంకా ఇతర బాధల నుండి విముక్తి ప్రసాదిస్తాడు. తరువాత మీరు ఇతరులను ఆయనకు సాటి కల్పిస్తారు. (65) ఇలా అను : ఆయన సర్వశక్తివంతుడు. పై నుండి మీ పై లేదా మీ పాదాల క్రింద నుండి ఏదైనా శిక్షను అవతరింపజేయగలడు. లేదా మిమ్మల్ని వర్గాలుగా విభజించి ఒక వర్గం బలాన్ని మరొక వర్గానికి రుచి చూపించగలడు.'' చూడండి ! వారు సత్యాన్ని గ్రహిస్తారని మేము మా సూచనలను ఎలా వివరిస్తున్నాము. (66) ఇది సత్యం అయినప్పటికీ మీ జాతిదాన్ని తిరస్కరించింది. వారితో ఇలా అను. నేను మీ పట్ల బాధ్యుడను కాను. (67) ప్రతి వార్తకి ఒక గడువు ఉంటుంది. త్వరలోనే మీరు తెలుసుకుంటారు. (68) ఓ ప్రవక్తా ! ప్రజలు మా ఆయతులలోతప్పులెన్నటాన్ని నీవు గమనిస్తే వారి వద్ద నుండి తొలగిపో. వారు మరో విషయాన్ని గురించి మాట్లాడటం మొదలు పెట్టే వరకు, ఒక వేళ నిన్ను షైతాన్ ఏమరపాటుకు గురి చేస్తే నీవు గ్రహించిన తరువాత మళ్ళీ దుర్మార్గుల వద్ద కుర్చోకు.

وَهُوَ الْقَاهِرُ فَوْقَ
عِبَادِهٖ وَيُرْسِلُ عَلَيْكُمْ حَفَظَةً ۭ حَتّٰٓى اِذَا جَاۗءَ
اَحَدَكُمُ الْمَوْتُ تَوَفَّتْهُ رُسُلُنَا وَهُمْ لَا يُفَرِّطُوْنَ ۝٦١
ثُمَّ رُدُّوْٓا اِلَى اللّٰهِ مَوْلٰىهُمُ الْحَقِّ ۭ اَلَا لَهُ الْحُكْمُ ۣ
وَهُوَ اَسْرَعُ الْحٰسِبِيْنَ ۝٦٢ قُلْ مَنْ يُّنَجِّيْكُمْ مِّنْ
ظُلُمٰتِ الْبَرِّ وَالْبَحْرِ تَدْعُوْنَهٗ تَضَرُّعًا وَّخُفْيَةً ۚ
لَىِٕنْ اَنْجٰىنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ۝٦٣
قُلِ اللّٰهُ يُنَجِّيْكُمْ مِّنْهَا وَمِنْ كُلِّ كَرْبٍ ثُمَّ اَنْتُمْ
تُشْرِكُوْنَ ۝٦٤ قُلْ هُوَ الْقَادِرُ عَلٰٓي اَنْ يَّبْعَثَ عَلَيْكُمْ
عَذَابًا مِّنْ فَوْقِكُمْ اَوْ مِنْ تَحْتِ اَرْجُلِكُمْ اَوْ يَلْبِسَكُمْ
شِيَعًا وَّيُذِيْقَ بَعْضَكُمْ بَاْسَ بَعْضٍ ۭ اُنْظُرْ كَيْفَ
نُصَرِّفُ الْاٰيٰتِ لَعَلَّهُمْ يَفْقَهُوْنَ ۝٦٥ وَكَذَّبَ بِهٖ
قَوْمُكَ وَهُوَ الْحَقُّ ۭ قُلْ لَّسْتُ عَلَيْكُمْ بِوَكِيْلٍ ۝٦٦
لِكُلِّ نَبَاٍ مُّسْتَقَرٌّ ۡ وَّسَوْفَ تَعْلَمُوْنَ ۝٦٧ وَاِذَا رَاَيْتَ
الَّذِيْنَ يَخُوْضُوْنَ فِيْٓ اٰيٰتِنَا فَاَعْرِضْ عَنْهُمْ حَتّٰى
يَخُوْضُوْا فِيْ حَدِيْثٍ غَيْرِهٖ ۭ وَاِمَّا يُنْسِيَنَّكَ
الشَّيْطٰنُ فَلَا تَقْعُدْ بَعْدَ الذِّكْرٰي مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ۝٦٨
وَمَا عَلَي الَّذِيْنَ يَتَّقُوْنَ مِنْ حِسَابِهِمْ مِّنْ شَيْءٍ
وَّلٰكِنْ ذِكْرٰي لَعَلَّهُمْ يَتَّقُوْنَ ۝٦٩ وَذَرِ الَّذِيْنَ
اتَّخَذُوْا دِيْنَهُمْ لَعِبًا وَّلَهْوًا وَّغَرَّتْهُمُ الْحَيٰوةُ
الدُّنْيَا وَذَكِّرْ بِهٖٓ اَنْ تُبْسَلَ نَفْسٌۢ بِمَا كَسَبَتْ ڰ
لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللّٰهِ وَلِيٌّ وَّلَا شَفِيْعٌ ۚ وَاِنْ
تَعْدِلْ كُلَّ عَدْلٍ لَّا يُؤْخَذْ مِنْهَا ۭ اُولٰۗىِٕكَ الَّذِيْنَ
اُبْسِلُوْا بِمَا كَسَبُوْا ۚ لَهُمْ شَرَابٌ مِّنْ حَمِيْمٍ وَّعَذَابٌ
اَلِيْمٌۢ بِمَا كَانُوْا يَكْفُرُوْنَ ۝٧٠

(69) వారి లెక్కలోని ఏ విషయానికీ దైవభీతి గలవారు బాధ్యులుకారు. అయితే హితబోధ చేయటం వారి విధి. ఎందుకంటే వారు దుష్కార్యాల నుండి దూరంగా ఉండేందుకు. (70) తమ ధర్మాన్ని ఒక ఆటగా, ఒక తమాషాగా భావించిన వారిని, ప్రాపంచిక జీవితం మోసంగించిన వారిని గురించి నీవు పట్టించుకోకు, ఇంకా వారిని దీని ద్వారా హితబోధ చేయి. ఎందుకంటే ప్రతి వ్యక్తి తాను చేసిన దుష్కార్యాలకు బదులుగా బంధించబడి ఉన్నాడు. అతనికి అల్లాహ్ తప్ప సహాయకుడు గానీ, సిఫారసు చేసేవాడు గానీ లేడు. ఇంకా అతడు దేనినైనా పరిహారంగా ఇవ్వదలచుకున్నా అతని నుండి స్వీకరించబడదు. ఎందుకంటే వారు తాము స్వయంగా సంపాదించిన దానికి పట్టుబడ్డారు. వారి తిరస్కారానికి ఫలితంగా త్రాగటానికి కాగేనీరు, కఠినమైన శిక్ష లభిస్తాయి.

قُلْ اَنَدْعُوْا مِنْ دُوْنِ
اللّٰهِ مَا لَا يَنْفَعُنَا وَلَا يَضُرُّنَا وَنُرَدُّ عَلٰٓى اَعْقَابِنَا
بَعْدَ اِذْ هَدٰىنَا اللّٰهُ كَالَّذِى اسْتَهْوَتْهُ الشَّيٰطِيْنُ
فِى الْاَرْضِ حَيْرَانَ لَهٗٓ اَصْحٰبٌ يَّدْعُوْنَهٗٓ اِلَى
الْهُدَى ائْتِنَا ؕ قُلْ اِنَّ هُدَى اللّٰهِ هُوَ الْهُدٰى ؕ
وَاُمِرْنَا لِنُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ ۙ وَاَنْ اَقِيْمُوا
الصَّلٰوةَ وَاتَّقُوْهُ ؕ وَهُوَ الَّذِىْٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ۝
وَهُوَ الَّذِىْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ؕ
وَيَوْمَ يَقُوْلُ كُنْ فَيَكُوْنُ ؕ قَوْلُهُ الْحَقُّ ؕ وَلَهُ
الْمُلْكُ يَوْمَ يُنْفَخُ فِى الصُّوْرِ ؕ عٰلِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ ؕ
وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ۝

(71) ఓ ప్రవక్తా ! ఇలా అడుగు ! అల్లాహ్‌ను కాదని మాకు లాభం గానీ, నష్టంగానీ కలిగించలేని వారిని మేము వేడుకోవాలా ? అల్లాహ్ మాకు రుజు మార్గం ప్రసాదించిన తరువాత కూడా మేము ముందుకు వేసిన అడుగును వెనక్కి త్రిప్పుకోవాలా ? షైతానులు ఎడారిలో దారి తప్పించగా సహచరులు ''ఇటురా,, సరైన మార్గం ఇక్కడుంది. అని పిలుస్తూ ఉన్నప్పటికీ తొందరపడి కలవరపాటుతో తిరిగే వాని స్థితి మాదిరిగానే మేమూ అయిపోవాలా ? ఇలా అను వాస్తవానికి సత్యమైన మార్గదర్శకత్వం ఒక్క అల్లాహ్ మార్గదర్శకత్వమే. సర్వలోకాల ప్రభువుకు విధేయత చూపమని మాకు ఆజ్ఞాపించబడింది. (72) నమాజును స్థాపించండి. ఆయన పట్ల విధేయత చూపండి. ఆయన వైపునకే మీరంతా సమావేశ పర్చబడతారు. (73) ఆయనే ఆకాశాన్నీ భూమినీ సత్యం ఆధారంగా సృష్టించాడు. ఆయన ప్రళయాన్ని ''అయిపో'' అని అనగానే అది సంభవిస్తుంది. ఆయన వాక్కు పూర్తిగా సత్యమైనది. శంఖంలో ఊదబడే దినమున విశ్వాధిపత్యం ఆయనదే. ఆయన గోచర అగోచర జ్ఞానం గల వాడు. అత్యంత వివేకి, సర్వమూ తెలిసినవాడు.

---

**సూరే అన్ఆమ్ – 59–73 వాక్యాల సంబంధము :** వెనుకటి ఆయతుల్లో అల్లాహ్ కేవలం ఒక్కడే అని, అతన్నే ఆరాధించాలని, సంపూర్ణ అగోచరజ్ఞానం కలవాడని, అతని తప్ప అగోచరజ్ఞానం గలవాడు. ఎవడూ లేడని, బలంలో శక్తిలో గొప్పతనంలో ఉన్నతంలో అతనికి ఎవరూ సాటి లేరని వివరించబడింది.

ఇప్పుడు ఈ ఆయతుల్లో అల్లాహ్ దాసులపై దయ, కరుణ చూపేవాడని, వారి కష్టాలను దూరం చేసేవాడని, వారిసమస్యలను పరిష్కరించే వాడని, ఇంకా అల్లాహ్ చాలా బలవంతుడని ఒక వేళ ఏ జాతి గాని, ఏ వ్యక్తిగాని, ఏ రారాజు గాని, ఎవరైనా సరే అతనికి అవిధేయత చూపినా, లేదా అతను పంపించిన ప్రవక్తలను ధిక్కరించినా అతన్ని పట్టుకొని శిక్షించే శక్తి గలవాడని తెలియజేయబడింది. 59 వ వాక్యంలో అల్లాహ్ తఆలా అంతులేని

అగోచర జ్ఞానం కలిగి ఉన్నాడని తెలియజేయడానికి ప్రత్యేకపదాలను ఉపయోగించడం జరిగింది. అంటే శిక్షకు సంబంధించిన నిర్ణయాలు మరియు వాటి నిర్ధారణ ఇవన్నీ ఎలాంటి వంటే ఒక్క అల్లాహ్‌కే ఇలాంటి విషయాలు తెలియును. అగోచర జ్ఞానమంతా అల్లాహ్ వద్దనే ఉంది. వివరాలకు సూరే లొఖ్‌మాన్ చూడండి. బుఖారీలోని ఒక హదీసులో ఇలా ఉంది. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. ''అగోచర జ్ఞానం తాళాలు అయిదు ఉన్నాయి. అవి కేవలం అల్లాహ్‌కే తెలుసు (1) తీర్పు దినం ఎప్పుడు సంభవించేది (2) అతనే వర్షాన్ని కురిపిస్తాడు. (3) గర్భంలో ఉన్న శిశువు గురించి కేవలం అతనికే తెలియును. (4) ఏ మానవునికీ రేపు ఏమి సంపాదిస్తాడు ? (5) లేదా ఎక్కడ మరణిస్తాడు. అనేది ఎంత మాత్రం తెలియదు. ఇవన్నీ కేవలం అల్లాహ్‌కే తెలుసు. ఈనాడు చాలా మంది జ్యోతిష్కులు, మాంత్రికులు బాబాలు, ప్రజలను మోసం చేస్తున్నారు. తమకు అగోచరజ్ఞానం కలదని ప్రజలను నమ్మిస్తున్నారు. అబూదావూద్‌లో ఒక హదీసు ఉంది. ''ప్రవక్త (స) ఇలా బోధించారు.

=====================:"من اتى عرافا"===============

ఎవరు జ్యోతిష్కుని వద్దకు లేదా మాంత్రికుని (బాబా) వద్దకు వెళ్ళి దేని గురించైనా ప్రశ్నించి దాన్ని సత్యమని నమ్మితే అతను ముహమ్మద్ పై అవతరించబడిన దానిని తిరస్కరించినట్టే.'' అంటే పరిశుభ్రమైన షరీయత్‌ని తిరస్కరించాడు. కితాబుల్ ముబీన్ అంటే ఉద్గ్రంథం. అబ్దుల్లా హ్‌బిన్ అమ్రిబిన్ అల్ఆస్ ఇలా అంటున్నారు.'' నేను ప్రవక్త (స) ను ఇలా అంటూ ఉండగావిన్నాను.'' అల్లాహ్ సృష్టితాల జాతకం భూమ్యాకాశాలను సృష్టించటానికి 50 సంవత్సరాల ముందే వ్రాసి ఉంచాడు. అప్పుడు అతని సింహాసనం నీటిపై ఉండేది. (ముస్లిమ్).

60 వ వాక్యంలో నిద్రను, చావుతో పోల్చబడింది. ఎందుకంటే ఆ రెంటిలో గ్రహించే శక్తి, పరికించే శక్తి ఉండదు. చావును వివరిస్తూ మేల్కొవడాన్ని సజీవం చేయడానికి పోల్చబడింది. మానవునికి నిద్ర చాలా అవసరం. పడుకున్న తరువాత మేల్కొంటాడు. ఇదే విధంగా అతని జీవితం గడుస్తుంది. చివరికి అతని ప్రాపంచిక జీవితం అంతమౌతుంది. అతనికి చావు వస్తుంది. తీర్పు దినం ప్రతి మానవుడు తన సృష్టికర్త, ప్రభువు ముందు హాజరౌతాడు. మరియు ప్రాపంచిక జీవితంలో చేసిన కర్మలకు ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ప్రవక్త (స) నిద్రను చావు చెల్లెలుగా గుర్తించారు. నిద్రా సమయంలో శారీరక ఆత్మ శరీరంలో ఉంటుంది. కాని మానసిక ఆత్మ శరీరం నుండి వేరుగా ఉంటుంది. అందువల్ల తెలిసేదేమిటంటే ఎలాగైతే అల్లాహ్‌మానసిక ఆత్మను వశపర్చుకుంటాడో మరల తిరిగి ఎలా శరీరంలో పంపిస్తాడో అదే విధంగా మరణ సమయంలో మీ శారీరక ఆత్మను కూడా వశపరచుకుంటాడు. ఇంకా తీర్పు దినం నాడు ఆ ఆత్మనే తిరిగి ప్రవేశింపజేసి మిమ్మల్ని లేపి నిలబెడతాడు.

65 వ వాక్యంలో మూడు రకాల శిక్ష గురించి వివరించబడింది. సఅద్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ప్రవక్త (స) ఇలా ఉల్లేఖించారు'' నేను అల్లాహ్‌తో మూడు దుఆలు చేసాను. రెండు స్వీకరించబడ్డాయి. ఒకటి రద్దు చేయబడింది. నేను నా ప్రభువును సామాన్య కరువు ద్వారా నా ఉమ్మత్ నాశనం కాకూడదని ప్రార్థించాను. అల్లాహ్ దాన్ని స్వీకరించాడు. ఇంకా నా ఉమ్మత్‌ను ముంచి నాశనం చేయకూడదని ప్రార్థించాను. అల్లాహ్ దాన్ని కూడా స్వీకరించాడు. ఇంకా నేను ఓ అల్లాహ్ నా ఉమ్మత్ పరస్పరంగా కొట్లాడుకోడూదడని ప్రార్థించాను. కాని అల్లాహ్ ఈ మూడో దుఆను రద్దు చేసాడు. ఇంకా అటువంటి దుఆ నుండి నన్ను వారించాడు.

68 వ వాక్యంలో ఒక వేళ ఒక ముస్లిం ఒక సమావేశంలో కూర్చొని ఉండగా అక్కడ దైవా దేశాల గురించి, ప్రవక్త సాంప్రదాయాన్ని గురించి హేళనగా మాట్లాడటం, చిన్న చూపు చూడటం జరిగితే అది నోటితో గాని, చేతలతో గాని, దానికి సమాధానంగా తగిన చర్యను చేపట్టకపోతే అతనిలో ధార్మిక పౌరుషం, సానుభూతి లేదన్నమాట. ఇలాంటి సమావేశాల్లో కూర్చోవటం నిషేధించబడింది. అల్లాహ్ ఇలా ఆజ్ఞాపిస్తున్నాడు.

========================= وقد نزل عليكم ـ الخ =========================

మరియు మీ కొరకు తన పుస్తకంలో దైవా దేశాలను హేళనగా మాట్లాడేచోట, లేదా తిరస్కరించబడేచోట వారు ఇంకో విషయం గురించి మాట్లాడడం ప్రారంభించేంతవరకు వారితో కలసి కూర్చోవద్దని ఆజ్ఞాపించడం జరిగింది. లేకపోతే మీరు కూడా వారి వలే అయిపోతారు. నిస్సందేహంగా అల్లాహ్ తిరస్కారులు, మునాఫిఖులు అందరినీ నరకంలో సమావేశపరుస్తాడు. (సూరేనిసా-తైసిరుల్‌ఖుర్ఆన్)

71 వ వాక్యంలో ఆరాధ్యుని ప్రధాన గుణం ఏమిటంటే అతను లాభ నష్టాలు కలిగించేవాడై ఉండాలి. తన నుండి నష్టాన్ని దూరం చేయలేనివాడు ఇతరుల నష్టాన్ని ఎలా దూరం చేయగలడు ? వారి ఉదా : ఎలా ఉందంటే ఒక వ్యక్తి రుజుమార్గం ప్రసాదించిన తర్వాత కూడా మార్గభ్రష్టుడై సత్యమార్గాన్ని విడిచినందువల్ల ఆందోళన పడుతుంటాడు. అతని స్నేహితులు అతన్ని పిలుస్తుంటారు. కాని అతను ఏ నిర్ణయానికీ రాలేడు. ఎలాగైతే వాస్తవ ఆరాధ్యుడు ఒక్కడు, కల్పించుకున్న ఆరాధ్యులు ఎందరో, అదే విధంగా అల్లాహ్ ప్రసాదించిన రుజుమార్గం ఒక్కటే ఉంటుంది. కాని వక్రమార్గాలు ఎన్నో ఉంటాయి.

73 వ వాక్యంలో శంఖం ఊదబడిన నాడు రాజ్యాధికారం కేవలం అల్లాహ్‌దే మరియు తన విధేయత చూపిన దాసుల పట్ల, పాపాత్ముల పట్ల వారు చేసిన కర్మల ప్రకారం ప్రవర్తించును. శంఖం అంటే దాన్ని ఇస్రాఫీల్ (అ) ఊదుతారు. ముస్నద్ అహ్మద్‌లో అబూసయిద్ ఖుద్రీ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించేవారు. ''నేను సుఖంగా ఎలా ఉంటాను శంఖం ఊదే (దైవదూత) శంఖాన్ని నోటిలో పెట్టుకొని ఉన్నాడు. ''ముస్నద్ అహ్మద్'' లో అబ్దుల్లాబిన్ ఉమర్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ''ఒక పల్లెటూరి వాడు ప్రవక్త (స) తో శంఖం గురించి ప్రశ్నించాడు. అప్పుడు ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు. ''అది ఒక కొమ్ము అందులో ఊదడం జరుగుతుంది. (అబూదావూద్ - తిర్మిజి, హాకిమ్)

అబూహురైరా ఇలా ఉల్లేఖించారు. ''శంఖం రెండవసారి కూడ ఊదబడుతుంది. ఆ రెంటి మధ్య వ్యవధి 40 ఉంటుంది. ''నలభై రోజులా'' అని ప్రజలు ప్రశ్నించారు. నేను చెప్పలేను అని సమాధానమిచ్చారు. నలభై నెలలదా ! అని మళ్ళీ ప్రజలు ప్రశ్నించారు. నేను చెప్పలేను అని సమాధానమిచ్చారు. మళ్ళీ ప్రజలు నలభై సంవత్సరాలా? అని ప్రశ్నించారు. దానికి నేను చెప్పలేనని అన్నారు. ఆ తరువాత అబూహురైరా ఇలా అన్నారు. '' అల్లాహ్ తఆలా ఆకాశం నుండి వర్షం కురిపిస్తాడు. అప్పుడు ప్రజలు భూమి నుండి గడ్డి మొలిచినట్లు మొలుస్తారు. చూడండి. మానవుని శరీరమంతా కృళ్ళి కృశించి పోతుంది. కాని వెన్నెముక చివరి భాగం అంటే జంతువు తోక ఉండే భాగం, తీర్పు దినం నాడు ఆ దమ్ము తోనే సృష్టితాలు బ్రతికించబడతారు. (బుఖారీ) మొదటి శంఖాన్ని ''ఫజఅ'' లేదా ''సఅఖ్'' మరియు రెండవ శంఖాన్ని ''ఖియామ్'' అని అంటారు. (తైసీరుల్ ఖుర్ఆన్).

74 నుండి 94 వరకు

(74) ఇంకా ఇబ్రాహీమ్ తన తండ్రి ఆజరు తో ఇలా అన్నప్పుడు. ఏమీ నీవు విగ్రహాలను ఆరాధ్యులుగా చేస్తున్నావా (75) ఈ విధంగానే వేంవు ఇబ్రాహీమ్‌కు భూమ్యాకాశాల పాలనా వ్యవస్థను చూపించేవారము. అతడు ధృఢమైన విశ్వాసం గలవాడై ఉండాలని. (76) అతనిపై రాత్రి ఆవరించగానే అతను ఒక నక్షత్రాన్ని చూసాడు. ఇలా అన్నాడు.'' ఇది నా ప్రభువు. కాని అది అస్తమించగానే ఇలా అన్నాడు. ''అస్తమించే వాటిని నేను ప్రేమించను. (77) చంద్రున్ని ప్రకాశిస్తూ చూడగానే'' ఇదీ నా ప్రభువు'' అని అన్నాడు. కాని అదీ అస్తమించగానే ఇలా అన్నాడు.'' నా ప్రభువు గనుక నాకు మార్గం చూపి ఉండకపోతే, నేను మార్గభ్రష్టులలో కలిసిపోయి ఉండేవాణ్ణి. (78) తరువాత అతను సూర్యుణ్ణి ప్రకాశిస్తూ చూసి, ''ఇదీ నా ప్రభువు, ఇది అన్నిటికంటే పెద్దది'' అని అన్నాడు. కాని అది కూడా అస్తమించగానే ఇలా ప్రకటించాడు. ఓ నా జాతి ప్రజలారా ! మీరు సాటి కల్పిస్తూ ఉన్న దానితోనాకు ఎటువంటి సంబంధమూ లేదు. (9) నేను ఏకాగ్రతతో నాముఖాన్ని భూమ్యాకాశాలనూ సృష్టించిన వాని వైపుకు త్రిప్పుకున్నాను. నేను సాటి కల్పించేవాడను ఏ మాత్రం కాను(80) అతని జాతి అతనితో కయ్యానికి దిగింది. అప్పుడతను వారితో ఇలా అన్నాడు. ''మీరు అల్లాహ్ విషయంలో నాతో కలహానికి దిగుతున్నారా ? వాస్తవానికి ఆయన నాకు సన్మార్గం చూపించాడు. మీరు అతనికి సాటి కల్పించిన వాటి నుండి నేను భయపడను కానీ ప్రభువు ఏదైనా కోరితే తప్ప. నా ప్రభువు జ్ఞానం ప్రతి దానినీ ఆవరించి ఉంది. మీరు గ్రహించరా ? (81) మీరు సాటి కల్పించేవాటికి నేనెందుకు భయపడాలి? మీరు వాటిని అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ మీరు భయపడనప్పుడు,

وَ اِذْ قَالَ اِبْرٰهِيْمُ لِاَبِيْهِ
اٰزَرَ اَتَتَّخِذُ اَصْنَامًا اٰلِهَةً ۚ اِنِّيْۤ اَرٰىكَ وَ قَوْمَكَ
فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ۝ وَكَذٰلِكَ نُرِيْۤ اِبْرٰهِيْمَ
مَلَكُوْتَ السَّمٰوٰتِ وَ الْاَرْضِ وَلِيَكُوْنَ مِنَ
الْمُوْقِنِيْنَ ۝ فَلَمَّا جَنَّ عَلَيْهِ الَّيْلُ رَاٰ كَوْكَبًا ۚ
قَالَ هٰذَا رَبِّيْ ۚ فَلَمَّاۤ اَفَلَ قَالَ لَاۤ اُحِبُّ
الْاٰفِلِيْنَ ۝ فَلَمَّا رَاَ الْقَمَرَ بَازِغًا قَالَ هٰذَا رَبِّيْ ۚ
فَلَمَّاۤ اَفَلَ قَالَ لَئِنْ لَّمْ يَهْدِنِيْ رَبِّيْ لَاَكُوْنَنَّ
مِنَ الْقَوْمِ الضَّآلِّيْنَ ۝ فَلَمَّا رَاَ الشَّمْسَ بَازِغَةً
قَالَ هٰذَا رَبِّيْ هٰذَاۤ اَكْبَرُ ۚ فَلَمَّاۤ اَفَلَتْ قَالَ
يٰقَوْمِ اِنِّيْ بَرِيْۤءٌ مِّمَّا تُشْرِكُوْنَ ۝ اِنِّيْ وَجَّهْتُ
وَجْهِيَ لِلَّذِيْ فَطَرَ السَّمٰوٰتِ وَ الْاَرْضَ حَنِيْفًا
وَّمَاۤ اَنَا مِنَ الْمُشْرِكِيْنَ ۝ وَحَآجَّهٗ قَوْمُهٗ ۚ قَالَ
اَتُحَآجُّوْٓنِّيْ فِي اللّٰهِ وَقَدْ هَدٰىنِ ۚ وَلَاۤ اَخَافُ مَا
تُشْرِكُوْنَ بِهٖۤ اِلَّاۤ اَنْ يَّشَآءَ رَبِّيْ شَيْـًٔا ۚ وَسِعَ رَبِّيْ
كُلَّ شَيْءٍ عِلْمًا ۚ اَفَلَا تَتَذَكَّرُوْنَ ۝ وَكَيْفَ
اَخَافُ مَاۤ اَشْرَكْتُمْ وَلَا تَخَافُوْنَ اَنَّكُمْ اَشْرَكْتُمْ
بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ عَلَيْكُمْ سُلْطٰنًا ۚ فَاَيُّ
الْفَرِيْقَيْنِ اَحَقُّ بِالْاَمْنِ ۚ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ۝
اَلَّذِيْنَ اٰمَنُوْا وَلَمْ يَلْبِسُوْۤا اِيْمَانَهُمْ بِظُلْمٍ اُولٰٓئِكَ
لَهُمُ الْاَمْنُ وَهُمْ مُّهْتَدُوْنَ ۝ وَتِلْكَ حُجَّتُنَاۤ

వాటి గురించి ఎలాంటి సూచనను ఆయన అవతరింపజేయనప్పటికీ, మన ఉభయపక్షాలలో ఎవరు ప్రశాంతతకు ఎక్కువ అర్హులో తెలిస్తే మీరే చెప్పండి. (82) వాస్తవానికి విశ్వసించినవారూ, తమ విశ్వాసాన్ని అత్యాచారంతో కలుషితం చేయని వారూ, వారి కొరకే శాంతి, వారు మాత్రమే రుజుమార్గంపై ఉన్నారు. (83) మేము ఇబ్రాహీముకు అతని జాతికి వ్యతిరేకంగా ప్రసాదించిన సూచన ఇదే. మేము కోరిన వారికి ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాము. వాస్తవంగా నీ ప్రభువు వివేకవంతుడు, అన్నీ తెలిసినవాడూ. (84) మేము అతనికి ఇస్హాఖ్, యాఖూబ్ ను ప్రసాదించాము. ప్రతి ఒక్కరికీ మేము సన్మార్గం చూపించాము. అంతకుముందు నూహ్ను ఇంకా అతని సంతతిలోనివారైన దావూద్, సులైమాన్, అయ్యూబ్, యూసుఫ్, మూసా, హారూన్‌లకు కూడా సన్మార్గం చూపించాము. ఈ విధంగా మేము సజ్జనులకు ప్రతి ఫలం ఇస్తాము. (85) జకరియ్యా, యహ్యా, ఈసా, ఇల్యాస్‌లకు వీరిలో ప్రతి ఒక్కరూ సజ్జనులే. (86) ఇస్మాయీలు, అల్‌యసఅ, యూనుస్ లూత్, వీరిలో ప్రతి ఒక్కరికీ మేము ప్రపంచప్రజలపై ఘనతను ప్రసాదించాము. (87) ఇంకా వారి తాత ముత్తాతలనూ, వారి సంతానాన్ని వారి సోదరులనూ మేము అనుగ్రహించాము. వారికి రుజుమార్గం వైపునకు దారి చూపాము. (88) ఇది అల్లాహ్ మార్గదర్శకత్వం. దాని ద్వారా తన దాసులలో తాను కోరిన వారికి సన్మార్గం ప్రసాదిస్తాడు. ఒక వేళ వారు కూడా సాటి కల్పించి ఉంటే వారు చేసినదంతా నాశనం అయి ఉండేది. (89) మేము గ్రంథాన్ని, వివేకాన్ని, దైవదౌత్యాన్ని ప్రసాదించిన వారు వీరే ఒక వేళ వారు దానిని విశ్వసించటానికి తిరస్కరిస్తే, మేము ఈ అనుగ్రహాన్ని వేరే వాళ్ళకు అప్పగించాము. వారు దానిని తిరస్కరించేవారు కారు. (90) వారే అల్లాహ్ తరపు నుండి మార్గదర్శకత్వం పొందినవారు, వారి మార్గాన్నే నీవు అనుసరించు, ఇలా అను "నేను దీనికి

اٰتَيْنٰهَآ اِبْرٰهِيْمَ عَلٰى قَوْمِهٖ ؕ نَرْفَعُ دَرَجٰتٍ مَّنْ نَّشَآءُ ؕ
اِنَّ رَبَّكَ حَكِيْمٌ عَلِيْمٌ ۝ وَوَهَبْنَا لَهٗۤ اِسْحٰقَ وَيَعْقُوْبَ ؕ
كُلًّا هَدَيْنَا ۚ وَنُوْحًا هَدَيْنَا مِنْ قَبْلُ وَمِنْ ذُرِّيَّتِهٖ دَاوٗدَ
وَسُلَيْمٰنَ وَاَيُّوْبَ وَيُوْسُفَ وَمُوْسٰى وَهٰرُوْنَ ؕ وَكَذٰلِكَ
نَجْزِى الْمُحْسِنِيْنَ ۝ وَزَكَرِيَّا وَيَحْيٰى وَعِيْسٰى وَاِلْيَاسَ ؕ
كُلٌّ مِّنَ الصّٰلِحِيْنَ ۝ وَاِسْمٰعِيْلَ وَالْيَسَعَ وَيُوْنُسَ وَ
لُوْطًا ؕ وَكُلًّا فَضَّلْنَا عَلَى الْعٰلَمِيْنَ ۝ وَمِنْ اٰبَآئِهِمْ وَ
ذُرِّيّٰتِهِمْ وَاِخْوَانِهِمْ ۚ وَاجْتَبَيْنٰهُمْ وَهَدَيْنٰهُمْ اِلٰى
صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝ ذٰلِكَ هُدَى اللّٰهِ يَهْدِيْ بِهٖ مَنْ
يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَلَوْ اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَّا كَانُوْا
يَعْمَلُوْنَ ۝ اُولٰٓئِكَ الَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ وَالْحُكْمَ وَ
النُّبُوَّةَ ۚ فَاِنْ يَّكْفُرْ بِهَا هٰٓؤُلَآءِ فَقَدْ وَكَّلْنَا بِهَا قَوْمًا
لَّيْسُوْا بِهَا بِكٰفِرِيْنَ ۝ اُولٰٓئِكَ الَّذِيْنَ هَدَى اللّٰهُ فَبِهُدٰىهُمُ
اقْتَدِهْ ؕ قُلْ لَّآ اَسْئَلُكُمْ عَلَيْهِ اَجْرًا ؕ اِنْ هُوَ اِلَّا ذِكْرٰى
لِلْعٰلَمِيْنَ ۝ وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖۤ اِذْ قَالُوْا مَآ
اَنْزَلَ اللّٰهُ عَلٰى بَشَرٍ مِّنْ شَىْءٍ ؕ قُلْ مَنْ اَنْزَلَ الْكِتٰبَ
الَّذِىْ جَآءَ بِهٖ مُوْسٰى نُوْرًا وَّهُدًى لِّلنَّاسِ تَجْعَلُوْنَهٗ
قَرَاطِيْسَ تُبْدُوْنَهَا وَتُخْفُوْنَ كَثِيْرًا ۚ وَعُلِّمْتُمْ مَّا لَمْ
تَعْلَمُوْۤا اَنْتُمْ وَلَاۤ اٰبَآؤُكُمْ ؕ قُلِ اللّٰهُ ۙ ثُمَّ ذَرْهُمْ فِىْ خَوْضِهِمْ
يَلْعَبُوْنَ ۝ وَهٰذَا كِتٰبٌ اَنْزَلْنٰهُ مُبٰرَكٌ مُّصَدِّقُ الَّذِىْ
بَيْنَ يَدَيْهِ وَلِتُنْذِرَ اُمَّ الْقُرٰى وَمَنْ حَوْلَهَا ؕ وَالَّذِيْنَ
يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ يُؤْمِنُوْنَ بِهٖ وَهُمْ عَلٰى صَلَاتِهِمْ
يُحَافِظُوْنَ ۝ وَمَنْ اَظْلَمُ مِمَّنِ افْتَرٰى عَلَى اللّٰهِ كَذِبًا
اَوْ قَالَ اُوْحِىَ اِلَىَّ وَلَمْ يُوْحَ اِلَيْهِ شَىْءٌ وَّمَنْ قَالَ سَاُنْزِلُ
مِثْلَ مَاۤ اَنْزَلَ اللّٰهُ ؕ وَلَوْ تَرٰۤى اِذِ الظّٰلِمُوْنَ فِىْ غَمَرٰتِ
الْمَوْتِ وَالْمَلٰٓئِكَةُ بَاسِطُوْۤا اَيْدِيْهِمْ ۚ اَخْرِجُوْۤا اَنْفُسَكُمْ ؕ

بదులుగా ఏ ప్రతి ఫలాన్ని మీ నుండి ఆశించటం లేదు. సర్వ ప్రపంచ ప్రజలకు ఇది ఒక హితబోధ మాత్రమే. (91) వాళ్ళు అల్లాహ్‌ను ఎలా గుర్తించాలో అలా గుర్తించలేదు. ఇంకా ఇలా అన్నారు. ''అల్లాహ్ ఏ మనిషి పైనా దేన్నీ అవతరింపజేయలేదు. వారిని అడుగు అయితే మూసా తెచ్చిన గ్రంథం – అది సమస్త మానవ జాతికీ వెలుగు, మార్గదర్శకత్వం దాన్ని మీరు ముక్కలుగా చేసి ఉంచారు. కొంత భాగాన్ని చూపిస్తారు. అధిక భాగాన్ని దాచి ఉంచుతారు. దాని ద్వారా మీకూ, మీ తాత ముత్తాలకూ లేని జ్ఞానాన్ని మీకు ప్రసాదించడం జరిగింది. ఇలా అను ''అల్లాహ్'' మాత్రమే అవతరింపజేసాడు. ఆ తరువాత వారిని తమ వాదాలతో ఆడుకోవటానికి వదలి వేయండి. (92) ఇది మేము అవతరింపజేసిన గ్రంథం, ఇది లెక్క లేని శుభాలు కలది. తనకు పూర్వం వచ్చిన వాటిని ధృవీకరిస్తుంది. దాని ద్వారా నీవు ముఖ్య పట్టణాన్ని, దాని చుట్టుప్రక్కల ఉండేవారిని హెచ్చరించాలని, పరలోకాన్ని విశ్వసించేవారు. ఈ గ్రంథాన్ని విశ్వసిస్తారు. వారు తమ నమాజులను భక్తి శ్రద్ధలతో నిర్వర్తిస్తారు. (93) అల్లాహ్‌పై అబద్ధపు అపనిందలు వేసేవాడి కంటే అతని పై ఎలాంటి వహీ అవతరించనప్పటికీ నా పై వహీ అవతరించిందని చెప్పేవాడి కంటే లేదా అల్లాహ్ అవతరింపజేసినటువంటి వాటిని నేను అవతరింపజేస్తానని పలికేవాడి కంటే మించిన పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు ? ఈ దుర్మార్గులు మరణావస్థలో మునిగి ఉండగా, దైవదూతలు తమ హస్తాలను చాచి, బయటకు తియ్యండి మీ ప్రాణాలను, అల్లాహ్ పై అభాండాలను మోపి, ఆయన ఆయతుల పట్ల తిరస్కారభావం ప్రదర్శించినందుకు, ఫలితంగా ఈనాడు మీకు అవమానకరమైన శిక్ష పడుతుంది'' అని అంటుండగా నీవు చూస్తే ఎంత బాగుంటుంది ! (94) మేము మొదట మిమ్మల్ని ఒంటరిగా సృష్టించినట్టే ఇప్పుడు మీరు ఒంటరిగా మా ముందు హాజరయ్యారు. మేము ఇహలోకంలో మీకు ప్రసాదించినదంతా, మీరు అక్కడే విడిచి పెట్టి వచ్చారు.

మీ వెంట మీ కార్యాలు ఫలించడంలో పాత్ర ఉందని మీరు భావించిన మీ సిఫారసు దారులను మేం చూడటం లేదు. ఇప్పుడు మీ మధ్య సంబంధాలన్నీ తెగి పోయాయి. ఎవరిని గురించి మీరు ఆలోచించేవారో వారందరూ మిమ్మల్ని మరచిపోయారు.

اَلْيَوْمَ تُجْزَوْنَ عَذَابَ الْهُوْنِ بِمَا كُنْتُمْ تَقُوْلُوْنَ عَلَى
اللّٰهِ غَيْرَ الْحَقِّ وَكُنْتُمْ عَنْ اٰيٰتِهٖ تَسْتَكْبِرُوْنَ ﴿۹۳﴾ وَلَقَدْ
جِئْتُمُوْنَا فُرَادٰى كَمَا خَلَقْنٰكُمْ اَوَّلَ مَرَّةٍ وَّتَرَكْتُمْ
مَّا خَوَّلْنٰكُمْ وَرَآءَ ظُهُوْرِكُمْ ۚ وَمَا نَرٰى مَعَكُمْ شُفَعَآءَكُمُ
الَّذِيْنَ زَعَمْتُمْ اَنَّهُمْ فِيْكُمْ شُرَكٰٓؤُا ۗ لَقَدْ تَّقَطَّعَ بَيْنَكُمْ
وَضَلَّ عَنْكُمْ مَّا كُنْتُمْ تَزْعُمُوْنَ ﴿۹۴﴾

---

**74–94 ఆయతుల సంబంధం :–**

వెనుకటి ఆయతుల్లో కేవలం అల్లాహ్ దాస్యం చేయడమే సత్యమని, విగ్రహారాధన చేయడం తప్పని, పాపమని బోధించడం జరిగింది. ఇప్పుడు ఈ ఆయతుల్లో ఇబ్రాహీమ్ (అ)ని తిరస్కారులు, విగ్రహారాధకులు మరియు క్రైస్తవులూ, యూదులు తమ నాయకుడిగా నమ్మేవారని, ఇబ్రాహీమ్ (అ) తన జీవితమంతా కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని, విగ్రహారాధన చేయరాదని ఎందుకంటే రాళ్ళు ప్రాణం లేనివి, ఎలాంటి శక్తి లేనివి. అని బోధించేవారని వివరించబడింది.

ఇంకా అల్లాహ్‌తఆలా ప్రవక్త (స) ని ఇబ్రాహీమ్ పద్ధతిని అనుసరించమని ఆదేశించాడు. అంటే కేవలం అల్లాహ్‌నే ప్రార్థించాలి ఇంకా ప్రజలను అతని దాస్యం వైపుకు ఆహ్వానించాలి. విగ్రహారాధన నుండి ప్రజలను వారించాలి. ఎందుకంటే రాళ్ళు ప్రాణం లేనివి.

**74-81 వ్యాఖ్యానం :-** దేవుని ఏకత్వం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ఇబ్రాహీమ్ (అ) కి తెలియజేయబడింది. ఇంకా ఇతర ప్రవక్తలందరూ ఈ సందేశాన్ని, మరియు ఈ విధానాన్నే అనుసరించారు. ఇబ్రాహీమ్ ( అ) ఎలాంటి అజ్ఞానాంధకారమైన కాలంలో మరియు ఎలాంటి ప్రదేశంలో పంపబడ్డారంటే అక్కడి బాబిల్, నేన్వాల గొప్ప జాతులు గ్రహాలను పూజిస్తూ ఉండేవారు. ఇంకా ఉవర్ నగరంలో సూర్య చంద్రాదుల మరియు ఇతర గ్రహాల మందిరాలు ఉండేవి. అక్కడ ఉదయం, సాయంత్రం ప్రజలు పూజలు చేసేవారు. కాని ఇబ్రాహీమ్ (అ) ని అల్లాహ్ (త) అల్లాహ్ దాస్యాన్ని గుర్తించే, గ్రహించే భాగ్యం ప్రసాదించాడు. అల్లా (త) అతనికి ఎలాంటి కాంతి మరియు ఎలాంటి వెలుగు ప్రసాదించాడంటే అజ్ఞానాంధకారాల తెరలు అతన్ని తమ గుప్పిట్లో ఉంచలేకపోయాయి. ఈ వాస్తవాన్ని అతను గ్రహించిన వెంటనే సన్మార్గం ఎదో, వక్రమార్గం ఎదో అతనికి తెలిసి పోయింది. ఖుర్ఆన్ అతన్ని గురించి చాలా చక్కని పంథాలో వివరించి మనకు బోధించింది. సాయంత్రం అవగానే నక్షత్రం ప్రకాశవంతమైన కాంతితో ఉదయించింది. ఇబ్రాహీమ్ (అ) తన జాతి నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రకాశిస్తూన్న నక్షత్రం నా ప్రభువు అన్నారు. ఎందుకంటే దాని విగ్రహాన్నే ప్రజలు పూజించేవారు కొంత సమయం తరువాత అది అస్తమించింది. ఇబ్రాహీమ్ ఇలా అన్నాడు. ''అస్తమించేవాడు నా ప్రభువు కాడు. ఎవరు ఒక క్రమశిక్షణకు లోబడి ఉన్నావారు దాసులే. ఆరాధ్యులు కాలేరు. ఆ తరువాత చంద్రుడు ఉదయించాడు. వెంటనే ఇబ్రాహీమ్ (అ) ఇది నా ప్రభువు అన్నారు. ఎందుకంటే అతని జాతి వారు చంద్రున్ని పూజించేవారు.

కాని చంద్రుడు కూడా కొంతసేపటికి అస్తమించాడు. అప్పుడు ఇబ్రాహీమ్ '' అస్తమించేవాడు నా ప్రభువు కాలేడు'' అని అన్నాడు. రాత్రి గడిచిపోయింది. ప్రకాశవంతమైన వెలుగుతో సూర్యుడు ఉదయించాడు. ఇబ్రాహీమ్ (అ) వీడు నా ప్రభువు ఎందుకంటే వీడు అన్నిటికంటే పెద్దగా ఉన్నాడు. చూస్తూ చూస్తూ తల పైకి వచ్చాడు. ఆ తరువాత క్రమక్రమంగా అస్తమించాడు. అప్పుడు ఇబ్రాహీమ్ ''వీరిలో ఎవరూ నా ప్రభువు కాలేరు'' అని అన్నాడు. ఎందుకంటే ఇవి తమ స్థితిని చూపించి తాము ఏ అధికారము లేని వారమని, నిస్సహాయులమని, పాలకులం కామని పాలితులమని మా పై ఒక శక్తి ఉందని ఆయనే తన ఆజ్ఞలకు, విధానాలకు బద్ధులుగా చేసాడని తెలుపుతున్నాయి. అన్నిటికంటే ఉన్నతుడైన, అన్నిటినీ సృష్టించిన వాన్నే నేను ఆరాధిస్తాను. నా మార్గం సాటి కల్పించే వారి మార్గం కాదు. అని అన్నారు. అతని జాతివారు అతనితో వాదోపవాదాలకు దిగితే అతను ఇలా అన్నారు.'' మీరు కల్పించుకున్న ఆరాధ్యుల నుండి నన్ను భయపెట్టకండి చూడండి.

మనం రెండు వర్గాలుగా ఉన్నాం. ఒకటినేను, ఆ విగ్రహాలను నమ్మను. వాటిని నమ్మేందుకు ఎలాంటి ఆధారంగాని సూచన గాని లేదు. రెండోది మీరు. వాటన్నింటినీ ప్రార్థిస్తారు. పూజిస్తారు. దీనికి ఎలాంటి ఆధారము లేదు. మీరే చెప్పండి రెండు వర్గాలలో ఎవరికి శాంతి ప్రాప్తమవుతుంది. వాస్తవమేమిటంటే ఎవరు ఆరాధ్యుడనడానికి ఆధారాలున్నాయో అతన్నే ఆరాధించాలి. ఈ మూలాన్నే అల్లాహ్ (త) ఇబ్రాహీమ్ మనసులో వికశింపజేసాడు. ఇదే ప్రధానమైన ధృవీకరణ. దీని ద్వారానే అల్లాహ్ దాస్యానికి మార్గాలన్నీ సుగమం అయ్యాయి.

**88-90 వ్యాఖ్యానం :-** ఇబ్రాహీమ్ (అ) మరియు అతని వంశానికి చెందిన ప్రముఖ వ్యక్తుల గురించి పేర్కొనడం జరిగింది. వారు సత్య మార్గాన్ని అవలంభించారు. అల్లాహ్ (త) వారిని గ్రంథం, మరియు దైవదౌత్యం ద్వారా గౌరవస్థానానికి ఎంచుకున్నాడు. ఓ ముహమ్మద్ తమరు కూడా వారి అడుగుజాడలనే అనుసరించండి. త్వరలోనే అల్లాహ్ సత్యవంతులైన విశ్వాసుల్ని సృష్టిస్తాడు. వారు అతని మార్గం యొక్క అనుసరణ, రక్షణ బాధ్యతలు తమ పై వేసుకుంటారు. తిరస్కరించే చోట సత్యం వ్యాపిస్తుంది. అయితే కొన్ని రోజుల్లోనే ముహాజిరీన్ల మరియు అన్సార్ల తెగలు చోటు చేసుకున్నాయి. వాళ్ళు అల్లాహ్ మార్గం యొక్క రక్షణా బాధ్యతలు తమపై వేసుకున్నారు.

**91-92 - వ్యాఖ్యానం : -** ఈ ఆయతుల్లో వహీ గురించి, గ్రంథం గురించి ఆశ్చర్యంగా మాట్లాడేవారిని ఇంకా అల్లాహ్ దేన్ని కూడ్డా ఏ మానవునిపై అవతరింపజేయలేదని అనేవారిని ఖండించడం జరిగింది. ఈ విధంగా ప్రవక్త (స) పై అవతరించబడిన వహీని తిరస్కరించేవారు రెండు వర్గాలుగా ఉన్నారు. మొదటి వర్గం గ్రంథ ప్రజలైన యూద పండితులది వీరు వహీ అవతరణ గురించి తిరస్కార భావం కలిగి ఉండేవారు కారు. కాని, పక్షపాతం, ఈర్ష్య, మనోకాంక్షలకు దాస్యం వల్ల ఖుర్ఆన్ గ్రంథం అవతరణ పై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసేవారు. ఇంకా దైవ గ్రంథం ఈ విధంగా అవతరించడం జరుగదు. అని అనేవారు. ఎందుకంటే వీరే విద్యావంతులుగా, జ్ఞాన సంపన్నులుగా, పండితులుగా చేలామణి అయ్యేవారు. అందువల్ల విగ్రహారాధకులు కూడా వీరి మాటల వల్ల ఇదే సత్యమని విర్రవీగేవారు. రెండవ వర్గం దైవదౌత్యాన్ని, వహీను తిరస్కరించేవారిది. అయితే ఇక్కడ మొదట గ్రంథ ప్రజల పండితులకు ఒక వేళ అల్లాహ్ తన గ్రంథాన్ని అవతరింపజేయడు అని అనుకుంటే మూసా పై తౌరాత్‌ను ఎవరు అవతరింప జేసారు. వాటిని మీరు కాగితాల్లో వ్రాస్తుండేవారు. మరియు వాటిని మీరు ప్రజలకు చూపించేవారు. కాని వాటి ఆదేశాలను మనోకాంక్షల వల్ల దాచే వారని సమాధానం ఇవ్వబడింది.

అల్లాహ్ ఇంకా ఇలా అన్నాడు. ''అవతరించబడిన గ్రంథం మక్కా మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాల వారిని దుష్కార్యాల నుండి నిరోధిస్తుంది. సత్కార్యాల వైపుకు ఆహ్వానిస్తుంది.

ఇంకా తన ప్రచారం వల్ల ఎటువంటి సమూహాన్ని తయారు చేసిందంటే ఆ సమూహం దైవ ప్రార్థనలో ఆసక్తిగా ఉంటుంది. ఇలాంటి గ్రంథం అవతరించబడిన ఒక వ్యక్తి అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించే అవకాశం ఉందా ? ఇది సాధ్యమా ఎంతకీ సాధ్యం కాదు. దీని కన్నా మించిన పాపకార్యం లేదు. (తర్జుమానుల్‌ఖుర్ఆన్)

**93 వ వాక్యం :** దుర్మార్గుడు అంటే దుర్మార్గం చేసే ప్రతివాడు అని అర్థం. వారిలో దైవ గ్రంథాన్ని తిరస్కరించేవాడూ, నేను ప్రవక్తనని అబద్ధం పలికేవాడూ అందరూ ఉన్నారు. మరణావస్థ అంటే మరణ వేధింపులు, దైవదూతలు తమ చేతులు చాచి అంటే ఆత్మను బయటకు తీయటానికి ''అల్‌యౌమ్'' అంటే ఆత్మను శరీరం నుండి వేరు చేసే రోజు మరియు ఇదే శిక్షకూ ప్రారంభ దినం అంటే సమాధి నుండి శిక్ష ప్రారంభమవుతుంది. దీని వల్ల సమాధి శిక్ష సత్యమే అని నిర్ధారణ అవుతుంది.

అలా కాకపోతే చేతులు చాచి ఆత్మను పైకి తీసే ఆజ్ఞ ఇవ్వటంతో పాటు ఈనాడు మీకు అవమానకరమైన శిక్ష ఇవ్వబడుతుందని అనటంలో అర్థం లేదు. అయితే సమాధి అంటే బర్జఖ్ జీవితం అని అర్థం. ప్రాపంచిక జీవితం

తరువాత, పరలోక జీవితానికి ముందు ఇది ఒక మధ్యస్థ జీవితం. దీని వ్యవధి మానవుని మరణం నుండి తీర్పు దినం సంభవించే వరకు ఉంటుంది. దీన్ని బర్‌జఖీ జీవితం అంటారు. అతన్ని క్రూరమృగాలు తినివేసినా శవం సముద్రంపాలైనా, లేదా అతన్ని కాల్చి బూడిద చేసి వేసినా, లేదా సమాధిలో పాతి పెట్టినా, అది బర్‌జఖీ జీవితం అనబడుతుంది. అందులో శిక్షించేశక్తి అల్లాహ్‌కు ఉంది. అల్లాహ్ పై అసత్యాలు పలికినా, దైవ గ్రంథాల పట్ల, ప్రవక్తల పట్ల తిరస్కార భావం కలిగి ఉన్నా, ఇంకా దైవ దౌత్యం నాకు లభించిందని అసత్యాలు పలికినా, ఇదే విధంగా దైవదౌత్యాన్ని, దైవ వాణిని తిరస్కరించటం కూడా ఈ రెండు సందర్భాలలోనూ అవమానకరంగా నీచంగా శిక్షించబడును. (అహ్‌సనుల్ బయాన్)

**95-110 అనువాదం :**

(95) నిస్సందేహంగా అల్లాహ్ విత్తనాన్నీ, టెంకనూ చీల్చేవాడు. సజీవమైన దానిని నిర్జీవమైన దాని నుండి తీస్తాడు. ఇంకా నిర్జీవమైన దానిని సజీవమైన దాని నుండి బయటికి తీసేవాడు ఆయనే, వీటన్నింటినీ చేసేవాడూ ఆయనే. అలాంటప్పుడు మీరు మార్గం తప్పి ఎటుపోతున్నారు ? (96) ఉదయం వెలుగును వెలికి తీసేవాడు ఆయనే. ఆయనే రాత్రిని విశ్రాంతి సమయంగా చేసాడు. ఆయనే సూర్యచంద్రుల కాలాలను నిర్ణయించాడు. ఇవన్నీ ఆ అనంత శక్తిమంతుడు, మహాజ్ఞాని చేసిన నిర్ణయాలే. (97) ఆయనే మీ కొరకు నక్షత్రాలను, భూమి మరియు సముద్రాల చీకట్లలో మార్గాన్ని తెలుసుకునే సాధనంగా చేసాడు. మేము జ్ఞానం గలవారి కొరకు సూచనలను విశదీకరించాము. (98) ఆయనే మిమ్మల్ని ఒకే ప్రాణం నుండి పుట్టించాడు. ప్రతి ఒక్కరికీ ఒక నివాస స్థలం ఉంది. ఒక చేర్చే స్థలం ఉంది. తెలివి గలవారి కొరకు మేము ఈ సూచనలను విశదీకరించాము. (99) ఆయనే ఆకాశం నుండి వర్షాన్ని కురిపించాడు. దాని ద్వారా మేము సకల వృక్షజాతులను ఉద్భవింపజేసాము. ఇంకా పచ్చని పొలాలనూ చెట్లనూ సృష్టించాము. వాటి నుండి ఒక దానిపై ఒకటి ఒత్తుగా పెరిగిన గింజలను పండించాము. ఖర్జూరపు పువ్వుల నుండి బరువు తో వంగిన పండ్ల గుత్తులను సృజించాము. ఇంకా ద్రాక్ష, జైతూను, దానిమ్మ తోటలను సృష్టించాము. వాటి పండ్లు ఒక దాని కొకటి

إِنَّ اللَّهَ فَالِقُ الْحَبِّ
وَالنَّوَىٰ ۖ يُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَمُخْرِجُ الْمَيِّتِ مِنَ
الْحَيِّ ۚ ذَٰلِكُمُ اللَّهُ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ ۝ فَالِقُ الْإِصْبَاحِ وَ
جَعَلَ اللَّيْلَ سَكَنًا وَالشَّمْسَ وَالْقَمَرَ حُسْبَانًا ۚ ذَٰلِكَ
تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ۝ وَهُوَ الَّذِي جَعَلَ لَكُمُ النُّجُومَ
لِتَهْتَدُوا بِهَا فِي ظُلُمَاتِ الْبَرِّ وَالْبَحْرِ ۗ قَدْ فَصَّلْنَا الْآيَاتِ
لِقَوْمٍ يَعْلَمُونَ ۝ وَهُوَ الَّذِي أَنشَأَكُم مِّن نَّفْسٍ
وَاحِدَةٍ فَمُسْتَقَرٌّ وَمُسْتَوْدَعٌ ۗ قَدْ فَصَّلْنَا الْآيَاتِ لِقَوْمٍ
يَفْقَهُونَ ۝ وَهُوَ الَّذِي أَنزَلَ مِنَ السَّمَاءِ مَاءً فَأَخْرَجْنَا
بِهِ نَبَاتَ كُلِّ شَيْءٍ فَأَخْرَجْنَا مِنْهُ خَضِرًا نُّخْرِجُ مِنْهُ
حَبًّا مُّتَرَاكِبًا وَمِنَ النَّخْلِ مِن طَلْعِهَا قِنْوَانٌ دَانِيَةٌ
وَجَنَّاتٍ مِّنْ أَعْنَابٍ وَالزَّيْتُونَ وَالرُّمَّانَ مُشْتَبِهًا
وَغَيْرَ مُتَشَابِهٍ ۗ انظُرُوا إِلَىٰ ثَمَرِهِ إِذَا أَثْمَرَ وَيَنْعِهِ ۚ
إِنَّ فِي ذَٰلِكُمْ لَآيَاتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ۝

وَجَعَلُوْا لِلّٰهِ
شُرَكَآءَ الْجِنَّ وَخَلَقَهُمْ وَخَرَقُوْا لَهٗ بَنِيْنَ وَ بَنٰتٍ
بِغَيْرِ عِلْمٍ ۚ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يَصِفُوْنَ ﴿١٠٠﴾ بَدِيْعُ السَّمٰوٰتِ
وَالْاَرْضِ ۚ اَنّٰى يَكُوْنُ لَهٗ وَلَدٌ وَّلَمْ تَكُنْ لَّهٗ صَاحِبَةٌ ۚ
وَخَلَقَ كُلَّ شَيْءٍ ۚ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿١٠١﴾ ذٰلِكُمُ اللّٰهُ
رَبُّكُمْ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ خَالِقُ كُلِّ شَيْءٍ فَاعْبُدُوْهُ ۚ وَهُوَ
عَلٰى كُلِّ شَيْءٍ وَّكِيْلٌ ﴿١٠٢﴾ لَا تُدْرِكُهُ الْاَبْصَارُ ۫ وَهُوَ يُدْرِكُ
الْاَبْصَارَ ۚ وَهُوَ اللَّطِيْفُ الْخَبِيْرُ ﴿١٠٣﴾ قَدْ جَآءَكُمْ بَصَآئِرُ مِنْ
رَّبِّكُمْ ۚ فَمَنْ اَبْصَرَ فَلِنَفْسِهٖ ۚ وَمَنْ عَمِيَ فَعَلَيْهَا ۚ
وَمَآ اَنَا عَلَيْكُمْ بِحَفِيْظٍ ﴿١٠٤﴾ وَكَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ وَ
لِيَقُوْلُوْا دَرَسْتَ وَلِنُبَيِّنَهٗ لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿١٠٥﴾ اِتَّبِعْ مَآ
اُوْحِيَ اِلَيْكَ مِنْ رَّبِّكَ ۚ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ وَاَعْرِضْ عَنِ
الْمُشْرِكِيْنَ ﴿١٠٦﴾ وَلَوْ شَآءَ اللّٰهُ مَآ اَشْرَكُوْا ۚ وَمَا جَعَلْنٰكَ
عَلَيْهِمْ حَفِيْظًا ۚ وَمَآ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ﴿١٠٧﴾ وَلَا تَسُبُّوا
الَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ فَيَسُبُّوا اللّٰهَ عَدْوًاۢ بِغَيْرِ
عِلْمٍ ۚ كَذٰلِكَ زَيَّنَّا لِكُلِّ اُمَّةٍ عَمَلَهُمْ ۪ ثُمَّ اِلٰى رَبِّهِمْ
مَّرْجِعُهُمْ فَيُنَبِّئُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿١٠٨﴾ وَاَقْسَمُوْا بِاللّٰهِ
جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ جَآءَتْهُمْ اٰيَةٌ لَّيُؤْمِنُنَّ بِهَا ۚ قُلْ
اِنَّمَا الْاٰيٰتُ عِنْدَ اللّٰهِ وَمَا يُشْعِرُكُمْ ۙ اَنَّهَآ اِذَا جَآءَتْ
لَا يُؤْمِنُوْنَ ﴿١٠٩﴾ وَنُقَلِّبُ اَفْـِٕدَتَهُمْ وَاَبْصَارَهُمْ كَمَا لَمْ
يُؤْمِنُوْا بِهٖۤ اَوَّلَ مَرَّةٍ وَّنَذَرُهُمْ فِيْ طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ﴿١١٠﴾

పోలి ఉన్నప్పటికీ వాటి ప్రత్యేకతలు వేర్వేరుగా ఉంటాయి. ఈ వృక్షాలు పంటకు వచ్చినప్పుడు వాటికి పండ్లు కాయటం, అవి పండటం దీన్ని మీరు కొంచెం గమనించండి. విశ్వసించేవారి కొరకు వీటిలో అనేక సూచనలు ఉన్నాయి. (100) ప్రజలు జిన్నాతులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించారు, వాస్తవానికి ఆయన వాటి సృష్టికర్త. జ్ఞానం లేకపోయినా, వారు ఆయనకు కొడుకులను, కూతుళ్ళను కల్పించారు. అయితే ఆయన అత్యంత పరిశుద్ధుడు, వారి కల్పితాలకు అతీతుడు. (101) ఆయన ఆకాశాలను, భూమినీ ప్రభవింపజేసాడు. ఆయనకు ఒక భార్య అంటూ లేనప్పుడు కొడుకు ఎలా ఉంటాడు ? ఆయన ప్రతి వస్తువును పుట్టించాడు, ఆయనకు ప్రతీ విషయాన్ని గురించి తెలుసు. (102) అతనే అల్లాహ్ మీ ప్రభువు. ఆయన తప్ప ఇంకొక ఆరాధ్యుడు లేడు. ఆయన ప్రతి వస్తువుకూ సృష్టికర్త, కనుక మీరు ఆయన్నే పూజించండి. ఆయన ప్రతి దానికీ సంరక్షకుడు. (103) చూపులు అతన్ని పట్టలేవు. ఆయన చూపులను అందుకుంటాడు. ఆయన సూక్ష్మ దృష్టిగల సర్వజ్ఞాని. (104) మీ వద్దకు మీ ప్రభువు తరుపు నుండి వివేచనా కాంతులు రానే వచ్చాయి. తన దృష్టి ని వినియోగించుకునే వ్యక్తి తనకు తానే మేలు చేసుకుంటాడు. కాని గ్రుడ్డిగా వ్యవహరించే వ్యక్తి తన్ను తానే నష్ట పర్చుకుంటాడు. నేను మాత్రం మీ గురించి బాధ్యుణ్ణి కాను. (105) ఈ విధంగా మేము మా ఆయతులను విభిన్న రీతుల్లో వివరిస్తూ ఉంటాము. ఎందుకంటే ప్రజలు ''నీవు నేర్చుకొని వచ్చావు.'' అని అనాలని, ఇంకా విజ్ఞులైన వారికి సత్యాన్ని విశదపర్చాలని (106) ఓ ప్రవక్తా నీ ప్రభువు తరువు నుండి నీ పై అవతరించబడిన ''వహీ'' ని అనుసరిస్తూ ఉండు. అతని తప్ప ఇంకో ఆరాధ్యుడు లేడు. ఇంకా అల్లాహ్ కు సాటి కల్పించేవారికి దూరంగా ఉండు. (107) అల్లాహ్ తలచుకుంటే వారు సాటి కల్పించేవారు కాదు. మేము నిన్ను రక్షకుని గా నియమించనూ లేదు. వారికి నీవు బాధ్యుడవూ కావు. (108) ( ఓ ముస్లిములారా ! ) అల్లాహ్‌ను కాదని వారు వేడుకునే ఇతరులను దూషించకండి. ఎందుకంటే వారు శతృత్వం వల్ల అజ్ఞానం వల్ల అల్లాహ్‌ను దూషిస్తారు. ఈ విధంగా మేము ప్రతి జాతి వారికి వారు చేసే పనులను ఆకర్షనీయంగా చేసాము. తరువాత వారు తమ ప్రభువు వైపునకే మరలిరావలసి ఉంది.అప్పుడు ఆయన వారు ఏమి చేస్తూండేవారో వారికి తెలుపుతాడు.

(109) వీరు ఎల్లప్పుడు అల్లాహ్ పై ప్రమాణాలు చేస్తూ ఉంటారు. మా ముందుకు ఏదైనా మహిమ తీసుకువస్తే మేము దాన్ని తప్పక విశ్వసిస్తాము. ఇలా చెప్పు ! మహిమలు అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి.'' ఒక వేళ మహిమలు చూపినా వారు విశ్వసించేవారు కారని నీకు ఎలా బోధపర్చాలి. (110) మొదటి సారి వారు దానిని విశ్వసించని విధంగా మేము వారి హృదయాలను, వారి చూపులను మళ్ళిస్తున్నాము, మేము వారిని తలబిరుసుతనంలోనే తిరిగేలా వదలివేస్తున్నాము.

---

95-110 – వెనుకటి ఆయతుల్లో ఏకత్వంతో పాటు దైవదౌత్యం గురించి కూడా వివరించబడింది. ఇప్పుడు, ఈ ఆయతుల్లో మన సృష్టికర్త ఉన్నాడనీ అతను సర్వజ్ఞాని అని, మరియు అతను మహాశక్తివంతుడనీ, మహా వివేకవంతుడనీ తెలియజేయబడింది. ఇంకా ప్రవక్త ద్వారా మానవులకు అల్లాహ్ గురించి, అతని గుణగణాలను గురించి తెలియజేయడం జరుగుతుంది. అందువల్ల ప్రవక్తను అనుసరించడం తప్పనిసరి. ప్రవక్తను తిరస్కరించినవారు ఎన్నటికీ అల్లాహ్ గురించి తెలుసుకోలేరు. అల్లాహ్ వరకు చేరనూలేరు.

**95-99 వ్యాఖ్యానం :** వహీని తిరస్కరించేవారి తిరస్కారాన్నీ, దానికి సరైన సమాధానాన్ని పేర్కొంటూ 91 వ ఆయత్‌లో వారు వాస్తవ ప్రభువును ఎలా గుర్తుపట్టాలో అలా గుర్తుపట్టలేదని, అల్లాహ్ గురించీ అతని గుణాలను గురించీ, వారికి తెలిసి ఉంటే వారు ఇలా ఎన్నడూ ఆలోచించేవారు కారని. ఇక్కడ సంక్షిప్తంగా సమాధానం ఇవ్వబడింది. దీని వ్యాఖ్యానం కూడా ఇవ్వబడింది. వాస్తవ ప్రభువు ఎంత గొప్పవాడంటే అతను మీ జీవితం, ఆహారానికి కావలసిన అన్నీ ఏర్పాట్లు చేసాడు. విశ్వంలోని ఏ వస్తువూ అతను సృష్టించకుండా లేదు. మన శరీరానికి పెరుగుదలకూ కావలసిన అన్నీ ఏర్పాట్లు చేసాడు.

కాని మన ఆత్మ గురించి రుజుమార్గం గురించి ఏర్పాట్లు చేయకపోతే మనం అభాగ్యులుగా ఉండేవారం. ఆత్మకు మార్గదర్శకత్వం, దాని పెరుగుదల, అభివృద్ధి కి దైవవాణి అవతరింపజేయడం ద్వారా ఏర్పాట్లు చేసాడు. ఒక వేళ మీరు ఏ దైవవాణినీ అల్లాహ్ అవతరింపజేయలేదని అంటున్నారంటే నిస్సందేహంగా మీరు అల్లాహ్ గుణాలనూ, అతను చేసే కార్యాలను తెలుసుకోవటానికీ, అర్థం చేసుకోవటానికీ ప్రయత్నం చేయలేదు. ఆ పై దాన్ని చిన్నచూపు చూసారు. దీన్ని గురించి విశ్వంలోని ప్రతి వస్తువూ సాక్ష్యం ఇస్తుంది. ఆయన చచ్చిన భూమికి జీవం పోస్తాడు. మరి మీ ఆత్మచావును జీవితంగా మార్చలేడా ? పొలాలు పచ్చగా ఉంటాయి. ఆకాశం నుండి వర్షం పడుతుంది. దీనిపై మీరు ఏనాడూ ఆశ్చర్యం వ్యక్తం చేయలేదు. కాని మానవ ఆత్మ కొరకు అన్నీ ఏర్పాట్లు చేయబడ్డాయి, దైవవాణి అవతరిస్తుంది. అనే దానిపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మీ పై చాలా జాలి వేస్తుంది. మీరు ఇలా ఆలోచించి అల్లాహ్ కరుణాకటాక్షాలకు అతని గొప్పతనానికి ఇవ్వవలసిన విలువ ఇవ్వలేకపోయారు.

**100-102 వాక్యాలు :** వెనుకటి ఆయతుల్లో ఒక వైపు వహీని తిరస్కరించేవారికి సమాధానం ఇవ్వబడింది. రెండవ వైపు ఈ విశ్వానికి కేవలం అల్లాహ్ మాత్రమే సృష్టికర్త అని నిరూపించడం జరిగింది.

ఇది ఖుర్‌ఆన్‌లో కనిపించే సామాన్య పద్ధతి, దైవ క్రమశిక్షణ ఉద్దేశం ఏమిటంటే మనం చూస్తున్నాం ప్రకృతి మన పెరుగుదల, సౌలభ్యాల్లో నిమగ్నమయి ఉంది. దీన్ని బట్టి ఎవరో మన అవసరాలన్నీ పూర్తిగా గమనించి

తెలుసుకున్నాడని, దాని అమలుకు ఒక పరిశ్రమనే తయారు చేసాడని తెలుస్తుంది, ఖుర్ఆన్ ఇలా అంటుంది. ఒక వేళ దేవుడు లేకపోతే ఈ విశ్వాన్ని స్థాపించి నడిపిస్తున్నదెవరు ? ఇంకా ఏకత్వం గురించి కూడా దీని ద్వారానే రుజావు చేస్తున్నాడు. మీరు అల్లాహ్‌ను వదలి ఎవరిని ఆరాధ్యులుగా నిలబెట్టారో వారిలో ఎవరైనా ఈ విశ్వంలో దేన్నయినా తయారుచేసిన వారున్నారా ? 100 వ వాక్యంలో ముష్రికుల మూఢనమ్మకాలను ఖండించడం జరిగింది. ప్రజల్లో జిన్నులను గురించి అనేక విధాలుగా మూఢ విశ్వాసాలు ఉండేవి. ఇంకా జిన్నులు మానవులలో ఎవరిని కోరితే వారికి నష్టానికి గురి చేయగలరని ఎవరిని కోరితే వారికి లాభం, శక్తి చేకూర్చగలరని భావించేవారు. ఇంకా పుణ్యాత్ములు అంటే దైవదూతలు అల్లాహ్ సంతానమని వారు విశ్వంలో తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించగలరని భావించేవారు.

107 వ వాక్యం : ఇక్కడ ప్రపంచంలో విబేధాలు, వివిధ ఆలోచనలు చేతలు తప్పకుండా ఉంటాయనే వాస్తవాన్ని తెలియజేయడం జరిగింది. మరియు మీరు మానవులందర్నీ ఒకే విధమైన ఆలోచన గలవారుగా చేయలేరని అందువల్ల మీరు దేన్ని సత్యం అనుకుంటే దాని ప్రచారం చేయమని ఆజ్ఞాపించబడింది. కాని అందరూ మీ మాట వినాలనే పట్టుపట్టకండి.

ఎవరికి అర్థం అయితే వారునీ సందేశాన్ని స్వీకరిస్తారు. ఓ ప్రవక్తా ! నీవు ప్రజలకు బాధ్యుడవు కావు. వారు చేసే ఏ పనికీ నీవు బాధ్యుడవు కావు. అలాగే మీలో ఎవరిపై కూడా ఇతరులను తప్పకుండా మంచిమార్గం వైపుకు తేవాలని ఎటువంటి బాధ్యతా లేదు. ఒక వేళ అల్లాహ్ తలచుకుంటే అందరికీ జంతువుల్లా ఒకే విధంగా చేసి వేస్తాడు. అందరూ తమ స్థితిలో సమానంగా ఉంటారు. కాని మీరు అలా చూడటం లేదు. ప్రతి మానవుడూ వేరు వేరు ఆలోచనలు కలిగి ఉన్నాడు. ప్రతి మానవుడూ తాను చేసిందే సరయినదిగా భావిస్తాడు. మీ దృష్టిలో అతను చేసింది ఎంత తప్పు అయినా సరే. అందువల్ల ఈ విషయంలో ఓర్పు వహించాలి, సహనం వహించాలి.

108 వ వాక్యంలో – ఆ తరువాత ఎవరైతే విగ్రహారాధనలో పడి ఉన్నారో వారికి సత్య సందేశ ప్రచారం చేయమని అయితే వారి పట్ల చెడుగా ప్రవర్తించకూడదని మంచిగా ప్రవర్తించాలని, ఒక వేళ నీవు వారి విగ్రహాలను గురించి చెడుగా మాట్లాడితే, వారు కూడా అల్లాహ్ గురించి చెడుగా మాట్లాడుతారు. ఫలితం ఏమిటంటే, మీరు వారిని తిడతారు. వారు మిమ్మల్ని తిడతారు. సత్యసందేశ ప్రచారం ఎంత మాత్రం జరుగదు. పరస్పరం తిట్టుకోవటంతప్ప.

★ ★ ★ ★ ★